Regd. No. H 18

విడి ప్రతి 0-30 పై.

26-12-69 శుక్రవారం

ఎలక్ట్రిక్ రీ-వైండింగు
మరియు
రిపేరింగు పనులకు
భవాని ఎలక్ట్రిక్ మెకానికల్
ఇండస్ట్రియల్ వర్క్సు
(వినాయక సినిమా కాంపౌండులో)
ట్రంకురోడ్డు — నెల్లూరు
ఫోను: 459.

జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 41 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 52

రైతు డిపో
(రిజిష్టర్డు)
కొరకాసు—నెల్లూరు. ఫోను: 556
అధిక దిగుబడినిచ్చు I. R. 8-68
పద్మ, హంస, వరి విత్తనములు.
స్వర్ణ జొన్న, H.B.4 సజ్జ, పూర్ణ
రాగి విత్తనములన్నీ మా వద్ద
దొరకును.

ఆంధ్రకుకూడా రెండు కాంగ్రెస్ సంఘాలు!

ఒకటిగా వుండిన ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం మూడు ముక్కలై పోయింది. అది శక్తమైన పాత ప్రదేశ్ కాంగ్రెస్‌సంఘం మాజీమంత్రి శ్రీ బి. వి. గురుమూర్తిని అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నది. అహమ్మదాబాద్ కాంగ్రెస్ సంఘం ఆంధ్రకు, తెలంగాణాకు ప్రత్యేక తాత్కాలిక సంఘాలను నియమించింది. అంటే ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ మూడు పేలికలై పోయిందన్నమాట. శాసనసభ కాంగ్రెస్‌పార్టీ రెండు కాబోతుంది. పార్లమెంటులో వలె, ఆంధ్ర శాసనసభలో కూడా కాంగ్రెస్ ప్రతిపక్షం మొదటి ఏర్పడ బోతుందన్నమాట!

అహమ్మదాబాద్ కాంగ్రెస్ ఆంధ్ర అడ్‌హాక్ కమిటీకి కాంగ్రెస్ కురువృద్ధుడైన దగిన శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారిని; తెలంగాణా తాత్కాలిక సంఘానికి పార్లమెంటు సభ్యుడు శ్రీ రాజారామేశ్వరరావు గారిని కన్వీనర్లుగా నియమించింది. రామేశ్వరరావుగారు కొత్తగా సిండికేట్ వైపుకు మారిన నలుగురు పార్లమెంటు సభ్యులలో ఒకరు. ఆంధ్ర అడ్ కమిటీలో శ్రీ బి. సి. కొండయ్యగారు కూడా వున్నారు.

ఆంధ్రకాంగ్రెస్ చీలికకు అది ప్రాథమిక రూపం మాత్రమే. ఈ చీలిక పరిపూర్ణ రూపాన్ని పొందడానికి కొంతకాలం పడుతుంది. ఈ పరిణామాల్లో ముఖ్యమైనది తెలంగాణాకు ప్రత్యేక కాంగ్రెస్‌సంఘాన్ని నియమించడమనేది. తెలంగాణా కాంగ్రెస్ నాయకులు ఈ పాటికే ప్రత్యేకరాష్ట్ర కాంగ్రెస్ సంఘాన్ని ఏర్పాటు చేసుకొని వున్నారు దాని అధ్యక్షులే కొండా లక్ష్మణ్



ఇండికేట్ కాంగ్రెస్
కొత్త అధ్యక్షుడు
శ్రీ గురుమూర్తి



సిండికేట్ కాంగ్రెస్
కన్వీనరు, కురువృద్ధుడు
శ్రీ బ్రహ్మయ్య

బాపూజీ. కొత్త అడ్‌హాక్ కమిటీ, లక్ష్మణ్‌గారి ఈ సంఘము ఒకటిగా కలసిపోతాయా, లేక కొంతకాలంపాటు వేరు వేరుగానే కొనసాగుతాయా ఇప్పుడే చెప్పలేము. రాష్ట్ర రాజకీయాలు, అందులో ముఖ్యంగా తెలంగాణా రాజకీయాలు ఇంకా ఒక రూపానికి రాలేదు. ప్రత్యేకరాష్ట్రం విషయంలో విభేదాలున్నా, ప్రత్యేకరాష్ట్ర కాంగ్రెస్ సంఘం కావాలనే విషయంలో మాత్రం తెలంగాణా నాయకుల్లో ఏకాభిప్రాయముంది. ప్రత్యేకరాష్ట్రం కావాలనే వారు, ప్రత్యేకరాష్ట్ర కాంగ్రెస్‌సంఘం కావాలనేవారు ఇరువురూ ప్రస్తుతం శ్రీమతి ఇందిరాగాంధీ కాంగ్రెస్‌ను అంటి పెట్టుకొని వున్నారు. ఆమేదో తెలంగాణా నాయకులకు హామీ యిచ్చిందన్నారు. ఆమె తెలంగాణాకు పెద్దగా సహాయ పడబోతుందనే భ్రమలో వున్నారు. కాని యిటీవల ఢిల్లీకి రాయబారం పోయివచ్చిన బి. వి. రాజు వంటివారు పూర్వంవలె ప్రోత్సాహంగా లేరని పరిశీలకులంటున్నారు. ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిగారు ప్రత్యేక రాష్ట్రానికేకాదు, ప్రత్యేక కాంగ్రెస్

—తరువ 7 వ పేజీలో

ఊరకనే

1970-వ సంవత్సరము జనవరి 1-వ తేదినుంచి, మార్చి 31-వ తేది వరకు మా పొడివద్ద 1 కిలో వక్క పొడి ఒకేసారిగాని — దఫాలవారిగాగాని కొన్నవారికి వెన్ని క్లాత్‌తో తయారుచేయబడిన మా అడ్వర్‌టైజుమెంటు సంచి ఉచితముగ నివ్వబడును - దఫాలవారిగా కొన్నవారు బిల్లు చూపించి సంచిని పొందండి.

NIRMALA NUT POWDER Mfg. Co.,

Phones : 795 & 796.

TRUNK ROAD—NELLORE (A·P·)

అకుంఠిత కాంగ్రెస్‌వాది, జిల్లాప్రముఖుడు

వంగల్లు ఆకస్మిక మరణం!

నెల్లూరుజిల్లా ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు శ్రీ వంగల్లు కోదండరామరెడ్డి 22 తేది రాత్రి హృద్రోగంతో హఠాత్తుగా మరణించారని తెలియజేయుటకు చింతిస్తున్నాము. వారి వయస్సు 65 సంవత్సరాలు.

కోదండరామరెడ్డిగారు అనారోగ్యమనేది ఎరుగరు; అస్వస్థతతో ఒక్క రోజైనా మంచంపట్టిన సాధ్యత్వంలేదు. 22 తేది రాత్రి 7-30కు నెల్లూరునుండి తోటపల్లిగూడూరుకు పోయారు. దారిలోనే పొట్టలో ఏదో సంకటంగా వుండినదట. కారుదిగగానే బాత్‌రూముకు పోయారట; అక్కడనుండి రావడమే వొరగుతూ వంగిపోతూ వచ్చారట; పట్టుకొని మంచంమీద పండబెట్టారట. కొంతసేపటికి బాగున్నదట. పరిగొండనుండి డాక్టరు వచ్చి చూచాడట. పళ్ళ ఆయాసము, చెమటలు ఎక్కువయ్యాయట; రెండుసార్లు విరోచనం కూడా అయిందట; అప్పుడు అది గుండెపోటుగా వుంటుందని, నెల్లూరుకు తీసుకపోయి హాస్పిటల్‌లో చేర్పించవలసిందిగా డాక్టరు సలహాయిచ్చాడట. కాని తనకు హాస్పిటల్‌లో చేరే అవసరంలేదని కోదండరామరెడ్డిగారు పోనిరాకరించారట నెల్లూరునుండి డాక్టర్ను తీసుకొచ్చి చూపించారట; అప్పుడు మరీ ఆయాసం ఎక్కువగా వుండిందట; డాక్టరు మత్తు ఇంజక్షన్ ఏదో యిచ్చి, ఆయనకు నిద్రాభంగం కల్గించవద్దని చెప్పిపోయాడట. కోదండరామరెడ్డిగారు ఆ నిద్రలోనే శాశ్వతనిద్రపోయారు. వేకువ 4-00 గంటల ప్రాంతంలో అసువులుబాసినట్లు తెలిసికున్నారు.

వారి అంత్యక్రియలు 24 తేది వుదయం తోటపల్లి గూడూరులోనే జరిగాయి. వారి మరణవార్త వినగానే 23 తేది నెల్లూరు తదితర ప్రాంతాలనుండి పందలాదిమంది వచ్చి వారి భౌతికకాయాన్ని చూచిపోయారు; మరురోజు అంత్యక్రియలలో కూడా పెక్కుమంది పాల్గొన్నారు.

పిన్నవయస్సులోనే రాజకీయాలలో ప్రవేశించిన వ్యక్తి శ్రీ కోదండరామరెడ్డి. స్వాతంత్ర్యపూర్వపు కాంగ్రెస్ ప్రముఖులలో ఒకరు శ్రీ కోదండరామరెడ్డి నలభైఏళ్ళుగా అకుంఠిత కాంగ్రెస్‌వాది. వ్యష్టి సత్యాగ్రహంలోను, క్విట్ ఇండియా వుద్యమంలోను కారాగారవాసం అనుభవించిన దేశభక్తుడు. నెల్లూరుతాలూకా బోర్డు వుపాధ్యక్షుడుగా, తాలూకాబోర్డు అధ్యక్షుడుగా, జిల్లాబోర్డు ప్రెసిడెంటుగా స్థానికసంస్థలలో విశేషమైన అనుభవం గడించినవారు. రాజ్యాంగసభ సభ్యుడుగా—ఆ పిమ్మట పార్లమెంటు సభ్యుడుగా, పదేళ్ళపాటు శాసనసభ్యుడుగా శాసనసభారంగంలో పనిచేసినవారు. సహకారరంగంలో స్థానిక భూమితనఖాబ్యాంకు అధ్యక్షత మొదలు రాష్ట్ర బ్యాంకు అధ్యక్షత వరకు నిర్వర్తించినవారు. ఎన్నివున్నత పదవులకు పోయినా, తన గ్రామపంచాయతీ పాలనసమర్థత దనిపోయేదాకా వదలిపెట్టలేదు. జిల్లా రాజకీయాలలో బెజవాడ గోపాలరెడ్డిగారితో బాటో, లేక అంతకుముందో ప్రవేశించినవారు శ్రీ కోదండరామరెడ్డి. మొదటిరోజు మొదలు, ఆఖరురోజువరకు ఏదో ఒక పదవిలో వుండిన యోగజాతకుడు శ్రీ కోదండరామరెడ్డి.



శ్రీ కోదండరామరెడ్డి అభిమానులు. ఆయన పెద్దగా మాట్లాడకూడా ఎరుగరేమో ననిపిస్తుంది. వక్తృత్వం ఆయనకు తెలియనివిషయం. పార్టీల మార్పు, ముఠాలమార్పు, లేక అభిప్రాయాల మార్పు కోదండరామరెడ్డికి తెలియదు. రాజకీయాలలో పోట్లాటలకు, వర్గాలకు దిగేవాడు కాదు. కార్యసాధనలో ఆయన చతురత అనన్యసాధ్యమేమో ననిపిస్తుంది. తన జీవితంలో ఓటమి, కేవలం ఎరుగని కోదండరామరెడ్డి 1962 శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ వాదుల విద్రోహంతో ఓడిపోయాడు; చిరకాలంగా వుండిన భూమి తనఖా బ్యాంకు నుండి వైదొలగించబడినాడు. అప్పటి నుండి ఆయన అజ్ఞాతంలోకి పోయారు. వున్నత పదవీకాంక్షకూడా అంతరించినట్టుంది. కోర్కెలేక కాకపోవచ్చుగాని, నేటి ఒడిదుడుకుల దురుసు రాజకీయాలకు తాను సరిపడననే అభిప్రాయం ఆయనలో గాఢంగా ఏర్పడింది. ఈ రాజకీయ అజ్ఞాతంలోనే గతసంవత్సరం పళ్ళెల్లాంధ్ర మార్టిగేజ్ బ్యాంకు అధ్యక్షుడయ్యారు. స్వంతబలంలేని అధ్యక్షతవల్ల మానసిక వ్యధకు గురియయ్యారు. మొన్న తిరుగా నామినేషన్ వేయడం, స్వైర్య వ్యక్తిత్వం

—తరువ 7 వ పేజీలో

ఫోను : 990.

మన్నికకు! * నాణ్యతకు !!

ఒకసారి రండి! చూడండి! కొనండి!

మఫత్‌లాల్ గ్రూప్ ఆఫ్ మిల్స్ అప్రూవ్డ్ రిటైల్

★★★★ క్లాత్ షో రూము ★★★★

క్రిస్టమస్ - సంక్రాంతి పండుగల సందర్భంలో
కొత్త డిజైనులను త్వరపడి ఎంచుకోండి.

టెరీన్ (100%), టెరికాటన్, టెరిలైక్స్ సూటింగులకు, షర్టింగులకు, ఫుల్‌వాయిల్, టెరిలైక్స్, రూబియాచీరలకు రూబియా స్పెషల్ యంబ్రాయిడరీచీరలకు మా ప్రత్యేకత.

☞ బిల్లురేట్లకు యిచ్చుట మాత్రమే అభించును.

అనుమతి పొందిన
మా అభిమాన
తొండెపు బ్రదర్స్.

చిత్రకళా ప్రదర్శనం

తృతీయ వార్షిక చిత్రకళా ప్రదర్శనం 1970 జనవరి 26 నుండి 27 వరకు జరుగును. నెల్లూరు జిల్లాలోని చిత్రకారులందరూ పాల్గొనవచ్చును. ఉత్తమ చిత్రకారులకు బహుమతులు ఇవ్వబడును. చిత్రాలకు వరిగా ప్రేముచేయించి, ఒక్కొక్క చిత్రానికి రూపాయి చొప్పున ప్రవేశ రుసుముతో సహా జనవరి 20 తేదీలోగా కార్యదర్శికి చేర్చవలెను. ప్రదర్శనకు యోగ్యమైన వాటిని నిర్ణయించు అధికారము నిర్వాహకులకు కలదు.

చిత్రకళానికేతన్

567/8, గాంధీనగర్–నెల్లూరు.

కె. రామలింగారెడ్డి, వేణుగోపాలరెడ్డి
అధ్యక్షుడు. కార్యదర్శి.

పశువులు పోయినవి

19–12–69 తేది వుదయం తొలేటికి మందపశువులను తోలుకొనిపోతూన్న సందర్భంలో నెల్లూరు టి బి హాస్పెటల్ వద్ద జరిగిన ప్రమాదకారణంగా బందిల శంకరయ్య అను పాలికాపు చనిపోవడం, ఆ రోజు వున్న గుంపులోనుండి 4 పశువులు తప్పిపోయి, అందులో రెండు పశువులు టౌనులోనే దొరికినవి. మిగత రెంటికి గుర్తులు:– (1) తెల్లది, అర్ధ కొమ్ములు, షుమారు 5 ఈతల వయిత్తు సరిసైజావి రు. 400/-లు ఖరీదుగలది (2) ఎరుపు, నలుపు కలిసినరంగు, 6 అంగుళాల లావైన బుంగకొమ్ములు, ముందర ఎడమకాలు ఆవిటి (చిన్నప్పుడు దెబ్బతిన్నది.) 5 ఈతలు కోడెదూడ రు. 350/-లు ఖరీదు చేయునది వీటి ఆచూకి తెలిపినవారికి బహుమతి యివ్వబడును.

ఊరుబిండి వెంకటసుబ్రహ్మణ్యము,
ఊరుబిండివారి అంద్రిగ,
సోమరాజుపల్లెపొన్న
మైపాడు,
నెల్లూరు తాలూకా – జిల్లా.

బాపట్ల డి॥ ము॥ కోర్టులో

Nellore D. M. C. File:

Sc. 463 of 65. E. P. 497 of 68.

నిమ్మగడ్డ సుబ్రహ్మణ్యశాస్త్రి — డి. హో.
ధూళిపాటి చినవెంకటేశ్వర్లు — జె. డెట్టరు
డి. హో. తావు దాఖలు చేసిన షెడ్యూలు:

గుంటూరు డి. బాపట్ల తా॥ చిలకలూరిపేట సబ్ డి. యిలాకా, చెన్నుపల్లెవారి పాలెం అగ్రహారం గ్రామములోని ప్రతివాదికి హక్కు భుక్తములు కలిగి జప్తి అయి యాలము కావలసిన స్థిరాస్తి వివరము:–

—నె 769 రు పట్టా దాఖలా 4-వనెంబరు శ్లాటులోని య 1-50 టుకు హద్దులు:–
[తూ] ధూళిపాళ అద్భుతరామయ్యవగైరా [ద] యలగపూడి అంజనేయులు [ప] ముద్దన చౌదరి [ఉ] గోరంట్ల బుల్లెయ్య వగైరా యీ హద్దులలోని య 1–50 టు మెట్టభూమి.

గవర్నమెంటువారిపాట రూ 3000/-
యాలము వాయిదా 19–1–70 తేది
—జి. వి. కె. నరసింహశాస్త్రి,
డి. హో. అడ్వకేటు.

నంద్యాల ప్రి॥ ము॥ కోర్టులో

O. S. No. 183 of 1969.

దోనకాయల మల్లారెడ్డి —వాది.
పాలూరు చిన్నగురెడ్డి —ప్రతివాది.

ఈ నెంబరులో వాది ప్రతివాదిపైన ప్రాంసరీనోటు (మిత్తం రు. 3426/- కు దావా దాఖలు చేయగా నీకు ప్రతివాది సమను (మిత్తం 27–1–70 తేదికి వాయిదా వేసినారు. సదరు వాయిదారోజు పై కోర్టుకు పగలు 10 గంటలకు నీవు హాజరై నీ జవాబులు తెలుపుకోవలయును.

—యం. కృష్ణమూర్తి—అడ్వకేటు.

జమీన్‌రైతు

శ్రీ సౌమ్య మార్గశిర బహుళ తదియ శుక్రవారం 26 12 1969

అహమ్మదాబాద్ కాంగ్రెస్

'మనదే కాంగ్రెస్ నాయకులు' మంది జవాబే చెప్పారు– అహమ్మదాబాద్ కాంగ్రెస్‌ద్వారా. నాయకులు ముసలివారైనా, తమ కాంగ్రెస్‌మాత్రం జవసత్వాలుడిగిందికాదని రుజువుచేశారు. ఏ రాజకీయపార్టీకైనా దానికున్న ప్రజాబలాన్నిబట్టే దాని బలం నిర్ధారింపబడుతుంటుంది. అహమ్మదాబాద్ మహాసభలలో పాల్గొన్న లక్షలాది ప్రజలను, కాంగ్రెస్ ప్రతినిధులను చూచినవ్వారు పాత కాంగ్రెస్ తన ప్రాధాన్యతను, పట్టును విస్తృతం కోల్పోలేదని అంగీకరించకతప్పదు.

పాతకాంగ్రెస్‌ను ప్రజలు ఇంతగా ఆదరిస్తారని, ఆ నాయకులకు నూతనోత్తేజాన్ని కల్గిస్తారని – ఇందిరాగాంధీ కాంగ్రెస్ యుకేకాదు, దేశంలో ఎవ్వరూ ఆశించలేదు, వూహించలేదు. ఆఖరుకు సిండికేట్ అభిమానులుకూడా ఇంతటి విజయాన్ని ఆశించలేదు. మొత్తానికి అహమ్మదా కాంగ్రెస్, సిండికేట్ నాయకులకు ఆత్మవిశ్వాసాన్ని, నూతనబలాన్ని కల్గించింది. ప్రస్తుతానికి దాని ప్రాముఖ్యతను ఎవ్వరూ కాదనడానికిలేదు; దాని బలాన్ని ఎవ్వరూ ప్రశ్నించడానికిలేదు.

స్వాతంత్ర్యానంతరం జరిగిన కాంగ్రెస్ సభల్లో అధికార ఆడంబరాలెక్కువ. కేంద్ర రాష్ట్రప్రభుత్వ అధికార అర్థ అంగబలమంతా వాటికుండేది. అట్టి ధనిక సౌకర్యాలు వుండేవి. కొరతనేది వుండేదికాదు. రానురాను కాంగ్రెస్ మహాసభల్లో ఆడంబరాలెక్కువై, జనం తక్కువైపోతుండేవారు. ఒల్గించే సౌకర్యాలకు, ఏర్పాట్లకు సగంపాలైనా ప్రజలు వచ్చేవారుకాదు. పందిళ్ళు ప్రాంగణాలు ఖాళీగా వుండిపోయేవి. అహమ్మదాబాద్ మహాసభలకు కేంద్రం అండలేదు; పైగా పీడైనావుంటే వ్యతిరేకతే వుండవచ్చు. అనేక రాష్ట్రప్రభుత్వాల సహకారంలేదు. అయినా అధికారప్రాపు వున్నప్పటికంటే ఎన్నోవిధాల అడంబరయావహమైనదంటే, కేవలం ప్రకోత్సాహమే కారణమని అనుకోవలసి వుంటుంది. ప్రతినిధులు అంచనాలకు మించి రావడంతో తిండి, వసతికూడా లోపించాయి. జనం ప్రవాహంగా లక్షలకు లక్షలు దూకడంతో రాకపోకలుకూడా కష్టసాధ్యమైపోయాయి. స్వతంత్ర్యానికి ముందు జరిగిన కాంగ్రెస్ మహాసభలు తలపుకు వచ్చాయని పత్రికలే వ్రాశాయంటే, అహమ్మదాబాద్ కాంగ్రెస్ సభలకు అంతకంటే ప్రశంస వసిలేదు. అందులో ఒక నగరానికి దూరంగావున్న నిర్జనప్రదేశం ఇంతగా జనసంద్రం కావడం విశేషమే.

ఇంతకూ అహమ్మదాబాద్‌లో ద్యోతకమైన వుత్సాహం పాలపొంగేనా; లేక అది నిర్మాణాత్మకమార్గంలో దేశాభివృద్ధికి, సామాన్య ప్రజాభ్యుదయానికి దోహదకారి అవుతుందా అనే సంశయాలు వెలువడకుండా పోవడం లేదు. అహమ్మదాబాదులో ప్రధాని ఇందిరాగాంధీ నిశితమైన విమర్శలకు గురియైంది. కాంగ్రెస్ అధ్యక్షుడు మొదలు, ప్రతి ఒక్కరు ఆమె రాజకీయాలను దీర్చి చెండాడారు. ఒక వ్యక్తిని ఇంతగా విమర్శించడం అతి అరుదు. ఆమె నిరంకుశ ప్రవృత్తి కాంగ్రెస్‌వాదులలో ఆందోళనను, ఆవేదనను, ఆక్కసును ఎంత తీవ్రంగా కల్గించిందో ఈ విమర్శల వల్లనే స్పష్టమైంది. ఆరోపణలు, పరస్పరదూషణలు అనవసరం. వాటిమీద కాలాన్ని వ్యర్థంచేయడం తగదు.

ఆదార్య కృపలానివంటి గాంధేయకాంగ్రెస్ నాయకుడు, స్వాతంత్ర్యానంతరం కాంగ్రెస్‌కు దూరమైన కాంగ్రెస్‌యోధుడు అహమ్మదాబాద్ సభల్లో పాల్గొనడం పాత కాంగ్రెస్ అనందించదగిన విషయం. ఈ ఆదార్యుడు కాంగ్రెస్‌కు మంచి సలహా యిచ్చాడు. ఇంతవరకు ఏ నాయకుడూ చెప్పని విషయము, ఆలోచించని విషయము అది. అతివాద ఆశయాల్తో ఇందిరాగాంధీతో పోటీపడవద్దని కృపలానీ పాతకాంగ్రెస్ సంఘం వారికి సలహాయిచ్చారు. ఆ విధంగా పోటీపడితే మీరూ దేశాన్ని నాశనంచేసినవారవుతారని ఆయన హెచ్చరించారు. సత్పరిపాలనను, శుభ్రమైన పరిపాలనను ఇవ్వండి; చట్టానికి బద్ధమయ్యే ప్రభుత్వమివ్వండి; ప్రజలు తమబాగును తామే చూచుకుంటారు అని ఆయన చెప్పాడు. మంచి ప్రభుత్వముంటే, ప్రతిసమస్యా చక్కగా పరిష్కారమవుతుందనికూడా ఆయన వెలిబుచ్చారు. కృపలానీ ఈ సలహా అత్యంత విలువైనది. అక్షరాలా పాటించదగినదని మా అభిప్రాయం.

అతివాద నినాదాలతో ప్రజలు విసుగెత్తిపోయారు. సోషలిజము గిషలిజము అంటే వారికి నమ్మకంలేదు. అందులో కాంగ్రెస్‌వాదుల వాగ్దానాలు, ప్రగల్భాలంటే వారికి విశ్వాసమే పోయింది. ఈ నినాదాలవల్ల, గంభీర ప్రకటనలవల్ల సత్ఫలితాలేమీ లేకపోగా; అస్తవ్యస్తమైన, అనిశ్చితమైన పరిస్థితి, వాతావరణం ఏర్పడుతున్నది. ప్రజల నిత్యజీవితం కంటకప్రాయమైపోయింది. సంఘంలో ని ఏ ఒకవర్గానికి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు లేవు; ఎవడి బ్రతుకు వాడు బ్రతకడానికి లేదు; ప్రభుత్వంనుండి న్యాయమైన, నిష్పాక్షికమైన పాలనను ఆశించే వీలు లేకుండాపోయింది; చట్టం అందరికీ సమానంగా వర్తించడంలేదు; అర్హతలకు అసలు చోటులేదు; స్వార్థం, అవినీతి, బంధుప్రీతి, ఆశ్రితపక్షపాతం, నిత్యపాలనలో అడుగడుగుకు దోక్యం మామూలు విషయమై పోయింది. ప్రభుత్వ యంత్రాంగం రాజకీయ పలుకుబడులకు లోనైపోయింది దేశంలో శాంతిభద్రతలు, రక్షణ కొరవడిపోయాయి. ఒక్క మాటలో చెప్పాలంటే సామాన్య ప్రజలు నైరాశ్యంలో పడిపోయారు. ఈ పరిస్థితి ఏ విష పరిణామాలకు దారితీస్తుందోననే భయసందేహాలు కలుగకపోవడంలేదు.

బ్యాంకుల జాతీయాలు, అస్తిహక్కుల రద్దాంతాలు, ప్రీవీపర్సుల రద్దులు, భూసంస్కరణల ప్రకటనలు, సోషలిజం స్వర్గాలు ఇవన్నీ ఏమీ ప్రజలకు పట్టడం లేదు. ఇలాంటి విషయాల్లో నాయకుల వాగ్దానాలు, వాగ్యుద్ధాలు, పోటాపోటీలను ప్రజలు తమాషాగా వరిగణిస్తున్నారు. వారికి వెంటనే కావలసింది సత్పరిపాలన; న్యాయబద్ధమైన చట్టబద్ధమైన నీతివంతమైన పాలన. ప్రజల నిత్యజీవితంలో ప్రభుత్వ ప్రమేయం తగ్గి, అధికార దౌర్జన్యాలకు అస్కారంలేని సుభిక్షమైన వాతావరణం నెలకొనడాన్ని ప్రజలు కాంక్షిస్తున్నారు. దీన్ని ప్రసాదించి, ఆ తర్వాత ఏ సంస్కరణనైనా ఆలోచించడం అవసరం. నీతివంతమైన పాలన లేకుండా నినాదాలిచ్చినందువల్ల చెడుఫలితాలే ఎక్కువ. పాతకాంగ్రెస్ ఎన్నో తీర్మానాలను చేసింది; నినాదాలతో నిమిత్తంలేకుండా, ఆచరణ సాధ్యమైన విధానాన్ని అనుసరించగల నన్నది. అది మంచిదే. ఈ తీర్మానాలకంటేగూడా తన పార్టీ అధికారంలోనున్న రాష్ట్రాలలో సమర్థవంతమైన సత్పరిపాలనను ఇచ్చుటద్వారాను; తనపార్టీలో ముఠాతత్వాలు, దగాకోరు ఎన్నికలు నిరోధించి, చిత్తశుద్ధితో కూడిన సేవాభావాన్ని పెంపొందించుట ద్వారాను ప్రజల విశ్వాసానికి పాత్రం కమ్మని కోరుతున్నాము. అధికారం కోసం కాకుండా, ఇటువంటి మంచి విషయాల్లో ఈ రెండు కాంగ్రెస్‌లు పోటీపడగలిగితే, అది దేశానికి ప్రజలకు మంచిదే అవుతుంది.

— —

ఈ వారం విశేషాలు

ప్రధానికి ప్రాణభయం

ప్రధాని ఇందిరమ్మను హత్యచేయాలనే రహస్య పథకం వొకటి వున్నదనే వార్తను (సిఐవార్తే అనుకోండి) కొన్ని ఢిల్లీ పత్రికలు మొన్న ప్రకటించాయట. ఇంకేముంది, పార్లమెంటులో అల్లరిరేగకుండా వుంటుందా? అనుకోలేక, అడుగోవురి బావతు చర్చలో వొక ఎం. పి. ప్రవాశయుడు ఆర్. ఎస్. ఎస్. పేరు ప్రస్తావించడంతో జనసంఘ సభ్యులు గయ్‌మన్నారు. అదీసంగతి. మొత్తానికి ఇందిరమ్మ పేరు అందరినోళ్ళలో అన్ని రకాలుగా నానుతున్నది!

కాంగ్రెస్ కబుర్లు

అహమ్మదాబాదు కాంగ్రెస్ తిర్నాళ్ళ భాగోతం అయిపోయి ఎవరిళ్ళకువాళ్ళు తిరుగుముఖం పట్టారు. మొత్తం 5 లక్షల మంది యీ సభలకు విచ్చేసి అక్షరాలా దుమ్ము రేపేసారట. మొత్తం 4659 మందిలో 2469 మంది ఎ. ఐ. సి. సి. ప్రతినిధులు అహమ్మదాబాదుకు హాజరైనట్లు లెక్కలువేశారు. ప్రతిసలవారుకూడా నూటికి 50 వంతులు తగ్గకుండా ప్రతినిధులు హాజరై వుంటారనే అంచనా వేశారు. ఇక అ. భా. కాంగ్రెస్ సభ్యులు 840 మందిలో 440 మందిదాకా వచ్చారని పాటిల్ వువాచ. అయితే మొన్నటి ఢిల్లీ రిక్విజిషన్ సమావేశానికి 504 మంది సభ్యులు హాజరయ్యారు మరి. వీరిలో నామినేటెడ్ సభ్యులు పోను 441 మంది ఎన్నికైన సభ్యులున్నారన్నారు.

మరి పాటిల్‌గారి లెక్కల్లో అంతరార్థం? అప్పుడు అక్కడకు వచ్చిన 440 మందిలో 94 మంది నామినేటెడ్ సోదరులున్నారు. వచ్చినవారి సంతకాలన్నీ తీసుకున్నామన్నారు, ఫోటోలుకూడా తీసుకున్నామన్నారు. అయితే సంతకాల లిస్టులో 395 మందే వుండినారట. మిగతావారు అక్కడక్కడా సభాపందిట్లో ఇరుక్కోపోయి వుండినారట. ఏమైతేనేమి, ఇరుపక్షాలవారూ తమది మెజార్టీఅంటే తమది మెజార్టీ అనుకోనేందుకు సదా వీలుంటుందన్నమాట.

వరిగాబాద్ తీర్మానం ప్రకారంగా 1970 జనవరిదాకా నిజలింగప్పగారే తమ కాంగ్రెస్‌కు అధ్యక్షులున్నారు. మన సిలంవంజీవరెడ్డిగారు కార్యవర్గ సభ్యులయ్యారు.

ఇవాళ బొంబాయిలో ప్రారంభమవుతున్న ఇందిరమ్మ కాంగ్రెస్‌వాళ్ళ తిర్నాళ్ళ అంగంకూడా అట్టనే వుండబోతుంది. సందేహంలేదు. వాళ్ళకుండి పీఠ్ళు అవిసాను కోవడంతప్ప కాంగ్రెస్‌కు మిగిలిందేమీలేదు.

అవీ–ఇవీ

● పచ్చే ఫిబ్రవరి– మార్చి నెలల్లో ఇందిరమ్మ ప్రభుత్వం పతనమయ్యేసూచన వుందనీ, మధ్యంతర ఎన్నికలకు దేశం తయారుగా వుండవల్సివుందనీ మొరార్జీ వువాచ. ఆ పరిస్థితి దాపురించక తప్పదేమోనని మల్లిహ్మణ్యం వువాదకూడా.

● కాంగ్రెస్ ఎలక్షన్ గుర్తువిషయమై ఎలక్షన్ కమీషనర్ నిర్ణయించవల్సివుంది. ఏ పక్షంలో అయితే అసెంబ్లీ సభ్యులూ,

—కొరవ 12 వ పేజీలో

జనవాణి

కరువుపనులు– కంట్రాక్టర్ల బిల్లులు

గత సంవత్సరం కరువు కమిషనర్ శ్రీ విఠల్‌రావు నెల్లూరుకు వచ్చిన సందర్భంలో– కరువుపనుల మంజూరు విషయంలో జిల్లా కలెక్టర్లకు సంపూర్ణ స్వేచ్ఛ యిచ్చినట్టుతెల్పి, వాళ్ళు మంజూరుచేసిన కరువుపనులకు డబ్బు విడుదల చేస్తామంటూ వాగ్దానంచేసి పోయారు.

ఆమేరకు అప్పటి జిల్లా కలెక్టరు శ్రీ శంకరన్ జిల్లాలోని దాదాపు అన్ని ప్రాంతాల్లోను అవసరాంపబట్టి కరువు పనులను మంజూరుచేశారు. కరువుపనులన్నీ ఆపివేయబడి షుమారు నాలుగు నెలలు కావస్తున్నది. ఇది ఆపివేసిననాటికి జిల్లాలో వివిధకాంట్రాక్టర్లకు దాదాపు 25 లక్షల రూపాయల బిల్లులు చెల్లించవల్సి వున్నది. ఇది ఈనాటికీ చెల్లించబడలేదు.

పనులుచేసిన కాంట్రాక్టర్లు డబ్బు వడ్డీలకు తెచ్చి పెట్టుబడిపెట్టి లబోదిబో మంటున్నారు. ఇంతవరకు ప్రభుత్వంనుండి కదలిక కనపడ్డంలేదు. కేంద్రప్రభుత్వం కరువు పనులకుగాను యిచ్చిన డబ్బులో రాష్ట్ర ప్రభుత్వంవద్ద యింకా 1 కోటి 84 లక్షలు మిగిలివుందట. ఈ ఖర్చుచేయక మిగిలి వున్న మొత్తం (Unspent balance) క్రింద కేంద్రప్రభుత్వానికి తిరిగి చెల్లించవలసివున్నదట. ఈ మొత్తంనుండి జిల్లా కరువుబిల్లులు చెల్లించేందుకు రాష్ట్రప్రభుత్వం యోచించకపోవడం అన్యాయంగా లేదూ?

ఈ పరిస్థితుల్లో మొన్నటి వర్షాలవల్ల నెల్లూరు జిల్లాలో అనేకచోట్ల చెరువులకు కోడకు గండ్లు పడ్డాయి. పైన పేర్కొనబడిన గ్రాంటు నుండి నెల్లూరు జిల్లాకు ఇటీవల 7 లక్షలు కేటాయించారు. ఈ 7 లక్షలు వరద నష్టాలకే తప్ప పూర్వపు బిల్లులు చెల్లింపులకు ఖర్చుచేయరాదనే షరతు వుండనే వుంది. ఈ 7 లక్షలు పోగా మిగిలిన 1 కోటి 27 లక్షలు సర్కారు జిల్లాలు తుపాను నష్టాలకు కేటా

—కొరవ 7 వ పేజీలో

వారం.... వారం....

తమిళనాడు రాజకీయాలు

ఇందిరా–మొరార్జీ పోటీ ప్రకటనలు

శివశైలం షెరిఫ్ చెన్నపురి– ఆ పదవిలో ఆ శక్తి ప్రయాణించినవాడు కరుణానిధి! ఇందులో ఆశ్చర్యం ఏమున్నది అంటారా?

తమిళనాడు రాజకీయ చరిత్రలో పెనవేసుకున్న ఘట్టాలలోనుంచి వచ్చినవారా యిద్దరు. ఇంతకుపూర్వం ఆ దృశ్యం సంభవం కాకుండెడిది.

శివశైలం తండ్రి అమాల్గమ్ అధిపతి టి. ఎ. అనంతరామకృష్ణన్. కరుణానిధి కంటె పూర్వం ద్రవిడ ఉద్యమాన్ని నడిపిన వారి చర్యఫలితంగా అమాల్గమ్‌వంటి వాణిజ్య, పారిశ్రామిక, రవాణా సంస్థలు అనంతంగా వర్ధిల్లినవి. ఒక పట్టుదలతో, పరోక్షమార్గంగానైన, ఈ సంస్థలకు పూనుకున్నవారు తమ తరానికి రాబోవు తరాలకు సేవచేశారు.

ఆ పట్టుదల వారికి కలగడానికి కారకులైనవారి రాజకీయ సంతతి దృష్టిలో మార్పువచ్చింది. నేటి డి ఎం కె విధానానికి నాటి జస్టిస్‌పార్టీకి, ద్రవిడోద్యమానికి సంబంధమేలేదు.

ఈ మార్పును తేవడానికి మహాటపితతో కృషిచేసినవారిలో రాజాజీ ప్రథమంగా పేర్కొనదగినవాడు. మొదట రాజాజీకి 'ద్రవిడ' యువకుల చైతన్యం, స్ఫూర్తి, నవోదయంకోసం తహతహా అర్థంకాలేదు. క్రమంగా తెలిసివచ్చింది. దానిలో తన రాజకీయమైన అవసరంకూడా ఒకటి తీరిందంటే అనండి. ఎట్లయితేనేమి, డి ఎం కె స్వతంత్రపార్టీ విధానాన్ని అంగీకరించినా, అంగీకరించకపోయినా, రాజాజీ ఆశీర్వాదంతో పైకివచ్చి, దేశంలో కలిసిపోయింది. 91 సంవత్సరాలు పూర్తిఅయిన రాజాజీకి ఈ సమయంలో ఎన్ని శుభాకాంక్షలిచ్చినా చాలవు.

* * *

శివశైలం అర్గనైజ్ చేసిన ఒకవేదికపై, గొప్ప వణిక్‌పుంగవుడుగా గౌరవింపబడిన జె. ఆర్. డి. టాటా అందరు గమనించవలసిన అంశాలను కొన్నిటిని తెలియజేశారు:

"భారత వణిక్– పారిశ్రామిక పుంగవులు మంచివస్తువులు లేక సేవలు, చౌకగా న్యాయమైన లాభానికి అందించడం మాత్రమే చాలదు. ప్రజల జీవనంలోకి వారు చొరబడవలెను. ప్రజల సమస్యలతో సన్నిహితంగా వారు సంబంధం పెట్టుకోవలెను. 1970 తర్వాత అనేక పెద్దసవాళ్లు వారిని ఎదుర్కొనబోతున్నవి."

పై ప్రబోధంలోని మొదటిభాగం సక్రమంగా జరుగుతున్నదని టాటా అనుకుంటే పొరబాటు. ఎందుకంటే పొరబాటుగానైనా వ్యాపారులు, పెట్టుబడిదారులు అటువంటి దుష్టమైన (?) పని చేయరంటే నమ్మండి. ఇక వారు ప్రజల జీవనాన్ని అర్థంచేసుకుంటారా? కలలోవార్త.



91 సంవత్సరాలు నిండిన రాజాజీకి శుభాకాంక్షలు

వీరియందుగల దురాశాభావమే అధికారంలో వుండేవారినీ ఆవరించింది. మన దేశంలో ఎటువంటి ప్రభుత్వం వచ్చినా ఈ దురాశా పిశాచంతో పెనుగులాడక తప్పదు.

* * *

మళ్ళీ రాసేవు శివశైలం– కరుణానిధి అధ్యాయానికిపోదాం. ఆ తోవకుచెందినవే, కొంచెం భిన్నమైనవి, రెండు ఘట్టాలు సంభవించినవి. శివశైలం పూర్వోక్త– కరుణానిధిపూర్వులకు జరిగిన వివాదానికి సంబంధించినదే రాజాజీ – కామరాజ్ కలహం. అతే ఇప్పుడు వారేమనుకుంటున్నారో పరస్పరం? వింటారా?

వెల్లూర్ సభలో కామరాజ్ పలికెను:

"మేం ఉభయులం ఎవరివలన ఏ మంచి జరిగినా మెచ్చుకొనేవారము. అంతే మా సంబంధం. కాని పార్టీశుద్ధిని కమ్యూనిస్టులతో ప్రధాన మంత్రి ఎట్లా కలుస్తున్నది?"

ప్రత్యాగికి, ఈ ప్రధానపురుషులకు గల వివాదం చాల తీక్షణమైపోయింది. ఆ గొడవ మనకిప్పుడువద్దు. లోకులదృష్టిలో బద్ధవిరోధులుగా వుండిన కామరాజ్–రాజాజీల సంబంధం ఇప్పుడెట్లాపరిణమించిందో గమనించడం ముఖ్యం.

ప్రస్తుతం కామరాజ్‌వలెగాక పెరియార్ పరోక్ష మార్గాన్ని రాజకీయంగా తొక్కినాడు. ఈ పెరియార్‌కూడా రాజాజీతో వైరుధ్యం సాధించినవాడే. అతే అయన ఇప్పుడేమంటున్నాడో విన్నారా?

తిరుచినాపల్లి సభలో పెరియార్ ఇ. వి. రామస్వామినాయకర్ ద్రవిడకళగసంస్థాపకుడు– నాయకుడు నుడివెను: "జన్మదినోత్సవ సందర్భంగా రాజాజీకి నా అభినందనలు. తన విశ్వాసాలకై చిత్తశుద్ధిగా అయన కట్టుబడివున్నాడు. వాటికై త్యాగానికి అయన సిద్ధంగా వుంటాడు. మేము కాంగ్రెసులో కలిసి పనిచేసినపుడు, నేనాయనకు శిష్యుడను; ఐనా, నన్నాయన నాయకుడుగా ఆదరించేవాడు; నన్ను అయన ఎంత గౌరవించినా, నేనాయనకు సహాయకుడుగానే వర్తించేవాడను. తర్వాత మా భావాలలో మార్పు వచ్చి మర్షణ వచ్చినది. కాని, వ్యక్తిగతంగా, మా మధ్య ఏమీ తకరార్ లేకుండెను. వ్యక్తిగతంగా మా స్నేహం గొప్పది."

తమిళనాడు రాజకీయాలు 'స్వయమర్యాద కళ'తో ఆరంభమైనవి అవి ఎట్లా పరిణమించినవో చూడండి. అన్ని తగాదాలకు ఇట్టి పరిణామమే రావలెనని మా కోర్కె.

* * *

మళ్ళీ టాటా సద్దకు పోదాం. 1970 తర్వాత దేశాన్ని పెద్ద చిక్కులు ఎదుర్కోబోతున్నవని అయన పల్కిన దానిలో గంభీరమైన అంతరార్థం వున్నదని తోస్తుంది. ఎందుకంటే రెండు కాంగ్రెసులవారు ఆ సమయంలో ముఖ్యమైన కార్యక్రమాలను సంకల్పిస్తున్నారు.

ప్రజలందరికి సాధారణమైన జీవన ప్రమాణాలను కల్పించడానికి, ఇప్పటి నుంచీ శ్రమిస్తే, 1980-81 నాటికి సాధ్యం కావచ్చునని ప్రధానమంత్రి పలికింది. అంతదూరమెందుకు, 1975 వరకే అది సాధ్యమయ్యేమార్గం వున్నదని మొరార్జీదేశాయ్ పై పోటీ పెడుతున్నాడు ఈ పైపోటీకి ఆధారం అడుగకూరా?

మొరార్జీ వివరించారు: "ఏటేటా వెయ్యి కోట్ల రూపాయల పెట్టుబడి అవసరం. కాని అందులో సగం అనగా 500 కోట్ల రూపాయలలోనే గ్రామీణ ప్రాంతాలలో పరిశ్రమలను స్థాపిస్తే పల్లె ప్రాంతాలలో అందరికీ పని దొరుకుతుంది. అతే అందరికి పని కల్పించవలెననే సంకల్పంతో మనం పనులు చేయవలెను. నేను చెప్పినట్లు జరిగితే ప్రజలకు పనులు కలుగుతవి, భూమిమీద భారం తొలగుతుంది. భూమిపై జీవించేవారికి ఎక్కువ ఆదాయం మిగులుతుంది. ఇతరపనులు, పెద్ద పరిశ్రమలు పక్కగా వద్దని నేననను. ఒక ప్రమాణంలో అన్ని అవసరమే."

* * *

—తరువాయి 8 వ పేజీలో

In the Court of the District Munsif of ADONI

O. S. E. P. No. 130 of 1969. O. S. No. 27 of 1967.

Kogilathota Ramachandra Reddy —Plaintiff—D. Hr.

Ulindakonda Mangala Lakshmanna—Defendant—J. D.

AUCTION NOTICE

The decree-holder in the above suit has brought the property of the judgment-debtor for sale to realise the decree amount. The sale is posted to 16-1-1970 in the court premises at 11 O'clock the bidders can come and bid in the auction.

SCHEDULE

House situated in the Adoni Municipality, in the registration district of Kurnool and the Sub-registration District of Adoni.

Door No. 381 (old) Ward No. 11 (old)
Door No. 442 (new) Ward No. 20 (new)

Boundaries: East: Mangala Govindappa's house. West: Mangala Govindappa's house. North: Rastha. South: Ratnaji Seshmal shop.

Measurments: East-West: 2 yards. North-South: 12 yards. Amon's Value Rs. 5000, D. H. Value Rs. 500/- Subject to mortgage for Rs. 2000.

—B. CHANDRASEKHARA REDDY, Advocate for D. Hr.

లోకవృత్తం

లోక్ సంచారి

● వియత్‌కాంగ్ వీరులకు సన్మానాలు: మన ప్రభుత్వ తటస్థవైఖరి
● స్థూలంగా ఇజ్రాయిల్‌తో పోలిక!
● మన దేశంలో గొడవలకు కారణమవుతున్న రష్యా రాజకీయాలు

ఎవరీ వియత్ కాంగ్ వీరులు? వీరికి మన గడ్డపై సన్మానాలు, సత్కారాలు ఏర్పాటు చేయించవలసిన అవసరం ఏమి వచ్చింది? మన కెవరికీ తెలియదు. మన ప్రభుత్వం మనకీ విషయంలో ఏమీ ప్రబోధం చేయలేదు. వియత్ కాంగ్ చర్యలను శ్లాఘిస్తూ మన దేశంలోని కమ్యూనిస్టు పత్రికలు వ్రాస్తూవచ్చినమాట నిజమే కాని వాటిని చదివేవారి సంఖ్య అతి పరిమితం గనక, దేశం మొత్తంమీద, మన సర్కార్ వారవలంబించిన తటస్థ విధానమే మంచి దనేభావం ప్రబలింది.

కమ్యూనిస్టులసైతం మనకు వియత్ కాంగ్ వీరులనగూర్చి తెల్పలేదు. వారిని మనం ఎందుకు అభిమానించవలెనో చెప్పలేదు.

కాని, కడపటికి ఆ శూరులు కొందరు ఇక్కడి అసహాయ శూరులవెంట మన దేశంలో కొన్ని ప్రదేశాలు పర్యటించి సత్కారాలు పొందినారు గనక వీరిని గూర్చి చదువరులకు మాకు తెలిసినంత వరకు తెల్పడం ధర్మమని భావిస్తున్నాము.

స్థూలంగాచూస్తే 'ఉష్ణ కప్పరలు లోక్కపోలిక'మన్నట్లు, ఇజ్రాయిల్, వియత్ కాంగ్ ఒక్క నమూనాలో వున్నట్లు కన్పిస్తుంది. అన్ని అరబ్ సీమలను – రష్యా వారికి అండగా వుండగా–ఎదిరించి ఏకాకియై అరబ్బీ ప్రాంతంలో స్థిరంగా ప్రభుత్వాన్ని అంత చిన్న ఇజ్రాయిల్ (అమెరికా అండదండలతో) నిల్పుకుని, లోకాన్ని ఎదిరించి పల్కుతున్నది. అంతపెద్ద అమెరికా పంపిన లక్షలాది సేనల వ్యూహాలను ఢీకొని రష్యా–చైనాలు తమలో తాము కలహిస్తూ తీరిక సమయంలో యిచ్చిన సాయాన్ని పొందుతుంటూ ఉత్తర వియత్నాం అనే ఒక చిన్న రాజ్యపు దన్నుతో ఇప్పటికి అయిదింట నాలుగువంతుల రాజ్యాన్ని దక్షిణవియత్నామ్‌లో ఈ వియత్ కాంగ్ సంస్థ తన ఆధీనంలో కలిగివున్నది.

పారిస్ శాంతి సంప్రదింపులలో అమెరికా ప్రతినిధులు ఈ వియత్ కాంగ్ ప్రతినిధులతో మాట్లాడక తప్పటంలేదు.

స్థూలమైన ఆ పోలిక ఇజ్రాయిల్–వియత్‌కాంగుల మధ్య ఇక్కడ అంతమై పోతుంది ఇతరత్రా వాటి స్వరూప స్వభావాలు వేరు.

అరబ్బు–రష్యావారు రంగంలోకి దిమ్మతి దూకినారుగాని అసలు బాధకులైనవారు పాలస్తీనా ప్రజలు. వారిబాధ ఈనాటికీ తీరలేదు. అందుకనే వారు గెరిల్లా యుద్ధానికి స్వయంగా ఉద్యుక్తమైనారు. అందువల్ల పరిస్థితి విషమించవచ్చుననే భావంతో, ఆ పాలస్తీనా శూరయోధులను మాస్కో రప్పించి స్వాగతాలిచ్చింది, నెమ్మదిగా వారి ఉద్యమాన్ని అదుపులో వుంచవలెనని రష్యా సంకల్పించింది. అరబ్బీరాజ్యాలకూ ఇది సంతోషదాయకమే ఎందుకంటే ఈ పాలస్తీనా గెరిల్లాలతో అరబ్బీ సీమలందున దేశదేశాన పేచీ వస్తున్నది. ఈ పాలస్తీనా శూరులు ఒక పెద్దరాజ్యపు అదుపులోవుంటే ఎందుకైనా మంచిది.

ఇంతకూ చెప్పవచ్చిన అసలు మాటేమిటంటే అమెరికాలో యూదులకు ఒక ప్రాంతాన్ని కేటాయించి రమ్మనివుంటే సంపన్నులైన అమెరికనులకు (ఇందులో యూదులెందరో వున్నారు) ఆనందంగా వుండేది, లోకానికి హాయిగా వుండేది. దరిద్రులైన పాలస్తీనా ప్రజలుండే ప్రాంతానికివచ్చి నివాసాలు, రాజ్యం ఏర్పరచడంతో, ఇజ్రాయిల్ సమస్య అంతర్జాతీయ సమస్యగా మారింది.

వియత్ కాంగ్ మరొక ప్రాంతానికి పోలేదు. తన రాజ్యంలోనేవుండి, తాను నమ్మిన విశ్వాసాలకోసం పోరాడుతున్నది. ఇది అద్భుతమైన దృశ్యం. కాని ఇండియా పట్ల వీరికెటువంటి భావమో మన మెప

తరువాయి 10 వ పేజీలో

నెల్లూరు డిస్ట్రిక్టు మునసబు కోర్టులో

E. P. No. 5 of 1968. Kavali: O. S. No. 222 of 1955.

గొట్టిపాటి బ్రహ్మయ్య .... — వాది.

మరుపూరు దశరథరామయ్య ... — ప్రతివాది.

యీ దిగువ వివరించిన ప్రతివాది భూములు షెడ్యూలు దాఖలా ఆస్తిని పై కోర్టువారి వల్ల 20-1-70 తేదీన పగలు 10 గంటల నుండి సాయంత్రము 5 గంటల వరకు బహిరంగముగా యాం వేలము వేయబడును.

—— షెడ్యూలు ——

నెల్లూరు రి. డి. యిలాకా, గూడూరు సబ్ రిజిస్ట్రారు కి చేరిన, నెల్లూరు తాలూకా, మడమనూరు గ్రామములో ప్రతివాదికి హక్కు అనుభవముగల నెం. 15 రు పట్టా దాఖలా కొరుహాగాలు:–

సర్వే నె.	విస్తీర్ణం	హెక్టార్లు	డి. హో. కిమ్మతు	అమీనాకిమ్మతు
401-ఎ	య 0—61 ట్లు	0 - 247	రు 300/-	రు 2440/-
402-బి	య 1—00 ట్లు	0 - 405	రు 500/-	రు 3500/-
405-ఎ	య 1—85 ట్లు	0 - 748	రు 400/-	రు 5025/-
405-సి	య 0 – 92 ట్లు	0 - 372	రు 450/-	రు 3680/-
405-బి	య 0—58 ట్లు	0 - 235	రు 250/-	రు 2030/-

—టి. వెంకయ్యనాయుడు, డి. హో. అడ్వకేటు.



ఇటీవల నెల్లూరులో ఇళకంటాళ్ళువారి సాంస్కృతిక క్రీడోత్సవాలు జయావహంగా జనాకర్షణీయంగా జరిగాయి. పైచిత్రం వివరణ– ఎడమవైపు: ఇళకంటాళ్ళు కమీషనర్ (హైదరాబాదు) శ్రీ ఎం. డి. వర్మ వుపన్యసిస్తున్నారు. అసిస్టెంటు కమీషనర్ శ్రీ కె. గోపాలస్వామి ఆసీనులైవున్నారు. మధ్య: శ్రీ వర్మనుండి బహుమతిని స్వీకరిస్తున్న ఇళకంటాళ్ళు ఆఫీసరు శ్రీ సిహెచ్. దశరథరామయ్య. కుడివైపు: ప్రధాన అతిథిగా కావలి జవహర్‌భారతి ప్రిన్సిపాలు శ్రీ కె. వి. గోపాలస్వామి వుపన్యసిస్తున్నారు.

సెన్సార్‌వారి కత్తెరకు ఎరయై చరిత్ర సృష్టించిన

'పరాభి' కన్నడ చిత్రం 'సంస్కార'

బెంగళూరునుండి వెలువడే మూడు వ్యముఖ దినపత్రికలు సంపాదకీయ వరంవరలు వ్రాశాయి. మైసూర్ చేంబర్ ఆఫ్ కామర్స్‌వారూ, మైసూర్ సిటీ ప్రొడ్యూసర్స్ గిల్డ్‌వారూ తమ నిరసన తీర్మానాలను కేంద్రమంత్రికి టెలిగ్రాముల ద్వారా తెలియజేశారు. పదిమంది కన్నడ ప్రాంతీయ పార్లమెంటు సభ్యులూ, పదమంది కర్ణాటక ముఖ్యులూ, భావుకులూ కేంద్రప్రభుత్వానికి విజ్ఞప్తులు ఇచ్చారు. మైసూర్ కాలేజి విద్యార్థులు వారంరోజు సామూహిక సమ్మె చేశారు.

ఇదంతాదేనికి నిరసనగా జరిగినట్టు? ఆశ్చర్యం. ఒక శెలగువాడూ, వ్యక్తేకింది నెల్లూరువాడూ, అడుగిడుగాంధ్ర కవుల్లో పేరెన్నికగన్న మన 'పరాభి' (తిక్కవరపు రామారెడ్డిగారి అమాయకుడు పట్టాభి రామరెడ్డి) కన్నడంలో తీసిన చిత్రం 'సంస్కార'ను మన సెన్సార్‌వాళ్ళు విడుదలకానీకుండా 'బ్యాన్' చేస్తూ నిషేధించినందుకుగాను కన్నడిగులు తెల్పిన నిరసన వెల్లువ యిది. మొత్తానికి మన పరాభితిసిన చిత్రం వాళ్ళ చిన్న చరిత్రనే సృష్టించింది.

బం. గో. రె.

ఈ చిత్రంలో ఏముందని బ్యాన్ చేశారు ప్రభుత్వ సెన్సార్ అధికారులు? వాళ్లకే తెలియాలి.

ఈ 'సంస్కార' చిత్రకథ స్థూలంగా యిది: తిరుగుబాటు తత్వంగల ఒక అగ్రహారీకబ్రాహ్మణయువకుడు తమ సనాతన వ్యవస్థకు భిన్నంగా జీవిస్తూవచ్చాడు. మాంసం తినడమేగాకుండా వొక శూద్ర మగువను చేపడ్తాడు. దేవర్షి దేవాలయాలనూ నిరసన భావంతో చూస్తుంటాడు. ఉన్నట్టుండి ప్లేగువ్యాధి సోకి మతాత్తుగా మరణిస్తాడు. అప్పుడు అనలు సమస్య వుత్పన్నమవుతుంది. అతడికి దహన సంస్కారం చేసే దెట్లా? మామూలు బ్రాహ్మణిజేసే కర్మక్రతువులు చేయవచ్చునా? ఆ అగ్రహారీకుల్లో కలకలం, గుసగుసలు బయలుదేరుతాయి.

కడకు తమ కులగురువైన ప్రజేష్ భార్యగారి నిర్ణయానికి వదులుతారు. అదార్యగారిమనసు వూగిసలాటలో పడిపోతుంది–ఒక మనిషి ఇంకో మనిషి ప్రవర్తనపై తీర్పుచెప్పేహక్కుందా? మనలో పాపులుకాని వారున్నారా?–అనే ప్రశ్నల మధ్య ఆ అదార్యుడి మనస్సువడే వూగిసలాటను, అతని మానసికాందోళనను ఈ చిత్రంలో తీవ్రంగా చిత్రీకరించారు. ఇదీ కథ.

ఇందులో సెన్సార్ వాళ్ళకు కంటకప్రాయమైన అంశం ఏమి కనపడిందో మరి! నేటానికి ఈరోజుల్లో, కులవ్యవస్థ అంతరించాలంటూ మన నాయకులు రొద పెట్టే ఈరోజుల్లో– కులవ్యవస్థను తూర్పారబట్టే యిట్టాంటి కథావస్తువును తీసుకుని, ఈ సమస్యను సినిమాల్లో ధైర్యంగా చూపెట్టి చైతన్యం గల్గించే భావుకులు అవసరమైన ఈ తరుణంలో–ఈ చిత్రం సెన్సార్‌వారి నిషేధాజ్ఞకు గురికావడం దురదృష్టకరం.

సెన్సార్‌వారు తమ నిషేధవుత్తర్వులో తెలిపిన సాకు చూడండి: "It is not desirable that a film should be certified as suitable for public exhibition which is intended or likely to wound susceptibilities of any foreign nation or any community or the followers of any religion...." అనే క్లాజుక్రింద దీన్ని నిషేధించడం పొమ్మన్నారు.

ఇంతకంటే ఘోరం ఇంకేమైనా వుందా? అలనాడు అదిశంకరుడి తల్లి మరణించినవుడు నన్నాని అయిన శంకరుడు దహన సంస్కారం చేసేందుకు

—కొరవ 10 వ పేజీలో

శ్రేష్ఠమైన విత్తనాలకు చిహ్నం

నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ లిమిటెడ్.

నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ లిమిటెడ్‌వారు వ్యాపారం పాలాలకు, తోటలకు వుపయోగపడు ఈక్రింది శ్రేష్ఠమైన విత్తనాలను లభ్యంచేస్తున్నారు.

వరి: జయ, పద్మ, ఐ. ఆర్. 8 విత్తనాలు అమ్మకానికి సిద్ధంగావున్నవి.

సంకరరకాలు: జొన్న, నల్ల. మొక్కజొన్న విత్తనాలు, స్వర్ణ (జొన్న) విత్తనములుగూడా కలవు.

కూరకాయలు: టొమేటా, వంగ, కాలిఫ్లవర్, బ్రకాలీ, బెండ. మిరపవిత్తనాలు పెద్దప్యాకింగులలో, పెరటితోటలకు చిన్న ప్యాకింగులో తయారుగా వున్నవి.

కావలసినవారు యిచ్చట పొందవచ్చును.

రీజనల్ మేనేజరు,
నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ లిమిటెడ్,
అరండల్‌పేట, విజయవాడ–2. (ఆం. ప్ర.)
(ఫోన్ . 4002)

నెల్లూరు రైతులు: నెల్లూరుజిల్లా రైతులు ప్రై అన్నిరకాల విత్తనాలను నెల్లూరు నవాబుపేటలోని వి. సి. సుబ్బారెడ్డి బ్రదర్స్‌లు కాంపౌండులోవున్న కార్పొరేషన్ ఏజెన్సీనుండి పొందవచ్చును.

జాగ్రత్త: కృత్రిమమైన, నిరాకరించబడిన విత్తనాలు తక్కువ ధరకు మార్కెట్‌లో లభించవచ్చు. అటువంటి విత్తనాలను వుపయోగించినచోట దిగుబడి దెబ్బతింటుంది.

నమ్మకమైన అధిక దిగుబడులకు నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ సీలు, టాగ్‌నుచూచి శ్రేష్ఠమైన విత్తనాలను కొనండి!

రైతు లోకం

బెండనుండికూడా నాలుగుపంటలు తీసుకోవచ్చు

–దామరమడుగు రైతుల అనుభవం

బుచ్చిరెడ్డిపాళెం తాలూకాలో దామరమడుగు కూరగాయలకు ప్రసిద్ధి. తోట భూములలో, మాగాణిలో బీన్స్, బీన్స్, బెండ, కాకర, వంగ యిక్కడులు వండిస్తున్నారు, అధికలాభాలు గడిస్తున్నారు. సుమారు 500 ఎకరాలలో కూరగాయలు పీకేట వేస్తున్నారు. కూరగాయలకు నుడికాలవడంతో తోటభూములు ఎకరాదాదాపు 10 వేలు వలుకుతున్నాయి.

బెండపైరు సుమారు 45 ఎకరాలలో వేస్తున్నారు. దేశవాళీ బెండగాక 'పూసా నవాని' రకాన్ని 30 మంది రైతులు వాడకంలోకి తెచ్చేరు. పూసానవాని మూడు నెలలపైరు. అనంతరం వరికోతకాగానే భూమిని పాటుచేసి విత్తుకొంటారు. ఫిబ్రవరి, మార్చి అనువైన సీజను. మామూలుగా మద్రాసు రాజధానినుండి విత్తనాలు తెప్పిస్తారు. కేజీధర 4 రూ. లు. ఎకరాకు 4 కేజీల విత్తనం సరిపోతుంది. దేశవాళీ రకంకంటె యీ రకం చీపుగా పెరుగుతుంది. పైరు 4 అ. నుండి 5 అ. వరకు ఎత్తు పెరుగుతుంది.

మొదటిపైరులో 25 కోతలద్వారా ఎకరాకు 3500 కేజీలనుండి 4000 కేజీల వరకు బెండ లభిస్తాయి. నెల్లూరు మార్కెట్ ధరలనుబట్టి రూపాయకు 2 నుండి 5 కేజీలవరకు సరకుధర వలుకుతుంది.

రెటూన్ (వాము) పంట పొందడానికి బెండ చెట్లను 90 రోజుల తర్వాత 1½ అడుగు వదలి కట్ చేస్తారు. వ్యూనిగ్ చేసిన తర్వాత యీపైరు 25–30 రోజులలో కాపుకు వస్తుంది. రెటూన్ పంటలో కనీసం 10 కోతలయినా వుంటాయి బుచ్చి సిమెంటురోడ్డుపై ప్రయాణం చేసేటప్పుడు వూరిదావులో యీ పంట సీజనులో యీ పైరు విధానాన్ని గమనించవచ్చు.

బెండసాగుచేసే రైతులలో శ్రీమాడెం దశరథరామిరెడ్డిగార్ని కలుసుకొంగా పంట వివరాలు యిలా వివరించారు.

ఎకరంలో 10 బండ్ల పశువుల ఎరువు తోలానని, యూరియా 60 కేజీలు వేశానని, నన్యనంరక్షణకు వది స్ప్రేయింగ్స్ యిచ్చానని; సేద్యం, కోతకూలీలు మామూలని, ఎకరాకు మొదటివంటకు రూ 870 లు ఖర్చుఅయిందని, దిగుబడి 3750 కేజీలు రాగా రూ 1575లకు అమ్మకం అయిందని చెప్పారు. అదాయం మార్కెట్‌లో ధరల ఒడుదుడుకులను బట్టి మారుతూ వుంటుందని చెప్పారు.

వ్యూనిగ్‌కాగానే పొలంలో మరో 50 కేజీల యూరియా వెయ్యడం, మరో 5 స్ప్రేయింగ్స్ చేయడం జరిగింది. రెటూన్ వంట 1200 కేజీలు. దాని అమ్మకం రూ525లు. మొత్తంమీద మొదటి, రెండవ వంటలకు అయినఖర్చు రూ 1000 లకు వంట అమ్మకం రూ 2100 లకు; నికరాదాయం ఎకరాలో రూ 1109 లు.

శ్రీ ఎం. రామమూర్తి

ఈ ప్రాంతంలో బెండలో రెటూన్ వంటను పాదించడం మన దామరమడుగు రైతులేనేమో! బెండను సాగుచేసే మరో రైతును వ్యక్తించగా బెండలో రెటూన్ వంటను వండించడం ఎక్కడా చూడి నేర్చుకున్న వద్ధతికాదని, అన్ని పైర్లలో కడకు ఐ.ఆర్. 8 పైరులోకూడా రెటూన్ వంట వస్తున్నవుడు కర్ణాటలంగావున్న యీ బెండపైరులోమాత్రం రెటూన్‌వంట ప్రయత్నించిచూస్తే ఎందుకురాదు అని అలోచించామని, అ అలోచన నిరర్థమైనదని బుజువైందని తెలియజేసేరు.

ఫారమ్ ఇన్‌ఫర్మేషన్ యూనిట్ (Form Information Unit) నుండి మరోనమాదారు అందింది. పూసానవాని రకం బెండనుండి ఐనవారవంటి గట్టి నార లభిస్తుందని సైదియా (పశ్చిమ బెంగాల్)లో వున్న అదర్శకమతంలో జరిగిన పరీక్షలవల్ల తేలిందని, బెండకాయలను త్రుంచివేశాక కాడలనుసరికి ఎండబెట్టి మోపులుగట్టి, యీ మోపులను 8 రోజులపాటు పుళ్ళమైన నీటిలో నానబెట్టి నారను తీయాలట. ఈ నారను కడిగి ఎండబెట్టాలట. ఈ రకమైన పద్ధతిలో ఎకరాలో బెండవంటనుండి 11 క్వింటాళ్ళ నార లభిస్తుందట. ఈ నరికొత్త ప్రయోగాన్నికూడా అదరణలోపెట్టి తద్వారా బెండపైరులో మరికొంత అదాయం చూడమని దామరమడుగులో బెండపైరువేసే రైతుసోదరులకు నా విజ్ఞప్తి.

—కొరవ 10 వ పేజీలో



అవీ-ఇవీ

మహానంద రాయబారాలు

దర్శి శాసనసభ్యుడు శ్రీ రావిపాటి మహానంద ఇటీవల రెండు రాయబారాలు నడిపారు—

విద్యుచ్ఛక్తి బోర్డు ఛేర్మన్ శ్రీ నరసింహంగారిని కలుసుకొని, దర్శిలో ఒక సబ్‌స్టేషన్ నెలకొల్పవలసిందిగా కోరారు. సబ్‌స్టేషన్ లేని కారణంగా విద్యుత్ సరఫరాకు తరచు అంతరాయం కలుగుతూ రైతాంగం నష్టపడిపోతున్నారని శ్రీ మహానంద తెలియజేశారు. విద్యుచ్ఛక్తి శాఖ సిబ్బంది తగినంతగా దర్శిలో లేనందువల్ల, చిన్నచిన్నరిపేర్లుగూడా జరుగక ఇబ్బంది పడిపోతున్నారని చెప్పారు. ఛేర్మన్‌గారు సబ్‌స్టేషన్ నిర్మాణానికి, తగినంత సిబ్బంది నియామకానికి సుముఖంగా సమాధానం చెప్పారట.

అట్లనే గిరిజనశాఖా మంత్రిగారిని కలసుకొని శ్రీకాకుళం వగైరా జిల్లాల్లో కొండజాతులవారికి చేస్తున్నట్లే, నెల్లూరు జిల్లాలోని గిరిజనులకుకూడా అటువంటి సదుపాయాలే కల్గించాలని నివేదించారు. రాష్ట్రంలో ఒక ప్రాంతానికి ఇంకో ప్రాంతానికి వివక్షత చూపడం న్యాయంకాదని మహానంద చెప్పారు.

దర్శి తాలూకాలోని ...పురం గ్రామంగుండా సాగర్ ఎడమకాల్వ తవ్వబడుతున్న కారణంగా, ఆగ్రామానికి సంబంధించిన మాగాణి, సారవంతమైన మెట్టభూములు కాల్వమట్టిక్రిందపడిపోయి, ఆ గ్రామస్థులు పూర్తిగా తమభూములు కోల్పోవలసివస్తున్నది; ఈ గ్రామం భూములు నాగార్జునసాగర్ పారుదల క్రిందకు వచ్చేవికావని; దావునే వున్న కొండప్రాంతంనుండి మట్టి తెచ్చుకోగల్గితే ఈ భూములు కాపాడబడే అవకాశమున్నది; ఆ గ్రామస్థులను రక్షించవలసిందని ఇరిగేషన్‌మంత్రి శ్రీ సిద్దారెడ్డిగారికి మహానంద మరో నివేదిక సమర్పించారు.

మొత్తానికి మహానంద ప్రజావసరాల విషయంలో నిజమైన ప్రజాప్రతినిధిగా రుజువు చేసికొంటున్నాడు. ఇది చాల సంతోషదాయకమైన విషయం.

—తరువాయి 11 వ పేజీలో

ప్రజల తీర్పుకు నిలవండి!

— నారపరెడ్డి —

ఆనండి! ఆనండి! మీ ఆగడాలు
నిలవండి! దురావేశ సమావేశాలు
ఆ భయంకర శబ్దమేమిటో వినండి
ఆ బాధాకర దృశ్యమేమిటో కనండి

నైతిక హిమాలయోన్నత గిరిశిఖరం
అవినీతి బంగాళాఖాతంలో పడ్డట్లు
నలభైకోట్ల మానవ మనస్సరోవరాలలో
నైతిక రాజహంసలు మరణవేదనపడే దృశ్యం

భారతప్రభుత్వ బృందమ్ముగమ్మిద
రాబట్ మతకూటమి మూసిన తలుపులట్లు
భారతజనయిత్రి తనలోనే తపించుంగి
ఘోరావమానంతో రోదిస్తున్న దారుణదృశ్యం

పదవీదురాశలో బధిరులైపోయిన మీరు
అధికారదురావేశంలో అంధులైపోయిన మీరు
వాస్తవాన్ని చూడలేరు నిజాన్ని వినలేరు
ప్రజలముందురాను భయపడుతున్నారు

దారెడు కూడుకోసం అమ్ముడుపోయిన వారు
రెండేళ్ళ పదవికోసం అవినీతిదాసులైనవారు
విదేశీ అదృశ్యహస్తాల్లో బంధితులైనవారు
శాశ్వతప్రజల పాలించేహక్కు గోల్పోయారు

మాతృసంస్థకే ద్రోహం చేసినవారికి
దేశ స్వాతంత్ర్యసమర మహోయజ్ఞంలో
జీవనసర్వస్వం ధారవోసిన త్యాగమూర్తుల
వారసత్వపుహక్కు రద్దుచేస్తున్నాను.

పదవీరక్షణకు ప్రజల బలిగొన్న వ్యూహాలు
పాపాలకు కప్పుకునే పోషరిజం అవుతోలు
ప్రజలను మభ్యపెట్టే సోషలిస్టు నినాదాలు
నిరంకుశ నియంతృత్వానికి నిజమైన ఆనవాలు.

అధికార దుర్దాహంతో ఆత్మవంచకులైనవారు
సత్యాహింసలు ప్రాణవాయువులుగా జీవించిన
మానవతానమతా నవసమాజనిర్మాత బాపూపేరు
ఉచ్చరించరాదని ! శాసించగా శాసిస్తున్నాను నేను

మీ రాడుతున్న ప్రజాద్రోహ నాటకం
ప్రజలకోరికపై నడమం ప్రతీకారకం
ప్రజలు విద్రోహుల నారాధించే పతనావస్థకు
మీ పరిపాలనలోగూడా యింకా దిగజారలేదు.

స్వార్థంతో మీచుట్టూ చేరి జేసే
వందిమాగధ గణాల స్తోత్రాలు
ప్రజావాణిగా భ్రమించజేయడం
మిమ్మల్ని మీరు మోసగించుకోవడం.

జాతికు మహాసంస్థకు ప్రతినిధులుగా
ప్రజా శ్రేయోభిలాషులని మిమ్మల్నెన్నుకున్నాం
మాతృసంస్థకే వెన్నుపోటుపొడిచిన విద్రోహంగా
నిరంకుశ నియంతల్లా మీ నిజరూపం జూపారు

అధికారపీఠంపై మిమ్మాసీనుల జేసింది
ప్రజలకున్న అస్తిహక్కు తెగతెంపడానికిగాదు
అధికారదండం మీ చేతి కందిచ్చింది
ప్రజలను కమ్యూనులబంధీలనాటు తోలనుకాదు

నైతికంగా మీ అధికారపర్వం అంతమైంది
మీలో మంచి కొంచెమున్నా గద్దెలుదిగిరండి
మీ నటిన అవతారాలతో ప్రజలతీర్పుకు నిలవండి
ప్రజావాహినిలో పాపాలు ప్రక్షాళనజేసుకొండి.

సోమశిల, కనుపూరుకాల్వ సభలు

సోమశిల–గూడూరువారి ఆందోళన

హైదరాబాదులో చర్చలు జరగడం అవసరం

17 తేది బోరువర్షం. తుపైటపెట్టే వీలులేని వాతావరణం. ఆ వానగాలిలోనే రెండు సభలు దిగ్విజయంగా జరిగాయి. ఎంత వాన, అడుసు బురద, చీకటి వెల్తురు రైతులకు పరిపాటి. అందువల్లనే ఆ వాతావరణంలో కూడా రెండుసభలకు రైతాంగం ఎక్కువగానే వచ్చారు. గూడూరు సభ సిమెంహాల్లో జరిగి, తడవాల్సిన అవసరం లేకుండాపోయింది. వెంకటాచలంలో వచ్చినవారు తప్పతడిసి పోయారు. తడిసినా సోమశిల, కనుపూరు కాల్వలకు సంబంధించి నిర్దుష్టమైన వాగ్దానం జరిగివుంటే సంతోషంగా వుండేది; ఆ విధమైన హామీని నారపరెడ్డి సంజీవరెడ్డిగారలేగాదు; బ్రహ్మానందరెడ్డి, ఇందిరాగాంధీ గారలుకూడా ఇవ్వలేరు. మనదేశపు పరిస్థితి, మన ప్రభుత్వాలస్థితి అది!

గూడూరు డివిజన్ రైతు మహాసభ అన్నాడు ఛేర్మన్ శ్రీ చంద్రశేఖరరెడ్డి. కాని అది గూడూరు సోమశిల సభ. నెల్లూరులో పెడితే అంతగట్టిగా అరవడానికి వీలుండదేమోనని, గూడూరులో ఏర్పాటు చేసినట్లున్నాడు శ్రీ చంద్రశేఖరరెడ్డి. సభకు మంత్రి శ్రీ ఆనం సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు. సంజీవరెడ్డి తన ప్రసంగంలో అన్నట్లు ధనవంతులు, పలుకుబడిగలవారు గూడూరు డివిజన్‌లో కూడా వున్నారనిపించింది ఆ సభాదృశ్యం. గూడూరు వైస్ ఛేర్మన్ శ్రీ సిద్దారెడ్డి వెంకట్రామరెడ్డి స్వాగతం పలికారు.

చంద్రశేఖరరెడ్డిగారు సోమశిల చరిత్రను లోతుగానే తరచారు. ఏదో పూరదంపుడు వ్యవహారంగా కాకుండా, అంకెలు గింకెలు ముందుపెట్టుకొని అధికారికంగానే మాట్లాడారు. 1951, 1957, 1969 తయారైన సోమశిల సాంకేతిక వివరాలను రైతులముందు పెట్టారు. మొదట 158, తర్వాత 125, ఇప్పుడు 110 అడుగులకు తగ్గిపోయిన డ్యాం ఎత్తును ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. డ్యాం ఎత్తు 110 అడుగులే అయితే, గూడూరు డివిజన్‌కు చుక్క నీరు రాదని ఆయన చెప్పారు. రెండోది మునిగిపోయే భూములకు చెల్లించవలసిన పరిహారానికి సంబంధించి చాల అతిశయోక్తులతోకూడిన అంచ

మా విలేఖరి

నాలు తయారు చేయబడినవని ఆయన అభిప్రాయం. ఈ విషయంలోకూడా ఆయన సాధికారంగానే మాట్లాడారు. మెట్ట ఎకరా 3 వేలు, మాగాణి ఎకరా 9 వేలు చూపబడిందని; ఇదంతా గ్రామాధికార్లు చేసిన లీలవల్లనని అధారపడింది; మంచి డెల్టా ప్రాంతంలోకూడా లేనిధరలు ఇక్కడ చూపబడినవంటే, పరిహారం ఎక్కువగు బాటుకు పద్దేశించిందేగాని, అవి అదృటవున్న ధరలుకాదని చంద్రశేఖరరెడ్డి అభిప్రాయం. న్యాయంగా మార్కెట్లో వున్న ధరలు వేగణించి కొనుకొనివుంటే పరిహారానికి 10½ కోట్లు అయ్యేదికాదని, డ్యాం ఎత్తు తగ్గించవలసి వచ్చేదికాదని శ్రీ చంద్రశేఖరరెడ్డి అన్నారు. డ్యాం ఎత్తును 125 అడుగులకైనా పెంచి, సోమశిల ప్రయోజనాన్ని దర్శిజాతికి గురియయ్యే గూడూరు డివిజన్ కూడా పొందే అవకాశం కల్గించవలసిందిగా విజ్ఞప్తిచేశారు. గూడూరు డివిజన్ ప్రజలను ఈ వుద్యమంలో ఏకత్రాటి మీద నడవవలసిందిగా విజ్ఞప్తిచేస్తూ, లక్ష్యసాధనకు తమపదవులు పరిత్యజించుటకు కూడా సిద్ధంగా వున్నామని ప్రకటించారు శ్రీ చంద్రశేఖరరెడ్డి. కరవు పనులకై బకాయివున్న 25 లక్షల రూపాయలను విడుదలచేయమని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మొలగొలకుల ధర వుట్టికి రూ 25 లు పెంచినందుకు మంత్రి శ్రీ సంజీవరెడ్డికి ధన్యవాదాలు చెప్పారు.

ఎవ్వరూ అననివిధముగానేవుండే ఎం. ఎల్. సి. శ్రీ ఎస్. బి. కృష్ణారెడ్డి ఈ సభలో ధైర్యంచేసి నిలబడి రెండుమాటలు చెప్పారు. సోమశిల వుద్యమంలో చంద్రశేఖరరెడ్డికి అండదండలుగా వుండవలసిందిగా రైతులకు విజ్ఞప్తి చేశారు. ఇక వెంకటగిరి ఎం. ఎల్. సి. శ్రీ పాదిలేటి వెంకటస్వామిరెడ్డిగారు మతం మార్పుకు బహిరంగ తార్కాణంగా కాబోలు కొత్త పీక సోషలిస్టుగానే మాట్లాడారు. నెల్లూరు, కోవూరు తాలూకాలలోని కన్సర్వేటివ్ వర్గాలకు వ్యతిరేకంగా, ఇందిరమ్మమార్కు సోషలిస్టు అయిన ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి, వెనుకబడిన గూడూరు ప్రాంతాలవారి కోర్కెను మన్నిస్తారని వెంకటస్వామిరెడ్డిగారు ఆశిస్తున్నాడట! ఆశించడంలో తప్పులేదుకాని, ఇటువంటి విద్వేష విభేదనాదం మంచిదికాదు. బద్దెపూడి పేరారెడ్డి, వాకాటి రమణారెడ్డిగారలుకూడా మాట్లాడారు. శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి సోమశిలకు సంబంధించి చాల వివరాలు చెప్పారు. ప్రణాళికాసంఘమే డ్యాం ఎత్తు 181 అడుగులుగా ఆమోదించగా,

—తరువాయి 12 వ పేజీలో




★ కాకుటూరు దగ్గర హైరోడ్లో పడివుండిన పైర్లు లేని "కారుకథ" ★★ ఇటాకమ్‌టాక్స్ స్వాముల కథలు ★★★ వేదం-ధన్వంతరి జయంతులు వగైరా

"మాయా వన్నయ్ స్వగతాలు" అనే శీర్షికతో ధారావాహికంగా వ్రాసిన ఆ నాదగారు ఆ రెడుడకూ, తుమ్మచెట్టుకూ వగైరా నిర్జీవపదార్థాలకుకూడా స్వగతాలుంటాయి అంటూ కొన్ని గల్పికలు వ్రాశారు. అట్లనే వెంకటాచలం యివతల కాకుటూరు దగ్గర మన మునసబుహించిన నేషనల్ హైరోడ్డుప్రక్కన దాదాపు రెండుమూడు వారాలపాటు వానకు తడుస్తూ, ఎండకు ఎండుతూ పడివుండిన నాలుగు టైర్లులేని కారుకకూడా స్వగతాలు వుండివుంటే ఆ కథ యావత్తు విన్పించి వుండునుగదా అన్పించింది.

అదారిన ఇటీవల రెండుమూడుపార్లు వెళ్ళుతుండగా తటస్థించి టైర్లులేకుండా పడివున్న యీ కొత్త కారు కథ ఏమై వుండునా అని ఆలోచిస్తూ వచ్చాను. ...గారి 'ఏడేండ్ల రాగాలదేవతా'లో 'జాహ్నవి...కథ' మొదలైన శృంగారకథ వోకటి ఏమైనా యీకారువెనుకకూడా ఇమిడివుండా అనుకుంటూ వుండినాను. కానీ తీరా విచారిస్తే అట్లాంటిదేమీ లేదు.

ఉన్నకథల్లా యిది – మద్రాసు రెడ్ హిల్స్ నివాసి అయిన కృష్ణ అనే ఆయన తన టాక్సీ 948 కారులో ఎవరో నాలుగు రోగిష్టి మనుష్యుల వెంటబెట్టుకొని తిరుపతివెళ్ళి తిరిగి స్వస్థానంవెళుతుండగా మార్గమధ్యంలో వరదాయపాళెం వద్ద పాను ముగ్గురువ్యక్తులు చేతులెత్తి అపి తాము ప్రయాణికులం, దయచేసి కార్లో ఎక్కించుకుని పొనా దాట పంపవలసిందిగా వేడుకోగా ఆ వెర్రి కృష్ణ వాళ్లను కారులో ఎక్కించుకోగా కొంతదూరం వెళ్ళినతర్వాత ఆముగ్గురువ్యక్తులు-కృష్ణ తలమీద తుపాకి పెట్టి సీట్లోవిగనే పడదోసి తుక్కురాగొట్టి

—తరువాయి 11 వ పేజీలో



వివాహమునకు – ముందు–వెనుక పోయిన యవ్వనమును తిరుగా పొందండి.

మొబ్బాది ఏ రకమైనను దిగులుపడవద్దు- పురుషత్వం తక్కువ ఇంద్రియబలహీనత, బాల్యంలో వృద్ధత్వం, స్వప్నస్ఖలితం, శరీర బలహీనత, అజీర్ణం, మలబద్ధకం, శీఘ్రస్ఖలితం, మూత్రంలో ఇంద్రియం కలిసిపోవుట, నరముల బలహీనత, వివాహమైన తర్వాత నిరుత్సాహం కలుగుట యిటువంటి గుణములు గలవారు, శృంగార రహస్య నిపుణులైన డా. సూరజ్ చౌదరిగారిని సంప్రదించండి.

సూరజ్ చౌదరి డిస్పెన్సరీ, కో-ఆపరేటివ్ బ్యాంకుఎదుట, 16/112, ట్రంకురోడ్డు-నెల్లూరు
మంగళగిరిరోడ్డు, R. T. C బస్టాండు ఎదుట, గుంటూరు-1.



'మంజు' వెంకటరమణారెడ్డి విదేశీపర్యటన

'మంజూహోటల్' మానేజింగ్ పార్టనర్ శ్రీ కె. వి. కృష్ణారెడ్డి అన్న శ్రీ కె. వెంకటరమణారెడ్డి – మహబూబ్‌నగర్‌లో నూతనంగా ప్రారంభించనున్న 'శైలజ ప్లేస్'వారి తరఫున పోలియురిథీన్ 'ఫోమ్'ఫ్యాక్టరీ స్థాపన విషయమై ఈ నెల 17 తేది విదేశీపర్యటనకై బయలుదేరి వెళ్ళారు. రెండునెలలపాటు పశ్చిమజర్మనీ, హాలెండు, ఇంగ్లండు వగైరా దేశాల్లో వీరి పారిశ్రామిక పర్యటన కొనసాగుతుంది. గతంలో 1968లో ఒకసారి వీరు యూ-ఫోమ్ ఇండస్ట్రీస్ తరఫున విదేశీ పర్యటన గావించివున్నారు.

25.12.69 గురువారంనుండి

నెల్లూరు శ్రీ లీలామహల్‌లో

రోమియో అండ్ జూలియట్

"DAZZLING! Once you see it, you'll never again picture 'Romeo & Juliet' quite the way you did before!" –LIFE

PARAMOUNT PICTURES presents A BHE FILM

The FRANCO ZEFFIRELLI Production of

ROMEO & JULIET



మహాకవి షేక్స్పియర్ రచించిన అద్భుత ప్రేమగాథ—కలర్

నెల్లూరు సబ్ జడ్జిగారి కోర్టులో

E. P. No. 195 of 1969.

Kavali Sub Court S. C. 211/65.

కారంశెట్టి వెంకటేశ్వర్లు వగైరా —వాదులు-(డిక్రీహోల్డర్లు)

నూల యల్లయ్య వగైరా —ప్రతివాదులు-(జె డెట్టర్లు)

ఈ నెంబరు వాజ్యం ప్రతివాదుల తాలూకు ఆస్తిని వేలంవేయవలసినదిగా కోరినందుకు పై కోర్టువారు ప్రతివాదులకు సేల్ నోటీసును జారీచేయమని ఉత్తర్వులు చేసినారు. కాబట్టి సదరు వేలమునకు ప్రతివాదులకు అక్షేపణ వున్న యెడల వారు 6-2-1970 తేదిన పగలు 10 గంటలకు ఖుద్దునగాని, వకీలు ద్వారాగాని పై కోర్టులో హాజరై తెలుపుకొనవచ్చును. అట్లు చేయని యెడల సదరు విషయమును ప్రతివాదుల పరోక్షమందు తీర్మానించబడును.

—కె. వెంకటరత్నంనాయుడు, అడ్వకేటు - నెల్లూరు.

నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

ఆచార్యరంగా-లచ్చన్న

కారణమేమో తెలియదుకాని, నెల్లూర్లో స్వతంత్రపార్టీ కదలిక కొంత ప్రారంభమైంది. అందులో విశేషం శ్రీ పెళ్ళకూరు రామచంద్రారెడ్డిగారు నడుం బిగించి వున్నారు.

31 తేది నెల్లూరులో సర్దార్ గౌతు లచ్చన్న షష్టిపూర్తి వుత్సవం జరుగబోతున్నది. ఆ రోజు మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమయ్యే ఈ సభకు శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డి అధ్యక్షత వహిస్తారు. ఆచార్య రంగా ప్రారంభోపన్యాసం చేస్తారు. సుంకర సత్యనారాయణ, ఎన్. బీరాదారి, తమిళనాడు ఎం. ఎల్. ఎ. డాక్టరు హాండేగారలు వుపన్యసిస్తారు.

ఆ సాయంకాలం వి. ఆర్. సి. దిగ్గుహాంవద్ద బహిరంగసభకూడా జరుగుతుందట.

రోటరీ క్లబ్బులో జస్టిస్ అన్సారి

మన అన్సారీగారు ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిఅయ్యారనేసంగతి మొన్నటివరకు మాకు తెలియదు. పక్షంవార్త ఆ పక్షంలో తెలుస్తున్న ఈరోజులలో, ఐదారు మాసాలదాకా తెలుసుకోలేకపోయినందుకు సిగ్గుగానేవుంది.

హైకోర్టుజడ్జి అయిన నెల్లూరీయులలో అన్సారీగారు ఐదవ వారనుకుంటాము; కాని చంద్రారెడ్డి, ఉమామహేశ్వరం, శేషాచలపతిగారలు నెల్లూరువారే అయినా వారు ఏనాడూ నెల్లూరులో వుండినవారు కాదు, ఇక్కడ ప్రాక్టీస్ చేసినవారుకాదు. నెల్లూరులోనేవుండి, నెల్లూరులోనే ప్రాక్టీస్ చేసి, హైకోర్టుజడ్జి అయినవారు యాహ్యాలిగారు. అన్సారీగారు రెండవవారు. శ్రీ అన్సారీ నెల్లూరులో పబ్లిక్‌ప్రాసిక్యూటర్‌గా కూడావుండినారు. తర్వాత జిల్లాజడ్జిగా పోయి, ఇన్‌కంటాక్సు ట్రిబ్యూనల్ సభ్యుడుగా పనిచేసి, మొన్న జూలైలో ఢిల్లీ హైకోర్టుజడ్జిగా నియమితులై, తొలిసారిగా నెల్లూరుకు వచ్చారు. మొదట అదృష్టవంతులైన శ్రీ అన్సారీగారిని అభినందిస్తున్నాము.

శ్రీ అన్సారీ బుధవారంరోజు రోటరీ క్లబ్‌లో వుపన్యసించారు. ప్రెసిడెంటు శ్రీ పి. బి. రమణారెడ్డి అన్సారీగారికి స్వాగతం చెపుతూ, నెల్లూరు రోటరీక్లబ్ స్థాపకసభ్యులలో శ్రీ అన్సారీగారొకరని, రెండుసార్లు క్లబ్బు అధ్యక్షులైన గౌరవం ఆయనకొక్కడికేదక్కిందని అన్నారు. ఈసారి సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా స్వాగతమిచ్చే అవకాశం కలుగుతుందనే ఆశాభావాన్ని వ్యక్తంచేశారు. ఢిల్లీ హైకోర్టునుగూర్చి మాట్లాడవలసిందిగా శ్రీ అన్సారీగారిని కోరారు.

శ్రీ అన్సారీ వుపన్యసిస్తూ,దేశంలో ఢిల్లీ హైకోర్టేవయసులో అన్నిటికంటే చిన్నదన్నారు. వయసులో చిన్నదైనా, కేంద్ర ప్రభుత్వ స్థానంకాబట్టి ప్రాముఖ్యత ఎక్కువన్నారు. న్యాయమూర్తులసంఖ్య, జీతాలు, అధికారాలు వగైరా వివరాలన్నీ చెప్పారు. హైదరాబాదు ముస్లిం ప్రాతినిధ్యంగా తన జడ్జిపదవి పరిగణించబడుతుందని, హైదరాబాదుకు దక్షిణంగా ముస్లింలు లేరనేది అక్కడివారి అభిప్రాయమని, కాని తాను నెల్లూరువాడినేనంగతి స్పష్టంగా చెప్పానని శ్రీ అన్సారీ అన్నారు. తన వున్నతి నెల్లూరు వున్నతి అని శ్రీ అన్సారీ నమ్రంగా చెప్పారు.

డాక్టరు మోహనరావు వందన సమర్పణ చేశారు.

శ్రీ అన్సారీలో అహము, అడంబరము కొత్తగా చోటుచేసుకున్నట్లులేదు. ఆ సిగరెట్ అట్లనేవున్నది. ఆ పాత అన్సారీగారుగానే మిత్రులకు తోచారు.

దయానందస్వామి గీతోపన్యాసాలు

నెల్లూరుకు ఈ మధ్యన స్వాములవార్ల రాకడ జాస్తిగానేవున్నది. ప్రజలలో నీతి బాహ్యత పెరుగుతున్నది. తిన్నెన్ని వ్యసనాలు ఎక్కువైపోతున్నవి. ఇటువంటి సమయంలో అధ్యాత్మిక చింతన మంచిదేగదా!

ఆ స్వాములు నిన్న 25 తేది నుండి స్వామి దయానందజీ గీతోపన్యాసాలు టౌన్‌హాలులో ప్రారంభమయ్యాయి. 8 తేది దాక రోజూ సాయంత్రం 6½ నుండి 8 దాకా, ఉదయం 8 గం. నుండి 9½ దాకా పరంపరగా అధ్యాత్మికోపన్యాసాలు కొనసాగుతాయట. ఈ దయానందస్వామివారు పూర్వాశ్రమంలో శ్రీ నటరాజన్. ఇప్పుడు చిన్మయమిషన్‌లో వుంటున్నారు.

నిన్న ప్రారంభోపన్యాసం మాత్రం విన్నాము. ఇంప్రెసివ్‌గానేవుంది. గీతను ఆధునికంగా అన్వయిస్తూ నూతనమైన పంథాలో చెప్పారు. ముందుముందుకూడా ఆకర్షణీయంగావుండబోయేటట్లున్నవి. ఈవుపన్యాసాలను ఏర్పాటుచేసిన 'రామకృష్ణదాసాశ్రమ సత్సంగ్‌సెంటర్' వారితోపాటు అమెరికానుండి వొక యువకుడు కాషాయగుడ్డలు ధరించినవ్వి సభ్యులలో కూర్చొని శ్రద్ధగా వినడం చాలామంది స్థానికులు వింతగా చూస్తుండినారు – అధ్యాత్మికం అనేది వొక్క భారతీయుల సొత్తే అయినట్లు భావించడం యికమీదట పొరపాటే కావచ్చు.

గిరిజనులలోకి చొచ్చుకపోయిన స్టేట్‌బ్యాంకి సేవలు

మొత్తానికి నెల్లూరు స్టేట్‌బ్యాంకిశాఖలు రెండూ చిన్నపెద్ద రైతులకేకాదు, సంఘంలో అట్టడుగునవున్న యానాదులు, ఎరుకలవంటి నిరుపేద వర్గాలకుకూడా అనుపమానమైన సేవ చేస్తున్నవి.

శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారి అనమాన కృషితో; శంకరన్-చంద్రమౌళిగారల వుత్సాహపూరితమైన సహాయంతో వెలసి కళకళలాడుతున్న గాంధీనగర్ కాలనీ, చంద్రమౌళినగర్ కాలనీ, బెజవాడ చంద్రశేఖరరెడ్డినగర్ కాలనీలలోని అన్ని వృత్తులవారు స్టేట్‌బ్యాంకి సహాయానికి పాత్రులైనారు. అంతేకాదు సిద్దీపురం కాలనీలోని వ్యవసాయదార్లయిన గిరిజనులు కూడా ఋణసహాయం పొందారు. బర్రెలు, బాతులు, కట్టుమిషన్లు, చావలవలలు, చావలనేత, ఉప్పు చిల్లరసామాను వ్యాపారులు, నవరాలతయారీ, కరివేపాకు అమ్మకం–వగైరా అన్నిరకాల వృత్తులకు చెందిన 207 మంది యానాది, ఎరుకల కులాలవారికి మొత్తం రూ 18,160 లు ఋణాలివ్వబడినాయి.

ఈ సందర్భంలో 19 తేది సాయంత్రం గాంధీనగర్ కాలనీలో సభ జరిగింది ఆ గిరిజనుల వుత్సాహం, ఆ కాలనీ వాతావరణం చూచి తీరవలసినట్లుండినాయి. వెనుకబడినతాతుల సంక్షేమశాఖ జోనల్ డైరెక్టరు శ్రీ కె. రామానుజం, ప్రస్తుతం గిరిజనుల సేవలో విశాఖపట్టణంలోవున్న మాజీ డి. ఆర్. ఓ. శ్రీ బి. చంద్రమౌళి వక్తలుగా పాల్గొన్నారు.

స్టేట్ బ్యాంకి ఐవర్జా బ్యాంచి ఏజంటు శ్రీ కె. బి. రామన్ స్టేట్‌బ్యాంకి, సంఘంలో అట్టడుగునవున్న మనిషికి ఏ విధంగా సహాయంచేయ సమర్థించి వివరించారు. శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారి సేవాదీక్షను శ్లాఘించారు. ఇది గిరిజనుల చరిత్రలో స్టేట్‌బ్యాంకి చేస్తున్న పెద్దప్రయోగమని, తీసుకున్న ఋణాలు సక్రమంగా చెల్లించి ఈ ప్రయోగాన్ని విజయవంతం చేయడమే బాకీదారులు ఈ సహాయం తక్కిన గిరిజనులందరికీ చేసే అవకాశం కల్పించవలసిందిగా విజ్ఞప్తిచేశారు. శ్రీ చంద్రమౌళి వుత్సాహం, వుత్తేజకరమైన ఆయన వుపన్యాసం సభలో వుత్సాహాన్ని కల్గించాయి. ఆయన కాలనీవాసుల్లో ఒకరుగా మెలిగారు. శ్రీ రామానుజం అప్పలచెల్లింపులో వెనుకబడవద్దని హెచ్చరించారు. స్టేట్‌బ్యాంకి మరో బ్రాంచి ఏజంటు శ్రీ విశ్వనాథన్ వర్కీ రాని తెలుగులో చక్కగా ఉపన్యాసంగంచేశారు. జిల్లా గిరిజన సంక్షేమాధికారి శ్రీ పాపారావు కష్టపడి పనిచేసేది అలవాటు చేసుకోవలసిందిగా యానాదులకు హితవు చెప్పారు.

దేవరపల్లి వర్ధంతి

పండితుడు, చారిత్రక విమర్శకుడు స్వర్గీయ దేవరపల్లి వెంకటకృష్ణారెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంలో, జనవరి 8 తేది ఉలవపాడులో వారిపేరుతో గ్రంథాలయం ప్రారంభించబడుతుందని, సభ సన్మానం జరుగుతుందని; దీపాల, మోపర్ల, మరుపూరు కోదండరామరెడ్డిగారలు వుపన్యసిస్తారని తెల్పుతూ, అందరినీ ఆహ్వానిస్తున్నారు శ్రీ కోటు వెంకటసుబ్బారెడ్డి.

గూడూరు న్యాయవాది మృతి

గూడూరు న్యాయవాది, న్యాయవాద సంఘం అధ్యక్షుడు శ్రీ సి. రామారావు కంఠవాయువుకు గురైరి. మద్రాసు జనరల్‌హాస్పిటల్‌లో 18 తేది హఠాత్తుగా మృత్యువాతబడినాడు. భార్య 7 గురు బిడ్డలు వున్నారు.

కోర్టు తీర్పులు

అడ్వకేట్ టి. వెంకటరత్నం భార్య, దొడ్ల కౌసల్యమ్మ స్త్రీల కళాశాల డిమాన్‌స్ట్రేటర్ శేషారత్నం హత్యకేసుకు సంబంధించి రేపు 30 తేదిలోగా ఫైనల్ ఛార్జి షీటు పెట్టేందుకు గడువు నిర్ణయించబడిందట.

• • •

స్పెషల్ ఎ. సి. బి. వో. నెల్లూరు సంతపేట యింట్లో జరిగిన హత్యకు సంబంధించి ఆయనభార్య గ్రంధి సత్యవతిపై ఫైనల్ ఛార్జిషీటు దాఖలుచేయబడింది. 29 తేది డాక్యుమెంట్ల పరిశీలనట.

మిలిటరీ హత్య: యావజ్జీవ ఖైదు

కర్నూలు జిల్లా చిన్న ఓబనపల్లె వాసి, పొదిలి తాలూకా పాములపాడులో వున్నమ్మను వివాహమాడిన బోగం అవులయ్య గత సెప్టెంబరు 18 తేదిన తనఅత్త రామక్కను, భార్య వున్నమ్మను హత్య చేశాడనేది ముద్దాయి అవులయ్యపై మోపబడిన నేరం.

ముద్దాయి మిలిటరీకిపోయి వుండినందున, అతడిభార్య వున్నమ్మ అవినీతికి పాల్పడినట్లూ, మిలిటరీనుండి వచ్చిన ముద్దాయి, తనభార్యతో ఇదివరకటి మమేకం లేనందున రహస్యంగా వొకనాడు తనఅత్త తనభార్యకు మరొకడితో అక్రమ సంబంధం చేసినట్టుచూచి ముద్దాయి ఈ హత్యాకాండలకు దిగినట్లు ప్రాసిక్యూషన్ కథనం. నెల్లూరు జిల్లాజడ్జి శ్రీ కె. వెంకటరంగయ్యగారు యీ కేసు విచారించి అవులయ్యకు యావజ్జీవ కారాగారశిక్ష విధిస్తూ 23 తేది తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ పక్షంగా శ్రీ కొండా రామచంద్రారెడ్డి, ముద్దాయిపరంగా శ్రీ బి. అంకిరెడ్డి వాదించారు.

గిరిజనులకు మంచి వృత్తి అవకాశాలు

పూర్వం నెల్లూరు డి. ఆర్. ఓ.గా వుండి, ప్రస్తుతం గిరిజన కో-ఆపరేటివ్ కార్పొరేషన్ జనరల్ మేనేజరుగా పనిచేస్తున్న శ్రీ బి. చంద్రమౌళి మొన్న నెల్లూరులో మాట్లాడుతూ యానాదివగైరా యువకులకు మంచి వృత్తి అవకాశాలను సూచించారు-

పోలీస్: పయోవృద్ధులు, క్వారి పీకేవాళ్ళు, పికిటల్ పిల్‌వెన్-ఈ అన్ని పనివాయింపులతో గిరిజనులను పోలీసులుగా తీసుకొని; అన్నం పెట్టి చదువుచెప్పిస్తారు. పోదలచుకున్నవారు కలెక్టర్యాండు చంద్రమౌళిగారిపేర దరఖాస్తులు పంపుకోవచ్చు.

డ్రైవర్లు: విశాఖజిల్లా చోడవరంలోవున్న డ్రైవింగ్ స్కూలులో చేరి, డ్రైవింగ్ నేర్చుకొని, లైసెన్సు సంపాదించుకోగలిగితే, ఫిట్టర్ ఉద్యోగాలకూడా ప్రత్యేకత ఉంటుంది. పోలీస్ వంటిశాఖలలో డ్రైవర్లకు మంచి ఉద్యోగావకాశాలున్నాయి. దీనికికూడా చంద్రమౌళిగారిపేరనే దరఖాస్తులు పంపుకోవచ్చు.

మాంసం తగాదా హత్య: 5 ఏళ్ల శిక్ష

చిన్న విషయాలకూడా హత్యలకు దారితీయగలవంటే విచిత్రంగానే వుంటుంది. ఈకేసులో ముద్దయి నోరులేనిమూగవాడు వులుగు సరసయ్య కసాయివాడు (దర్శి తాలూకా తాళ్లూరు). తనకు ముందుగా మాంసం ఇవ్వలేదని వివాదం, తనను మూగవాడని ఎగతాళిచేస్తూ ఏడిపిస్తున్నాడనే కారణంగా సరసయ్య తన కసాయి కత్తితో వుక్రోషంతో వులగ పెద్దయ్యను పొడిచి చంపాడనేది ప్రాసిక్యూషన్ మోపిననేరం. ఈ కేసును విచారించిన అడిషనల్ డిస్ట్రిక్టు జడ్జి శ్రీ ఎం.వి. ఆర్. శాస్త్రి సరసయ్యకు 5 సంవత్సరాల కఠినశిక్ష విధిస్తూ ఈరోజు తీర్పుచెప్పారు. ప్రాసిక్యూషన్ పక్షంగా సి. రామకృష్ణ, ముద్దాయిపరంగా ప్రభుత్వ నియమిత న్యాయవాది పి. పురుషోత్తం వాదించారు.

ఎల్.ఎం.బి. అధ్యక్షుడుగా హరిశ్చంద్రారెడ్డి

నెల్లూరు భూమి తనఖా బ్యాంకు అధ్యక్షుడుగా శ్రీ నాగారెడ్డి హరిశ్చంద్రారెడ్డి, ఉపాధ్యక్షుడుగా శ్రీ కుందా పట్టాభిరామరెడ్డి, ట్రెజరర్‌గా శ్రీ దువ్వూరు వీరరాఘవరెడ్డి; డైరెక్టర్లుగా శ్రీయుతులు దువ్వూరు బలరామరెడ్డి, వల్లా రామసుబ్బారెడ్డి, చిత్తూరు వెంకటశేషారెడ్డి, ఎన్. సుబ్బుసింగ్, వల్లూరు దశరథరామయ్య, పాతదశరథరామమూర్తి ఏకగ్రీవంగా ఎన్నుకోబడినారు.

వియత్‌నామ్ వీరులు

వియత్‌కాంగ్ వీరులకు నెల్లూరు కామ్రేడ్లు కూడా స్వాగతంపలికారు. అనంతరామయ్యగారి కాంతిసంఘం ఆధ్వర్యాన స్వాగత – సన్మానం ఏర్పాటు చేశారు. రెడ్లు, రైట్లు, విప్లవ వర్గీయుల కార్యకర్తలు విడివిడిగావూరేగింపులుచేసి గంగా–యమున–సరస్వతి త్రివేణి సంగమంలాగా టౌన్‌హాల్లో కలిసి సభావేదికవద్దకు వచ్చారు. ఎంత పెద్ద వీరులా అనుకుంటే మనవాళ్లకంటే బక్కపలచగానేవున్నారు, మనవాళ్ళు వీరావేశపు అడుపుల్లో వాళ్ళం వెయ్యావంతోకూడా లేవుమరి.

—కొరవ 7 వ పేజీలో

ఆంధ్ర కాంగ్రెస్

(మొదటిపేజీ తరువాయి)

నంమా కిందా వ్యతిరేక. తమకు ప్రత్యేక కాంగ్రెస్ నంమా వద్దటూ తెలంగాణా నమ్యులచేత ముఖ్యంత్రిత్వం నంకటాలు పెట్టింది దిల్లీకి దంపారుకూడా. అటువంటప్పుడు ఇందిరాగాంధీకి రెండే మార్గాలున్నాయి– బ్రహ్మానందరెడ్డిని వదలుకొని వ్యక్తిక కాంగ్రెస్ నంమాత్రైనా నెమ్మదిదాల్చిశేక తెలంగాణా వారికి పిల్లైనా నంతాయిషి ఇవ్వకొని, వారి కో క్కను తిరన్కరించాలి నంజీవయ్యగారి అధ్యక్షత నియమించి బ్రహ్మానందరెడ్డిని అనంతప్తిపరచటకు సాహసించలేకపోయిన వ్యధాని, ఈ విషయంలో అయిన వ్యతిరేకతను కొనితెమ్మకుంటూ పని అతిచలేము అని ధంగా ఆశించడం అవివేకమే అవుతుంది.

ఈ మాత్రం రాజకీయ పరిజ్ఞానం, అనుభవం తెలంగాణా నాయకులకు లేదా అంటే అదేమీకాదు. వారు తీసుకోవలసిన ఇందిరాగాంధీ కాంగ్రెస్‌ను నమ్ముకొని వున్నారో స్పష్టంగా చెప్పలేమం. ఏమాత్రం తిరస్కృతులై తర్వాత వేరొక నిర్ణయానికి రావడం వారి వుద్దేశ్యమేమో తెలియదు ఏమైతేనేమి ఈ పరిస్థితి సిండికేట్ నాయకులకు, ముఖ్యంగా సీలం నంజీవరెడ్డిగారికి మంది అవకాశాన్ని కల్పించింది. దాన్ని అలస్యం లేకుండా వుపయోగించుకున్నారు; తెలంగాణా కాంగ్రెస్ నాయకుల్లో మంది చీలికనే తెచ్చారు. తెలంగాణా తాత్కాలిక నంమాకి రాజామేశ్వరరావుగారిని నియమించడం ద్వారా సిండికేట్ తెలంగాణాలో గట్టిగానే కలాన్నిందని రాజకీయ జ్ఞులు వూహిస్తున్నారు, బొంబాయి కాంగ్రెస్ తెలంగాణా కాంగ్రెస్ వివయం తాడో పేడో తేల్చుకోమని నంజీవరెడ్డిగారు రాజధానిలో మకాం వేసినప్పుడు, తెలంగాణాలో పెద్ద మార్పు రావచ్చునని వూహించవచ్చు తున్నది. ప్రత్యేకకాంగ్రెస్ మంత్రత్యేక రాష్ట్రానికి దారితీసే ప్రమాదమున్నా, ప్రస్తుతానికి సిండికేట్ రాజకీయ పల్టా పూర్తిగా గడబిపోతుందని పెక్కుమంది అభిప్రాయపడుతున్నారు.

ఇక ఆంధ్ర ప్రాంతంవుంది ఇక్కడ ప్రస్తుతానికి పెద్ద చీలికలేదు. దాదాపు అందరూ బ్రహ్మానందరెడ్డిగారిని అనుసరించే వున్నారు. కాని ఈ పరిస్థితి ఇట్లనే కొనసాగుతుందనే నమ్మకం కలగడం లేదు. ఎందుకంటే ముఖ్యమంత్రిని అనుసరించిన్నవారందరూ అయన పట్ల వున్న అభిమానంతో వున్నవారుకాదు. రాజకీయ వ్యయోజనాలకోసం, ఇతర అనేక కారణాలతో కలసి వున్నవారు మాత్రమే. అందువల్ల ఈ కలయిక శాశ్వతమైనది కాదని పరిశీలకుల అభిప్రాయం. సీలం నంజీవరెడ్డిగారు వ్యతిరిల్లాలో తిరిగి, తెగిపోయిన నంబంధాలను వునరుద్ధరించుకొని, హైదరాబాదులో పీఠంవేసినవుడు, వరిస్థితిలో మార్పురాకతప్పదని అంటున్నారు. నంజీవరెడ్డిగారి శక్తి సామర్థ్యాల మీద చాలమందిలో గట్టినమ్మకం వుంది. అటువంటి నంజీవరెడ్డిగారు హైదరాబాదులో తనను కలసుకున్న ముఖ్యులనెవరినీ వెంటనే బ్రహ్మానందరెడ్డిగారితో తెగతెంపులు చేసుకొని రమ్మని నిర్బంధం చేయలేదు; పైగా తొందర పడవద్దనే హెచ్చరికకూడా చేశారని తెలుస్తున్నది. ఇందులో ఇద్దరు మంత్రులున్నారు కూడా అంటున్నారు.

ఇక కాననతలో కాంగ్రెస్ వ్యతిరిక్షం పీర్చుతున్నది. దీనికి ఎవరు నాయకులవుతారో, ఇందులో ఎంతమంది చేరతారో తెలియదు. పీమైనా వ్యాపాన వ్యతిరేకమ్యే బలం దీనికి వుండడం నిజం దేవా మంటున్నారు.

ఈ విధంగా మూడు రంగాలమంది ముఖ్యమంత్రి ముట్టడి జరుగుతుంది. ఈ ముట్టడివల్ల బ్రహ్మానందరెడ్డి ప్రాబల్యానికి కలిగేనష్టం వస్తుకానికిందేమీలేదు. కాని భవిష్యత్తులో ఇదేవరిస్థితి వుండకపోవచ్చు. వరిణామాలు తీవ్రరూపం దాల్చవచ్చు.

–మా. రా. వ.

వంగల్లు మరణం

(మొదటిపేజీ తరువాయి)

వుండదని వునరుద్ఘాటించుకోవడం జరిగింది. ఏమాత్రం కోదండరామరెడ్డిగారి రాజకీయ జీవితంలో ఇది కార్యకలాపం ఇదినానే వుంటుంది. కోదండరామరెడ్డి అత్యంత నర్దుబాటు స్వభావంగల వ్యక్తి. రాజకీయాలలో పగలు, పొదింపులు,పట్టింపులు అవకాశాలు తలపనివ్యక్తి.

సామ్యుడు, సరసుడు, అనుభవజ్ఞుడు, దేశభక్తుడైన ఒక గొప్పవ్యక్తిని నెల్లూరు మండలం కోల్పోయింది. కోదండరామరెడ్డిగారి మరణం జిల్లాకుతీరనిలోటు. కారి వివాద వుత్సాహి, ధర్మశక్తి, ప్రమాదాలకు, అవ్యవధుర్గా ఇతడు గదర్శనం కావం తెలియజేస్తున్నాము.

కోదండరామరెడ్డిగారి మృతికి సంతాప సూచకంగా 28 తేదీ జి. న. కార్యాలయం, వి. ఆర్. కాలేజి – హైస్కూల్స్, థూమి కనబాట్యాంకు మూయబడినది.

జీవనాధి

(2 వ పేజీ తరువాయి)

యిస్తున్నట్లు తెలుస్తున్నది. ఇట్లా అయితే జిల్లా కరువు చెల్లింపుల గతి ఏం కాను? కరువువనులకు శీఘ్రప్రభుత్వం ఇచ్చిన గ్రాంటును కరువుపిల్లలు చెల్లించకుండా రాష్ట్రప్రభుత్వం మరొకపనికి వెచ్చించడం న్యాయమేనా? పిగ్గాంటునుండైనా తక్షణం నెల్లూరు జిల్లాలోని కరువుపిల్లలు చెల్లి కడం మిక్కిలి అవసరం.

–నల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డి,
(గోటనమిత అధ్యక్షులు)

నెల్లూరు ముచ్చట్లు

(6 వ పేజీ తరువాయి)

దొంగనోట్లు మోసం– కారు స్వాధీనం

ఐదురూపాయలను పోలిన కాగితాలతో మోసాలు ముమ్మరంగా సాగుతూనే వున్నట్లున్నాయి ఇదివరకు ఎంతోమంది మోసపోయారు, ఎంతోమంది వట్టు బడినారు. కాని ఆ మోసాలు ఆగలేదు. అవలలో పడేవారు తగ్గలేదు. ఇదొక లాభదాయకమైన వ్యాపారంగా వున్నట్లుంది. నిర్భయంగా, విచ్చలవిడిగా జరుగుతున్నది. ఇది పెద్ద నేరమనే వుద్దేశ్యంకాని, పట్టుబడతామనే భయంకాని ఈ మోసం చేసేవారిలో వున్న ట్లేదనిపడదు. దొరల్లాగా దర్జాగా తిరుగుతున్నారు. మోసపోయినవారు ముందుకొచ్చి చెప్తేకదా; ఈ కేసులు కోర్టులలో నిలుస్తాయని, అందువల్ల మోసపోయినవారు ధైర్యంగావచ్చి రిపోర్టు చేయవలసిందని ఎస్. పి. విజయరామారావు ఇదివరలో ఒకసారి చెప్పారు. పీమైనా కాటుకా మార్కెట్‌కంటే ఈ మోసవృత్తి విశ్వంవించి వున్నదా అనిపిస్తుంది. ఈ విషయంలో పోలీస్ మరింత తీవ్రంగా, గట్టిగా, గడునుగా వ్యవహరించవలసి వుంటుంది. అట్టనే మోసపోయిన దురాశాపరులు కరువుసిగ్గు అనుకోకుండా ముందుకొచ్చి సాక్ష్యమిచ్చి పోలీస్‌తో సహకరించవలసి వుంటుంది. లేకుంటే అనంఖ్యాకులైన వ్యాపారులు దోపిడికి గురియై దివాలా తీసిపోతారు.

మొన్న 20 తేదీ ఆర్. టి. ఓ. గారు వెంకటాచలవద్దవుండి వచ్చే పోయే బస్సులను ఆపి చెక్ చేస్తుండివారట. నెల్లూరునుండి పోతుండిన ఏ. పి. ఎక్స్. 376 బస్సు అది చూచి గవున నర్వోత్తిక్తోడ్డున నడిపించట. ఇది గమనించిన ఆర్. టి. ఓ గారు వెంటబడ్డారట. కొవల్ క్రాసింగ్ గేట్లువేసివుండిన కారణంగా, బస్సు దాటిపోకేక, దాన్ని అక్కడే నిలిపేసి, అందులోనుండి వారు దిగిపోయారట. అనుమానంతో కారును వెంబడించడం పొలీస్టేషనుకు తీసుకొని వచ్చి. పరిశీలించగా, అందులోని ఒక సూట్‌కేసులో ఐదురూపాయలను పోలిన కాగితాల కట్టలు వుండినవట. కారును, కట్టలను పోలీస్ స్వాధీనంచేసుకుని, దర్యాప్తు జరుపుతున్నట్లు తెలుస్తున్నది. కారు ఎవరిదో తేలిందట్లేదని, అందులో వుండినవారెవరూ ఇంకా ఆచూకీ దొరకనట్లుకేదు.

ఐదురూపాయలను పోలిన కాగితంవిషయం ఇంగ్లీషు ప్రజాకు అర్థమైంది. 'మనోహర్ మురళ కార్యాలయ' అని, 'మెస్తోవుళ్' అనే మాటలు మాత్రం ఇంగ్లీషులో వున్నవి. ఇక హిందీలో 'ఆయుర్వేదిక్ దవాఖానా ద్వారా నిర్మిక కరణం విక్కట్ ఫ్యాక్టరీ అలిగఢ్' అని వున్నది. ఈ కాగితం దూరంనుండి చూడడానికి ఐదురూపాయలనోటువలెనే వుంది.

ఈ కారు నెల్లూరిదేనని, సాధారణంగా ఈ వ్యాపారంలో సమగ్నమయ్యేదేనని వదంతి. ఇందులో వున్నవారిలో ఇదివరకు బ్రహ్మానందరెడ్డి విడుదలైనవారు వుండినారని మరొక వదంతి. దీనికి ధృవీకరణలభ్యం కావడంలేదు.

5 వేల చోరీ

మొన్న 22 తేదీ రాత్రి 12 గంటల సమయంలో నెల్లూరు స్టోవావున్‌పేట వనస్పతి వ్యాపారి అమరా శ్రీరాములుగారు నర్కార్ ఎక్స్‌ప్రెస్‌లో విజయవాడకు వ్యాపారనిమిత్తం వెళ్ళేందుకుగాను రూ. 5001 లు నందిగో పెట్టుకొని, బ్యాగ్‌సైకిల్ బేతంచెట్టు ఇనుని రైల్వేస్టేషనుకు వస్తుండగా కొంత మంది దుండగులు సైకిళ్లమీదవచ్చి సారె పిడిలో అడ్డగించి డబ్బునంటి బ్యాగ్‌సైకిల్ రేడియో లాక్కొనిపోయారు. ఆ చీకట్లో వొక్కర్నిమాత్రం గుర్తుపెట్టుకో గలిగారట శ్రీరాములుగారు.

పోలీస్ అ దుండగుల ముఠా వీడు మందిసి అరెస్టుచేసి వూర్తిమొత్తాన్ని బ్యాగ్‌సైకిల్ రేడియోని స్వాధీనపరుచుకొని అడిషనల్ జ్యూడిషయల్ ఫస్టు క్లాసు మేజిస్ట్రేటుకోర్టులో శరోజు హాజరుపర్చారు.

దుండగులు ఎడుగురూ 20 ఏళ్ళలోవు నూనూగు మీసాల యువకులే– మగాళ్ల పెంచలయ్య, గోగిశెట్టి బాబూరావు, కొండారెడ్డి చెంచురామరెడ్డి, మద్దిశెట్టి హనుమత్రయ్య, మునుమారు సుందరకాటారావు, జంగాల తిరువతిరావు, వద్దిశెట్టి శ్రీనివాసులు. ఇందులో కొకయువకుడు అజ్ఞాతంలోనే వుండి కేసు వాదనీ, శ్రీ రాములవెళ్ళే విషయం ముందుగా తెలుసుకుని తన ముఠావారితోకూడి యీ వరి కేసుకొట్టుతెచ్చినట్లున్నది. ఇందులో గమనార్హమైనవిషయం వీరిలో ఒకరు బి.ఆర్. కాలేజి విద్యార్థి మరియొకరు మాజీ విద్యార్థులు.

ఈ పైరు ఎవరిది?

మనబోలు మండలంలో ట్యాంకరోడ్డు మీద 900–20 పైరు రిమ్మలోటి వద్ద వుండగా, నెల్లూరు కె. వి. ఆర్. వారు భద్రపరచివున్నారు. ఎవరిదో రుజువు వరచి తీసుకపోవచ్చునని శ్రీ వెంకురెడ్డి తెలియజేస్తున్నారు.

ఎన్. జి. ఓ. లు

రాష్ట్ర ఎన్. జి. ఓ. సంఘాధ్యక్షులు శ్రీ ఎ. శ్రీరాములు నెల్లూరు వచ్చిన సందర్భంగా మొన్న 21 తేదీ రాత్రివాళ్లో నగరిగింది. జిల్లా ఎన్. జి. ఓ. సంఘ అధ్యక్షులు శ్రీ కె. శ్రీహరి అధ్యక్షత వహించారు. పేరిజిన్ అవకతవకలగూర్చి శ్రీరాములుగారు సవిశదంగా వివరించారు. ఆరోజు వుదయం నెల్లూరు టవున్ యూనిట్ కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవంగానే జరిగినట్లున్నది. రాయలసీమ గ్యాప్యతోపాటు సిమ్లా కార్యవర్గం నుండి శ్రీరాములుగారు ఎస్. ఎస్. సి. పోలీసియోషన్స్‌కారనే వదంతి వారని విపరీతం. అయిన ఖాళీ అధ్యక్షస్థానమే అది.

సర్వే ఎంప్లాయీస్ సంఘం

జిల్లా సర్వే-ల్యాండ్‌రికార్డు ఎంప్లాయీస్ సంఘాధ్యక్షులుగా శ్రీ వి. సూర్యనారాయణ ఎన్నుకోబడినారు కాని, నంఘ అధ్యక్షులు శ్రీ వి. కోదండరామయ్యగారు పొల్గొన్న ఈ సమావేశంలో, ఈ పద్ధతులు సమంజసంకాదని నిరసన వ్యక్తంచేసి, నెల్లూరులో ఈ ఎంప్లాయీస్ హోంఒకటి నిర్మించాలని తీర్మానించుకున్నారు.

నెల్లూరు బజారు

మొలగొలకులు పుట్టి 18	640-00
వి. బి	470-00
దొంగనంట్లు	530-00
బి. ఆర్. 8	490-00
నల్లబు	645-00
కొత్తలు	600-00
కాకులు	580-00
పచ్చకొకలు తూము	44-00
మిరపకాయలు 10 కె. జి.	75-00
వేరుశనగకాయ 10 కె. జి.	12-50

GRAMS: NELCOSPIN PHONE: 588

The Nellore Cooperative Spinning Mills Limited,

Opp. Industrial Estate, NELLORE-3 (A. P).

SHORT TENDER NOTICE

No. 971/69B. Dated 26—12—69.

(1) Separate sealed tenders in the prescribed form are invited from the registered contractors of P. W. D. (Roads and Buildings Branch) for each of the following works by the Managing Director, The Nellore Co-operative Spinning Mills Ltd, at his office opp. Industrial Estate, Nellore-3. upto 3-30 p. m. on 9—1—70. Tenders will be opened by the undersigned on the same day at 4-00 p. m. Tenderers or their accredited representatives will be permitted to attend.

(1) Contract Form Piece work agreement: K. 2.

(2) Last date for receipt of applications for the tender schedules along with the cost of tender documents 5—1—1970.

(3) Date of selling tender documents: 7—1—1970 (10 a. m.) to 8—1—70 (5 p. m.).

NOTE: The tenderers shall enclose to their applications sufficient proof of having registered their names in P. W. D. (R & B Branch).

(2) List of Works:

S. No:	Name of work	Amount of earnest money deposit	Cost of Tender documents including S. T. Per set	Period of contract for completion
		Rs.	Rs. np.	
1)	Flooring to the spinning Mills buildings in ground floor, Soling 6", Cement Concrete 5" and Granolithic flooring 1½"	1,675	10—30	4 Months
2)	Laying (Mosaic) flooring with terrazo tiles (grey colour) over cement concrete(1:3:6)prop. for base concrete.	295	10—30	3 Months
3)	Painting works to the Spinning Mills buildings (Administrative Block only)	30	10—30	3 Months

Tender documents will not be sent by post.

3) Tender documents with plans and specifications can be had from the Office of the undersigned on any working day as mentioned above on payment of cash.

4) Separate tenders for each work will be received. Every tender shall be accompanied with a challan towards earnest money deposit remitted into the State Bank of India, Nellore, into the Currrent Account of the "NELLORE COOPERATIVE SPINNING MILLS Ltd., NELLORE."

5) The Managing Director reserves the power for the issue of one or more tender schedules to each of the tendering tenderers and for rejecting any or all tenders without assigning any reasons.

—M. V. RAMANA RAO,
Managing Director-in-charge.

ఆరోగ్య సౌభాగ్యములకు
మహిళలు ఆధారపడునవి -
ఆరోగ్య అనారోగ్య పరిస్థితులలో
లోధ్ర
గర్భపోషణకు,
సుఖప్రసవమునకు
గర్భరక్షక
వేవిళ్లకు, మలబద్ధకమునకు
మాదీఫల రసాయనం
ప్రసవానంతరం బలమునకు
క్షీరవృద్ధికి
సౌభాగ్య శొంఠి
68 సంవత్సరములకు పైగా
ప్రసిద్ధికొంచిన ఔషధములు
కేసరి కుటీరం ప్రైవేట్ లి.,
మద్రాసు-14.
ఏజెంట్లు:
సీతారామ జనరల్‌స్టోర్స్ (ఏజన్సీస్)
విజయవాడ.

ఇందిరాగాంధి
పలికింది
కొత్త కాంగ్రెసుకు మూలాధారం ఇందిరాగాంధి భావాలు. వాటిని ఇందులో చక్కగా చిత్రించారు. అందరు చదువదగిన పుస్తకం ప్రతి వెల రూ. 0-50 పై. పది కాపీలకు పోస్టేజి ఉచితం. ఏజంట్లకు 25% కమీషను.
ప్రతులకు:
శ్రీ బి. వి. నరసింహం,
రామనగర్, నిడదవోలు,
పశ్చిమగోదావరి,
(ఆంధ్రప్రదేశ్)

జనార్దన ఆయుర్వేదనిలయంవారి
స్కిన్‌రబ్
శాండల్‌వుడ్
స్కిన్ ఆయింట్‌మెంట్
కురుపులు, పుండ్లు, గాయములు, పొడలు, దురదలు, ఎగ్జిమా మొ॥ చర్మవ్యాధుల పోగొట్టి చర్మమునకు మృదుత్వము కల్గును.
డిస్ట్రిబ్యూటర్సు:
అశ్వనీ నిలయం
(వర్మ పేపర్ ప్యారడైస్)
రాయజీవీధి — నెల్లూరు.
అన్ని జిల్లాలకు ఏజంట్లు కావలెను.

డోన్ మునసబ్ మే॥ కోర్టులో

E. P. 67 of 69. O. S. 55 of 68.
బైరెడ్డి పాపయ్య —డిక్రీహోల్డరు.
బెలకున్న చెన్నారెడ్డి, పురవ్ పెదచెన్నారెడ్డి — జె. డెట్టర్స్.

పై జె. డి. లాలాకు ఈ క్రింది భూమిని డిక్రీహోల్డరు 29-1-70 తేదీ పై కోర్టు ద్వారా బహిరంగముగా తన డిక్రీమొత్తం వసూలుకుగాను వేలం వేయించుచున్నాడు. వసూలుచేయువారందరు పాల్గొనవచ్చును.

పత్తికొండ తాలూకా, నద్దికెరగ్రామం పరమటి గ్రామపు పొలము సర్వే 881 నెంబర్లు యం 27-71 సెంట్లు. యిందులో అర్థము ఉత్తరార్థము యం 13-85½ సెంట్లు (5-60 హెక్టర్సు) కు చెక్కుబందీ:- [తూ] హరా గట్టుపట్టుభూమి [ప] గుళపాల్యం చిన్నహనుమంతుభూమి [ఉ] గజ్జల వసంతప్ప భూ. [ద] బైరెడ్డి ఆక్రోవ్వదప్ప వగయిరాల భూమి.

అందాజా కిమ్మతు 2000/- లు.

— టి. క్రిష్ణమూర్తిరావు, అడ్వకేటు.

In the Court of the District Munsiff of CHITTOOR

O.E.P. 221 of 68 S.C. 205 of 60
Dalavoi Govinda Reddy
—Decree holder.
K. Krishnappa Naidu
—J. Debtor

Take notice that the properties of the J. D. mentioned hereunder will be sold in court auction on 5—1—70. Bidders are intended to bid.

SCHEDULE

Chittoor Dt. Chittoor Taluk property at Edamalapati Gangannakandiga:

Patta No.		S. No.		Hec.
337	Dry	241/7	0—60	0—242
		242/3	0—06	0—024
		242/10	0—36	0—145
		243/3	0—11	0—044
336	,,	234/1	0—36	0—145
		235/2	0—28	0—113
		251/4	0—22	0—089

—T. S. Narasimhachariar,
Advocate for D. Hr.

In the court of the District Munsif of ALUR

O. S. 97 of 68 E. P. 40 of 69
H. Bojji Reddy —D. H.
Kannasri Ramalinga Reddy
—Judgement Debtor.

పై నెంబరుయందు నంబిపాదికిచెందిన షెడ్యూలునాబలా భూములను, కోర్టువారు 28-1-1970 తేది వుదయం 11 గంటల నుంచి వేలం వేయుదురు. కావలసినవారు వచ్చి సవాలుచేయవచ్చును.

షెడ్యూలు:- కర్నూలుజిల్లా, ఆలూరు తాలూకా, గజ్జిహళ్ళిగ్రామమ(Gajjchalli) నకు చెందిన భూములు వివరములు:

S. No. 309. 5-30 Ac. Taram: Rs. 5-95, Kind: Wet land Hectors: 2—144. D. H. Valuation: Rs. 2500, Amin's Valuation Rs. 11,000, Upset price: 2-11-1964 తేదిన గవర్నమెంటువారి అయకము రూ 500/- లకు ఇచ్చి సర్కార్ పనులు రు 2500/- లు.

—డి. వి. కాంతికుమార్, అడ్వకేటు.

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

E. P. No: 116 of 1969.

Venkatagiri D. M. C.
O. S. No. 46 of 1967.
కందాళ్ళ లక్ష్మణస్వామి —వాది-డిక్రీహోల్డరు.
(1) మాడపోలు మంగమ్మ (2) మాడపోలు శ్రీరాములు —ప్రతివాదులు-(జె. డెట్టర్సు)

యాలం ప్రకటన:-

ఈ నెంబరులో "బి" షెడ్యూలు దాఖలా ఆస్తులను ఈ కోర్టు 6-1-70 తేదీన బహిరంగమైన యాలము జరుగబడును.

"బి"—షెడ్యూలు:-

నెల్లూరు పురపాలసంఘం పేటలో 2-వ వార్డులో వాకట్లఅనుపనములు న. 5/447 రు యిల్లు — కాళీకత్రమునకు హద్దులు:- [తూ] కడపకు చెన్నకరావు గారి భార్య శ్రీమతి కమలు రామమ్మగారి యిల్లు [ద] వెంకటయ్య [ప] శ్రీ పొట్టాచలపతినరసయ్య భార్య శ్రీమతి శేషమ్మగారి యిల్లు [ఉ] రోడ్డు. ఈ హద్దులలోని పొడుగు 18 అంగుళములు కట్టుబడిగల పూరియిల్లు యిందుకు సంబంధించిన వెనుకవైపు కాళీస్థలం మరియు 5 అంకణములు. మున్సిపల్ అసెస్‌మెంటు రు 29-70 పైసలకు లోబడి వాదిధర రూ. 1000/- అమీనాధర రూ. 3000/- లు.

— కె. శేషుమాధవరావు, వాది అడ్వకేటు.

వారం...వారం...

(3 వ పేజీ తరువాయి)

ఇంతకూ ఇందిరా కాంగ్రెస్ 1970 తర్వాత ఏం చేయదలచింది? 1980 నాటికి అందరి జీవనప్రమాణాలు మెరుగయ్యే పథకం ప్రధానమంత్రిచేత లోగడ వివరించబడినప్పటికి, 1970 నుండీ అనేక కార్యకలాపాలు వ్యతిరేకంగా జరగవచ్చని వున్నవని ముఖ్యమంత్రి వర్తకం, ఆయన కాంగ్రెస్ అధ్యక్షుడుగా వేసిన కమిటీల పథకాలు, ప్రధానమంత్రి అంతరంగిక మంత్రిమండలిద్వారా వేసిన కమిటీల పథకాలు అన్నీ చూస్తూవుంటే, కన్నులపండువ. అలే ఇందిరాగాంధి ప్రకటన్ని మొరార్జీ వుండబట్టేట్టుగాలేదు. అప్పటిదంతా ఇందిరా కాంగ్రెస్‌వారి ఎన్నికల ప్రణాళిక అవుతుంది.

' ' '

ఈ ప్రణాళికలో మన వైరవ జరోదికి విజయం ప్రాప్తించింది. అయనకు తెలియకుండా, అయనతో నిమిత్తం లేకుండా, ఎంతోమంది మనదేశంలోనూ, ఇతరదేశాలలోనూ ఆయన (గోరా) కార్యక్రమాన్ని అంగీకరిస్తున్నారు. ఈ కార్యక్రమానికి అమలు ముఖ్యం.

అమలు జరగడానికి కేవలం సిరాడం జరిపినవారిపై పేపుదాలదు. వదవిలో ఒకవ్యక్తి వుంటే, వదవిలేని అదే అంతస్తు వ్యక్తి పార్టీలో- నచ్చలో ఆ వ్యక్తి వుండే పొతర్యాలుండవలెను. వదవిలో వున్నవారికి యెక్కువగాపాయల అలవెన్సులు ఎవరివిధంగాడు చేయకుండా నరిపడు. వదవిలోలేని సమర్థులకి, యోగ్యులకి, వదవిలోవుండి పొందగల వసతులు వుండవలెను. ఉభయులకు ఇరాడంబర జీవనం చలామణి కావలెను. అప్పుడు వైరవవిరోధం సాధ్యమవుతుంది.

వదవికి-అధికారమైన అదాయానికి, వైభవానికి అంత వుండకూడదు. వదవికి వున్నకష్టానికి, అధికారానికి, గౌరవానికి అంతే వుండవచ్చును. అదే సమయంలో వదవిలోలేని యోగ్యులను ఆదరించే విధానం అమలు జరగవలెను. అప్పుడు వైరవవిరోధానికి అందరు మొగ్గుతారు. లేకుంటే అది అరణ్యరోదనమై పోతుంది.

' ' '

ఇందిరా కాంగ్రెస్ ఎంతవరకు వచ్చిందంటే, ఈ కొత నరిగా వచ్చేయక సిండికేట్‌వారితో తయారయింది ఇందిరా గాంధీని పైకం చీచి మరొక నాయకత్వాన్ని చేబట్టక తప్పదం గుజరాత్ ఇందిరా కాంగ్రెస్ శాఖ నాయకుడన్నాడు. రాష్ట్రీకి దోరణి తరవేగంతో పోతున్నదా? లేక అవలికి దూరదానికి ఇదొక రకమైన తయారీయా? ఏదైనా కానీయండి, ఎవరి కాగ్రత్తలో వారుండడం మంచిది.

ఇక ఇందిరా కాంగ్రెస్ సంకల్పించిన కార్యక్రమాల విషయాన్ని గురించి వరకు తెలుసుకుందాం. తెలుసుకునేముందు ఒక్క విషయం చెప్పవలసివున్నది. ఈ రచన ప్రారంభంలో రాజాజీగారిని విన్నాం. అంతకుముందే డి. కె. లోహియా, నయనకు విన్నవాడైనా! స్వతంత్రంగా ఆలోచించగల శక్తి వనకు, చక్క ని సూచనలను అందివ్వగల ఉత్సాహం!

యునైటెడ్ స్టేట్ ఎవరిదైనా తప్పదు మొరార్జీపైతం అంగీకరించారు. కేవలం డి. ఎం. కె. స్వతంత్రపార్టీలవారు తప్ప మిగిలినవారంతా యునైటెడ్‌ఫ్రంట్ కావాలనుకున్నారు. అలే ఇది ఏ విధంగా వనిచేస్తే నచ్చుతుంది? ఈ విషయమై లోహియా ఒక మాట చెప్పివుండెను: 'time-bound program' - అనగా 'ఇంత సమయంలో ఈ యీ వనులు చేసామనే కార్యక్రమ విధానం.' అప్పుదందరు ఈ దోరణికే వస్తున్నారు.

ముఖ్యమంత్రి సరిగా ఆ మాటనే ఉవయోగించి ఇందిరా కాంగ్రెసుకు కార్యక్రమాన్ని రూపించారు: "మనది నమయానికి కట్టుబడిన కార్యక్రమం. లోగా ఎన్నో ఆటంకాలు జరిగినవి. పొరాలు నేర్చుకొని ముందుకు నడవకపోతే మనకు భవిష్యత్తులేదు. పట్టుదలతో కార్యక్రమాన్ని నెరవేర్చడమే మనం. ఇంటి సామానులు వగైరాలు."

నరైనసమయానికి ముఖ్యమంత్రి సూచించిన కార్యక్రమం ఇది: "పల్లెప్రాంతాలలో అందరికి వనులు దొరికే నిమిత్తం పిద్దిగా చేయవలసివున్నది. తమ కాళ్లపై నిలబడి పేదలు స్వతంత్రంగా వనులు చేసుకుని జీవించే మార్గం కావలెను. ఆ విధంగా వారి జీవనప్రమాణం వృద్ధికిరావలెను. పైస్థాయిలో ఆలోచనలు జరిగినా క్రింద స్థాయిలో అవి అమలు జరగవలెను" ఒక విధంగా ఇవి మొరార్జీ భావాలకి నమీవంగా వున్నది.

' ' '

బొరసాహిత్య పార్టీల కన్ని టికి ప్రజలందరికి ఒక సూచనచేశారు: "అనేక తరగతుల ప్రజలమధ్య సామరస్యాన్ని పెంపొందించ కాంతికై, దేశ పొరాబ్యాలకై వక్తికేసే వ్యతిరేక్యాన్ని స్థాపించండి. పేదరికం-బాధ, ధనవంతుల ప్రోత్సాహంతో, ప్రజలను కలగలుపుకొంటూ; విద్వేషం విశం కాలేదు; తమ గానమైన ప్రతిభలు వ్యతిరేక్యాన్ని మీరు స్థాపించరేదు; ఇదే ధనవంతులు కోరేది. ఇక మీరు పేదరైన వారు మీ అల్లే ధ్యాలు మరలిపొండి, అర్థంలేని కలహాలు మానండి, ఒకరికొకరు కావలసిన సంగతులు తెల్పుకొండి, నదను సామరస్యాన్ని పెంపొందించండి, కర్తవ్యంగా, కాయంతో వనిచేసినా వ్యతిరేక్యాన్ని అంతరించి నెలకొల్పండి."

బొరసాహిత్య స్వస్థం ఎన్నడు గమవుతుందో? ఎన్నటికైనా గానీయండి. మనధ్యేయం అదే.

ఇటీవల, సిరాడంబర విధానాలలో కూడా బొరసాహిత్య ఒక దృష్టాంతం ద్వారా మనకు మార్గదర్శకులైనారు. కాంతినికేతన (బాపట్ల స్థాపించినది) విశ్వవిద్యాలయంవారు ఈయనకు తాత్విక శిరోమణి అనే బిరుదుకు నమానమైన 'దేశికోత్తమ' అనే బిరుదును వన్నానించదానికి సిద్ధమైనారు. తనకు బిరుదు వద్దన్నారు. తనపై అంత ఆదరంగల విశ్వవిద్యాలయాధి కార్లకు వందనాలర్పించారు. కాను కగవంతుని పేరుకునేవారికు చెందివున్ననని, ఆ బిరుదమే తనకు మహాప్రసాదమని ఆయన తెలియజేశారు.

ఆశాదేవి అర్యనాయకం, వర్మశ్రీ అవ్వలోగా, ఇట్టే చేసింది. సాధారణ నర్వోదయ కార్యకర్త అనే బిరుదు తనకు చాలునన్నది.

మన ఈ దేశం మళ్ళీ ఎన్నాళ్ళకు, ఇటువంటివారి నడకలను అనుసరించి, దారిన వడుతుందో?

' ' '

రెండు కాంగ్రెసుల పోటాపోటీ సొనలు-పేదలకు పెద్దలకు వరవక వర్గాల పోరాటాలు మధ్యలో మహావీర త్యాగి ఒక సూచనచేశారు. త్యాగి కాకలదీరిన దేశభక్తుడు. ఉభయవక్షాల అదరాభిమానాలు ఉన్నాయి. ఆయనేమన్నాడంటే: "మీరు అర్పతాల మూలాన మా అనుచరులు వ్యతిరేక పోతున్నది. చాంటాడ వడిపోతున్నారు రెండు కాంగ్రెస్ మహానభలను కలిపి అనవరారా?"

త్యాగిగారం విఘటంలో అర్ధం ఒకే వలకు వల్కుతూ రెండు నంగ్ రెండు

కదా! కాని నవర్ అనేది వక్కడిని ఒక ఆవర్యూకాలకు కట్టుబడినవారైనా సంన్యను చిద్ది రెండుగా విరగబడిపోయారు. ఇది లోకువిధం.

ఇందుకు భిన్నంగా మనవారు వదరు కుదేలింటుకే మహాగుణ సంపన్నులా? కాదు.

ఈ చిలికలో ఎవరెవరి అభిమానాలు లేక దురభిమానాల ప్రకారం ఆయాభాగాలను కార్యకర్తలు, ప్రజలు బలవరస్తూ పోవలసిందే. గత్యంతరంలేదు.

అంతాగదిని దేశాన్ని ఎంత వరకు దెబ్బకొంటే నష్టులెట్లు మార్క్సిస్టు-కమ్యూనిస్టు వరిపాలనలందుకూడా కేరళ త్రిగుణదగోళం చేస్తున్నారు. ప్రజలకు రాజకీయాలలో విశ్వాసం పోయింది. రాజకీయ నేతలపై అనుమానం కలిగింది.

ఇటువంటి వరిస్థితిలో 'చీరు కాయిలు వదులు' అని ప్రజలకు నమ్మకం కలిగే దాకా, కలిసినా గొరవడదాలదు, చిచ్చు పోయినా అదరింఛరు.

సంచాంగం

అసితపక్షమ్

డిసెంబరు 24 తేది నుండి జనవరి 7 తేది వరకు పంచాంగ వివరాలు. ఈ పక్షమందు అహోరాత్ర సకల శుభకార్యాలు ధరలు అధికాధిక మూలవలు. చలి మందు మందగానే ఎంత యుండును. ఇకే పేమి చంచారు కూడా యుండును.

డిసెంబరు తిథులు

27 శని	దశమి	తె 5-37 గం.	
28 ఆది	ఏకాదశి	పూర్తి.	
29 సోమ	ఏకాదశి	ఉ 7-23 గం.	
30 మంగళ	షష్టి	ఉ 8-55 గం.	
31 బుధ	సప్తమి	ఉ 10-08 గం.	

జనవరి తిథులు

1 గురు	అష్టమి	ఉ 10-55 గం.
2 శుక్ర	నవమి	మ 11-01 గం.

డిసెంబరు 28 తేది రాత్రి 2-18వరకు మూలకార్తె యుండును.

—నిమ్మగడ్డ వేంకటేశ్వరరావు.

బాపట్ల డి॥ ము॥ కోర్టులో

O. S. No. 36 of 1954.

E. P. No. 361 of 1966.
కొర్రపాటి సీతారామయ్య Receiver in O. S. 35 of 32 on the File of the Sub Court, Bapatla ... —డిక్రీహోల్డరు.
సయ్యద్ బుడేసాహెబు వగైరాలు — జెడ్జిమెంటు డెట్టర్సు.

గుంటూరు డి॥ బాపట్ల సబ్ డి॥ యిలాకా, కొమ్మూరు గ్రామములోని జెడ్జిమెంటు డెట్టర్సు తాలూకు వేలము కావలసిన స్థిరాస్తి వివరము:-

(1) డి॥ నె 267/4 రు. యం 0-29 కు మెట్టకు హద్దులు:- [తూ] కంతేటి శాంతి వట్టాభూమి [ద] గుంటుపల్లి పేరుసాహేబ వట్టాభూమి [ప] గ్రామ్ పూ చెరువు [ఉ] సయ్యద్ వక్కుర్తి ఖాజా భూమి. ఈ మధ్య యం 0-29 సెంట్లు భూమి.

నర్కారుపాట రూ. 500/- లు

(2) డిటో గ్రామంలోని నివేశనస్థలం యిల్లుకు హద్దు :- [తూ] గార్ల పాడు రోడ్డు [ద] సయ్యద్ యిబ్రహింవాలా [ప] గ్రామ కంఠం భూమి [ఉ] డిటో. యీ హద్దుమధ్య యం 0-05 కు స్థలమున్ను, యిందులోని 4½ గదుల పెంకుటియిల్లు, కాళీస్థలము వగయిరా.

నర్కారుపాట రూ. 1500/- లు
వేలము వాయిదా 9-2-70 తేది.

—ఆ. గోపాలకృష్ణమూర్తి, అడ్వకేటు.

తెలుగువారి దౌర్భాగ్యం!

రాష్ట్రపతి బహుమతుల లిస్టులో తెలుగువారే ఎక్కువ–

కాని తెలుగుచిత్రాలకు గుర్తింపు లేదు!

1968 సంవత్సరంలోని ఉత్తమ చిత్రాలకు రాష్ట్రపతి బహుమతుల నిర్ణయం జరిగింది. ఈ సంవత్సరం చాలా అన్యాయం జరిగిందికూడా.

ఉత్తమచిత్రం – బంగారు పతకం–సత్యజిత్ రాయ్ దర్శకత్వం వహించిన బెంగాలీచిత్రానికి వచ్చింది.

ద్వితీయ బహుమతి:రజితపతకం–మలయాళచిత్రం 'తులాభారం' (తెలుగు 'మనుషులు మారాలి') చిత్రానికివచ్చింది.

ఉత్తమనటుడుగా అశోక్ కుమార్ ఎన్నికైనాడు. ఉత్తమనటిగా 'ఊర్వశి'బిరుదును తెలుగునటి శారద ('తులాభారం'లో నటనకు) పొందింది.

అలాగే తెలుగు పి. సుశీల తమిళంలో ఉత్తమ ప్లేబ్యాక్ గాయనిగా ఎన్నికైంది. తెలుగు 'పాపకోసం'లో నటించినపాప బేబీరాణి తమిళవెర్షన్ 'కుళందైక్కాగ'లో ఉత్తమ బేబీనటిగా ఎన్నికైంది.

తెలుగు 'పాపకోసం' లోని పాటనే తమిళంలోని 'కుళందైక్కాగ' లో కూడా రచించిన కన్నదాసన్ జాతీయ సమైక్యతకై రచించిన పాటకు బహుమతినొందారు.

తెలుగులో రాష్ట్రపతి బహుమతినొందిన చిత్రం ఎన్. ఎ. టి వారి 'వరకట్నం'. రీజినల్ కమిటీనుంచి కేంద్రసంఘానికి వరకట్నం, బాంధవ్యాలు, మూగజీవులు చిత్రాలు వెళ్లాయని, ఈ మూడింటిలో 'వరకట్నం' చిత్రాన్ని ఎన్నికచేశారని తెలిసింది. నాగేశ్వర్రావు నటించిన 'బందిపోటు దొంగలు' కూడా అవార్డుకు పంపబడిందిగాని, స్టేట్ లెవెల్‌లోనే దాన్ని త్రోసిపారేశారు.

ఇంతకీ– రాష్ట్రపతి బహుమతులు యివ్వటమనేది ఒక గుర్తింపు మాత్రమే. అయితే, ఉత్తమచిత్రాల నిర్మాతకు, దర్శకునికి కొంత నగదు బహుమతికూడా లేకపోలేదు. అంతమాత్రాన అవే ఉత్తమ చిత్రాలని వ్యక్తులు బాధపడ నవసరమూ లేదు.

అసలు– నా పాయింటేమిటంటే– తెలుగువారే రాష్ట్రపతి బహుమతుల లిస్టులో ఎక్కువగావున్నా, తెలుగు చిత్రాలకు నిర్మాతలకుమాత్రం ఆ గుర్తింపు రాలేదు.

తెలుగు శారదకు బహుమతి వచ్చింది; తెలుగు సుశీలకు బహుమతి వచ్చింది;

చిత్రజగత్

కొలను బ్రహ్మానందరావు

తెలుగు బేబీరాణికి బహుమతి వచ్చింది; తెలుగు 'పాపకోసం' ప్రాతిపదిక అయిన పాటకు బహుమతి వచ్చింది.

అయితే–యివేవీ తెలుగువారి గుర్తింపుకు మాత్రం కాదు.

తెలుగు తెరకు పనికిరాదని, ఫోటోజెనిక్ ఫేస్ కాదని త్రోసిపారేసిన తెలుగుతార శారదను మలయాళీలు ఆదరించి ప్రముఖ తారను చేశారు. అప్పుడుగాని తెలుగువారు గుర్తించలేదు. అంతకుముందు 'శ్రీమతి' చిత్రంలో శారద హీరోయిన్‌గా నటించినా ఆమెను లెక్కచేసినవారులేరు. ఆమెకు సరిపోయిన పాత్ర, పాత్రోచితమైన మేకప్‌నుచేసి, బరువైన పాత్రనిచ్చి 'తులాభారం' చిత్రంలో నటింపచేసి ప్రజలచేత సెహబాష్ అనిపించుకున్న తర్వాతగాని– తెలుగు, తమిళ ఫావల్లో; యిప్పుడు హిందీలో కూడా– ఆ శారదను ఉత్తమనటిగా తెలుగువారు గుర్తించలేదు. ఇప్పుడు తెలుగు, తమిళ నిర్మాతలు ఆమె వెంటబడుతుంటే– యిదే ఛాన్స్ అని ఆమె బిగించుకుని కూర్చుంటోంది.

నిజమే–ఈనాడు ఆమె ఏ తెలుగు, తమిళ నిర్మాతనూ లెక్కచేయవలసిన అవసరంలేదు. తెలుగులో ఆమె పెద్ద హీరోలతో నటించలేదు. వారు ఆమెను ఆదరించనూలేదు. తమిళంలో శివాజీ గణేశన్‌తో ఒక చిత్రంలో నటించినా, తర్వాత ఆయనా ఆమెను లెక్కచేయలేదు. ఏ డిస్ట్రిబ్యూటరూ శారద కావాలని పట్టుబట్టలేదు...! ఆ పరిస్థితుల్లో ఆమె మలయాళ చిత్రాలకు వలసపోయింది. నటిగా వారే గుర్తించారు. వ్యక్తిత్వ గుర్తింపుకు కూడా వారే కారణమైనారు.

ఇది ఒక్క శారద విషయంలోనేకాదు. ప్లేబాక్ సుశీలవిషయం తీసుకోండి. ఆమె తెలుగువారి ఆడపడుచు. అయినా ఉత్తమ ప్లేబాక్ గాయనిగా రాష్ట్రపతి బహుమతి నొందిందిమాత్రం తమిళ చిత్రంలోనే అంటే– తెలుగువారి సంగీతం అంత అధ్వాన్నంగా వున్నదన్నమాట. దీనికి ముఖ్యకారణం– తెలుగు సంగీతం చాలావరకు తమిళబాణీల్లో నడవటమేకారణం. నిర్మాతలు తమిళచిత్రాలనేకాని తెలుగులో తీస్తున్నారుకాబట్టి ఆ బాణీలనే సంగీతంలో కూడా దొప్పిస్తున్నారు. ఏదైనా పొరపాటున ఒరిజినల్ ట్యూన్ ఏ మ్యూజిక్ డైరెక్టరయినా కట్టినా, అది అంత నలుగానూ వుండటంలేదు.

ఇక బేబీరాణి విషయం–బేబీరాణి 'పాపకోసం' చిత్రంలో నటించింది. అదేచిత్రాన్ని తమిళంలో 'కుళందైక్కాగ' పేరుతో పునర్నిర్మించారు. బేబీరాణి అందులోనూ నటించింది. అయితే బహుమతి వచ్చింది మాత్రం తమిళచిత్రంలోని బేబీరాణికే! 'పాపకోసం' చిత్రాన్ని నిర్మాతలు ఎవార్డుకు పంపలేదా? పంపినా దానికి గతి యింతేనా?

డబుల్ వెర్షన్ నిర్మాతలు కూడా తెలుగుచిత్రాన్ని పంపకుండా తమిళ చిత్రాన్ని మాత్రమే పంపుతున్నారా అనే సందేహం కలుగుతోంది. అదే నిజమైతే తెలుగువారి దౌర్భాగ్యమనాల్సిందే.

ఇక–తెలుగు 'వరకట్నం' చిత్రానికి రీజినల్ ఎవార్డ్ వచ్చిందంటే–అంతకన్నా ఉత్తమ చిత్రం తెలుగులో లేదనేందుకు బాధపడాలి. అవార్డువచ్చిన ఎన్. ఎ. టి. వారిని అభినందించినా అంతకన్నా మంచి చిత్రాన్ని నిర్మించలేకపోయిన తెలుగు నిర్మాతల పరిస్థితికి చింతించాలి.

ఈసంవత్సరం బహుమతుల్లో మలయాళీ చిత్రపరిశ్రమ ముందుకొచ్చిందనే అనాలి. ఫీచర్ ఫిలింలోనేగాక, డాక్యుమెంటరీ యిందుకు పైన ఫీచర్ ఫిలిం బహుమతికూడా మలయాళీ చిత్రానికే వచ్చిందంటే వారెంత ప్రగతిశీలురో ఆలోచించండి.

ఈ నాడు తెలుగు నిర్మాతలకంటే– మలయాళం, కన్నడంలాంటి చిన్న నిర్మాతలే ముందడుగు వేస్తున్నారనేందుకు తార్కాణం–కన్నడంలోని 'నమ్మమక్కళ్' చిత్రాన్ని విజయావారు తెలుగు, తమిళ,

—తరువాత 10 వ పేజీలో

ఆత్మకూరు గ్రామ పంచాయతి - (నెల్లూరుజిల్లా)

టెండరు నోటీసు

R. O. C. No. 277/69. A. Dated 17-12-69.

ఇందుమూలమున యావన్మందికి ఈ దిగువ సంతకము చేసినవారు తెలియజేయునది ఏమనగా:- ఈ క్రింది పనులను చేయుటకు, సరఫరాలు చేయుటకు సీలువేసిన టెండర్లు 30-12-69 తేది సాయంత్రం 3 గంటల వరకు కార్యనిర్వాహణాధికారిచేగాని లేక అనుమతించబడినవారిచేగాని స్వీకరించబడును. అదేరోజు సాయంత్రం 4 గంటలకు హాజరైన టెండర్దారుల సమక్షములో టెండర్లు తెరువబడును. మిగత వివరములు ఆఫీసు పనిచేయు వేళలందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ. నె.	పనివివరము	ఎస్టిమేటుమొత్తం	ధరావతు
(1)	కాలగ నివారి పంచాయతి సత్రము బ్లాక్ నెం. 4 ది రిపేర్లు	రూ. 850/-	రూ. 42-50 లు
(2)	కాలగ నివారి పంచాయతి సత్రము బ్లాక్ నెం. 6 ది రిపేర్లు	రూ. 1000/-	రూ. 50-00 లు
(3)	పీర్లచావడి వద్దనుండి మసీదువరకు రోడ్డు రిపేరు	రూ. 650/-	రూ. 32-50 లు
(4)	కొట్టాలవీధి రిపేరు	రూ. 730/-	రూ. 36-50 లు
(5)	1970 సంవత్సరమునకు పంచాయతి సిబ్బందికి కాకి యూనిఫారములు సప్లయి చేయుట	—	రూ. 30-00 లు
(6)	దూడలవీధి డ్రయిను కట్టుట	రూ. 4900/-	రూ. 245-00 లు

—కె. రామిరెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, ఆత్మకూరు.

ప్రశ్నోత్తరావళి

యన్. హుస్సేన్ నరసరావుపేట

ప్ర: సరికొత్తలు ''మద్దు పై'' విమర్శలు లేవదీస్తున్నారే? నగ్నదృశ్యాలలో ప్రదర్శించుటకంటె సినిమాలో ''ముద్దు అంటే'' ఏం బాగుండదా?

జ: తమకూ 'పవిత్రత' అంటే చాలా యిష్టమని అమాయకులను నమ్మించటానికి అలా అంటుంటారు.

కె. గంగాధరరావు గూడూరు

ప్ర: ఏమండీ సినిమాలలో నటించటము కష్టమా, 'లేక' దర్శకత్వం వహించటము కష్టమా?

జ: దర్శకత్వమే కష్టం. దర్శకునికి ప్రతిభవుంటే– ఎవరిచేతనైనా నటింపచేయవచ్చు.

పి. సుధాకరరెడ్డి నెల్లూరు

ప్ర: మీరు ''కేరాఫ్'' అను మాసపత్రికను ఎప్పుడైన ప్రచురించారా? ఎంత కాలము ప్రచురించారు? ప్రస్తుతము ప్రచురణలో వున్నదా?

జ: నేనే మరిచిపోయిన విషయం మీకు గుర్తున్నందుకు థాంక్స్. ఆ పత్రికను 1950 సంవత్సరంలో అనుకుంటా ప్రారంభించాను. ప్రస్తుతంలేదు.

కె. ఎం. కాలేష సూళ్లూరుపేట

ప్ర: ఏమండీ, ''కలెక్టరమ్మ''లో నటించిన కుమారి విజయగిరిజకు అంజలి పోలికలున్నాయి. అంజలికి ఏమైనా అవుతుందా? ఆమెఎవ్వను తెలుపుతారా?

జ: ఆమె కాంచన చెల్లెలు.

కృష్ణ-రావు-రెడ్డి పెద్దకూరు

ప్ర: 28-11-69 శుక్రవారం జమీన్‌రైతులో ''మనుషులుమారాలి''అనే చిత్రమును గురించి వివరిస్తూ ఉత్తరాలను ఆంధ్రదేశంలోని ప్రతిస్త్రీకి పంపారు అని చెప్పారు. మీరావిధంగా చెప్పడంలో పొరబడ్డారనుకుంటున్నాము.

జ: పొరపాటులేదు. చిన్న చిన్న గ్రామాలకు చేరలేదేమోకాని ముఖ్య పట్టణాలన్నింటికి వెళ్ళాయి.

కె. వి. ఎల్. కందుకూరు

ప్ర: శ్రీపతి జమున మళ్లీ సినీరంగంలో ఎప్పుడు ప్రవేశిస్తుందో వ్రాస్తారుకదూ!

జ: జనవరినుంచి.

ఎం. ఎల్. ఎన్. శర్మ నెల్లూరు

ప్ర: 'మనుషులుమారాలి'చూచి మీ మనసెంతమాత్రం మారింది?

జ: నా మనసు మార్చాల్సిందేమీ లేదు. మొదట్నుంచీ నా మనసు అలాంటిదే.

ఎ. గోపాలరెడ్డి మడమనూరు

ప్ర: నాగేశ్వరరావుగారికి బట్టతలఅంటారు నిజమా? సినిమాలో బాగుటుందే, కారణం?

జ: బట్టతలే, సినిమాలో విగ్గు పెడ్తారు.

వి. వి. రత్నం సౌత్ మోపూరు

ప్ర: పాతకులు వ్రాస్తూలువేసేది విజ్ఞానం కొరకా? పేరుకొరకా?

జ: మీరెందుకువేశారండీ యింతకూ?

బి. వి. సత్యనారాయణ ఒంగోలు

ప్ర: పద్మశ్రీ చిత్తూరు నాగయ్యగారు చిత్రాల్లో అంతగా కనబడటంలేదే, వారేం చేస్తున్నారు?

జ: నాగయ్యగారు నటిస్తూనేవున్నారే!

ఆర్. భాస్కరరావు నెల్లూరు

ప్ర: నాగేశ్వరరావు, రామారావుల మధ్య ఘంటసాల సామరస్య ప్రయత్నం సఫలమైతే చలనచిత్రకళామతల్లి ధన్యత చెందుతుందం టాను. మీరేమంటారు?

జ: ఆ శక్తికి ఆ యోగ్యత వున్నదనుకోను.

పి. సుబ్బారావు ఆత్మకూరు

ప్ర: 'ప్రొఫెసర్లు'కు, 'బెటర్'అనే ఆంగ్లీమ చిత్రం ఆధారమా?

జ: అవును.

టి. నాగేశ్వరరావు కలిచేడు

ప్ర: చిత్రాలలో కాంగర జగ్గయ్యగారి దర్శనంలేదే, కారణమేమి?

జ: ఎందుకు కనిపించడంలేదు. జరిగిన కథ, సిపాయి చిన్నయ్య చిత్రాలు యిటీవలనే వచ్చాయికదా!

వి. విశ్వనాథం నెల్లూరు

ప్ర: 'సిందూరహృదయాలు' సన్మానసభలో ఎన్. టి. రామారావుగారి ఉపన్యాసమంతా స్వోత్కర్షగా వుంది. తానే ఉత్తమ నటుడైనట్టు, ఉత్తరాది చిత్రరంగానికి వెళ్ళినంతే మహోన్నత శిఖరాలకు అందుకొనివుండేవాడనన్నట్లు, తెలుగు చిత్రాలలో నటించి శాపగ్రస్తమైనట్లు ఆయనకాయనే చెప్పుకోవడం ఏమీ బాగులేదు!

జ: ఒక దశకు చేరేసరికి పలువురి ప్రశంసలు అవసరమవుతుంది. ఆ గుర్తింపు రానప్పుడు బాధకలగటం సహజమే.

మాదాలకృష్ణ కె. ముస్తాపురం

ప్ర: మనుషులు మారాలి చిత్రం చూచినప్పటినుండి మా మనసులు ఆదోలా వున్నాయి. ధనవంతుల దౌర్జన్యాలకు పేదలు పస్తులుపడి చావవలసిందేనా?

ప్రశ్నోత్తరాలు

పాఠకుల ప్రశ్నలను ఈ క్రింది అడ్రసుకు పంపండి

కొలను బ్రహ్మానందరావు,
7–నాగేశ్వరరావు రోడ్డు,
టి. నగర్, మద్రాసు-17.

జ: ఈ నాడు అందరూ తెలివిమీరారు. అంతహీనస్థితిలో ఎవరూ వుండరు– రోజులు మారుతున్నాయ్.

సి. ముఖర్జీ వెంకటపాళెం

ప్ర: దయచేసి ఎస్. డి. లాల్ అడ్రసు తెల్పండి.

జ: ఎస్. డి. లాల్, చైతన్యచిత్ర గోకులం, కాలని, మద్రాసు–17.

ఇ. వెంకటరత్నం ఆదోని

ప్ర: 'అగ్గివీరుడు'పైమీ అభిప్రాయమేమి? తన చిత్రాల్లోకి ఎన్. టి. ఆర్. ను తీసుకొని ఆదర్శగారు పేరుపొందారు. కాని ఇటీవల దిగజారినారనుకుంటాను.

జ: 'అగ్గివీరుడు' చిత్రంపై నా కెలాంటి అభిప్రాయమూలేదు. డబ్బువస్తుందని ఆశతో విఠలాచార్య ఆ చిత్రాన్ని తీశారు కాని అది రాకపోగా, ఆయన సంపాదించుకున్న పేరును పోగొట్టుకున్నారు. ఎన్. టి. ఆర్. ను ఆయన చిత్రాల్లో బుక్ చేసుకోకముందే ''విఠలాచార్య బ్రాండ్'' వుంది. డబ్బు కూడా అంతకుముందే ఎక్కువ సంపాదించారు.

కె. వి. రత్నం లింగసముద్రం

ప్ర: నాగభూషణం చిత్రరంగంలో ప్రవేశించి నప్పటినుండి తాను నటించే ప్రతిచిత్రంలో ప్రభుత్వాన్ని ఏదో ఒకరూపంలో విమర్శిస్తుంటారు. ఆయన మీద ప్రభుత్వం చర్యతీసుకోలేదేమి?

జ: మనకున్న స్వాతంత్ర్యం అదొక్కటే. దాన్నికూడా లాక్కోమంటారా? అయినా సినిమాల్లో ఏ కాస్త అభ్యం

—తరువాత 10 వ పేజీలో

ఆంధ్ర రైతుడిపో

మిట్టపాళెం — హాస్పిటల్ రోడ్డు,
గూడూరు

హావర్డు నేషనల్ సీడ్సు కార్పొరేషన్ వారిచే సర్టిఫై చేయబడి నిర్ణయించబడిన ధరలమేరకు అధిక దిగుబడి నిచ్చు I R 8—68, జయ-పద్మ-హంస వరి విత్తనములు, C S H-1 జొన్న — స్వర్ణ H. B. 3 & 4 సజ్జ — పలురకముల కూరగాయల విత్తనములు దొరకును. మరియు సస్యరక్షణకు అనేక రకములైన మందులు — స్ప్రేయర్లు — స్ప్రేయరు విడిభాగములున్ను దొరకును.

నెల్లూరు సబార్డినేట్ జడ్జిగారి కోర్టులో

I. A. No. 189 of 1963.

O. S. No. 112 of 1956.

కె. మల్లికార్జునయ్య వగైరా - పిటిషనర్లు.
కె. సాంబయ్య వగైరా —రెస్పాండెంట్లు.

పై దావాల ని యీ క్రింది షెడ్యూలు దాఖలా యిండ్లను కోర్టుకమీషనరువారు 27-1-70 తేది పగలు 3 గంటకు సదరు ఇండ్లవద్ద బహిరంగముగా వేలంవేయుదురు.

ఆస్తి షెడ్యూలు:—

నెల్లూరు రిజిస్ట్రేషన్, నెల్లూరు స. రి లో చేరిన, నెల్లూరు స్టోన్‌హౌస్‌పేట వస్త్రాల వీధిలో మునిసిపల్ డోర్ 108 & 109 నెంబర్లు, వార్డు నెం. 5 రు గల యిండ్లు, తూర్పునకు హద్దులు: [తూ] తాళ్లూరు వెంగమరాయుడు తాలూకు ఖాళీస్థలం [ద] గుర్రం తాయారమ్మ యిల్లు [ప] మెయిన్‌రోడ్డు [ఉ] మహాలక్ష్మమ్మ దేవస్థానం, యిల్లు. ఈ హద్దులలో ని 15 అంకణములు గల రెండు పోర్షన్లు గల మిద్దెయిండ్లున్నూ, షుమారు 50 అంకణముల ఖాళీస్థలమున్ను యిందుకు సంబంధించిన పెంకుటోకట్టబడిన పంచలు, తలుపులు, ద్వారబంధములున్నూ.

Reserved bid price:

డోర్ నెం. 108 రు, రూ. 14 000/-
డోర్ నె 109 కు, రూ. 11,000/-

—పాటూరు రాజగోపాలరావు,
కమీషనరు- అడ్వకేటు.

బనగానిపల్లె డి॥ ము॥ కోర్టులో

E. P. 88/69 O. S. 127/63

కంకర గురెడ్డి. .... —వాది.
బొబ్బల రోశిరెడ్డిగారి రోశిరెడ్డి — ప్రతివాది.

పైనెంబరులో ప్రతివాది (జె. డి.) కు షెడ్యూలు దాఖలా భూమిని పై కోర్టువారి యెదుట 29-1-70 తేది పగలు 11 గంట నుండి సాయంత్రము 5 గంటల లోగా యాలము వేయుదురు.

— షెడ్యూలు —

బనగానిపల్లె సబ్ డి. లో చేరిన, యాగంటిపల్లెగ్రామం పొలములోని శె. డి. తాలూకు భూమి నెంబరువారి వివరము:

స. నెం. విస్తీర్ణం. శిస్తు. చేనిపేరు
2/1ఎ 6-90 12.5-0 పావరాయుని చేను.

పైకి 6 ఎకరములు మాత్రము

[తూ] యమ్మనూరు పుల్లమ్మ చేను, [ప] అదే నెంబరులోని 2 వ యినం పీరారెడ్డి చేను, [ఉ] ఎం.కండ్ల గ్రామం పొలిమేర, [ద] గుండ్లశింగవరము గురునయ్య చేను.

—యం. బలరామిరెడ్డి, వాది వకీలు.

పసిరికలు - కామెర్లు

'వంశావృక్ష' కన్నడ చిత్రం

(4 వ పేజీ తరువాయి)

తేదని అప్పటి మతగురువులు గొడవచేవ దీయలేదా? శంకరుడు వాళ్ళతో తిరగబడి తనతల్లికి దహన సంస్కారం జరపలేదా?

దాదాపు ఈ సంఘటననే కాస్త అటూ ఇటూ కరణంచేసి- కన్నడ ప్రఖ్యాత రచయిత యు. ఆర్. అనంతమూర్తి వ్రాసిన "సంస్కార" అనే నవల కొన్నేళ్ళక్రితం ప్రచురింపబడినప్పుడు ఎంతో అలజడి రేపిరా కన్నడ పాఠకులు ఆ నవలను విశేషంగా ఆదరించారు, అభిమానించారు.

ఆ నవల చదివి, దాదాపు రెండేళ్ళు కలలుగని, ఎంతో మేధోపరిశ్రమచేసి వారి శిక్షణమైన సినీకావ్యంగా మన 'పఠాభి' దీన్ని తెరకెక్కించారు.

శృంగేరి జగద్గురు శంకరాచార్యుల వారే- ఈ స్క్రిప్టే చదివి, తమ శృంగేరి పీఠానికిచెందిన వైకుంఠ పురాగ్రహారంలో ఈ చిత్రం షూటింగుకు అంగీకరించగా లేనిది ఈ సెన్సార్ కత్తెరవాళ్లకు వచ్చిందా అడ్డు? ఈ చిత్రంలో శృంగేరి పీఠాధిపతులవారు కనిపెట్టలేని నీతిబాహ్యమైన అంశాలను ఈ సెన్సార్ కత్తెరవాళ్లు పసిగట్టగలిగారా? ఈ దేశంలో క్రమంగా అంతరించిపోతోతున్న ప్రాచీనకులవ్యవస్థకు మళ్ళీ పట్టాభిషేకంచేసి మా నవుడిలో పెరుగుతున్న ఆధునికయుగ సంస్కారానికి అడ్డుకట్టలుకట్టే పవిత్ర బాధ్యతను ఈ సెన్సార్‌వాళ్ళు తమపై వేసుకుని వున్నారా? అదే నిజమైతే ఘోరమైన విషయం. ఈ దేశంలో ఇక కళ వర్ధిల్లలేదు.

ఇక ఈ చిత్రం తీయడంలో 'పఠాభి' తొక్కిన విప్లవపంథా ప్రత్యేకించి పేర్కొన తగినది కథావస్తువును పవిత్రంగా తెర కెక్కించే దృష్టితప్ప ప్రేక్షకజనాలి నీచాభిరుచులకు అనుగుణంగా వొక్క అంగుళం వెళ్ళలేదు ఒకపాటలేదు, ఆటలేదు. రంగు ల్యాంటి మేకప్‌లేదు. స్టూడియో కృత్రిమ వెలుగుల్లోగాక, శృంగేరి పీఠానికి చెందిన వారి అగ్రహారపు పల్లె ప్రశాంత వాతావరణంలో మొత్తం ఔట్‌డోర్‌లో ఈ సినిమా చిత్రీకరణ జరిగింది. కిరాయి నరుకు, వ్యాపారసరళి నటులులేరు అంతా విద్యాధికులైనవారే ఇందులో నటీనటులు.

ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం గ్రాడ్యుయేట్, కన్నడ నాటక రచయితల్లో అగ్రశేణికి చెందినవాడూ (అతని 'తుగ్లక్' నాటకం వివిధ భారతీయ భాషల్లోకి అనువాద మైందికూడా) ఉత్తమ బొహ్వహిక నటుడుగానూ పేరెన్నికగన్నవాడూ, ప్రస్తుతం మద్రాసు ఆక్స్‌ఫర్డ్ యూనివర్శిటీ ప్రెస్ జెనరల్ మానేజరుగా వుంటున్న శ్రీ గిరీశ్ కర్నాడ్ అనే ఆయన ఈ చిత్రానికి స్క్రిప్ట్ వ్రాయడమేగాక, ఇందులో ప్రధాన పాత్రను కూడా ధరించాడు.

మద్రాసు స్త్రీల క్రిస్టియన్ కాలేజి ఫిజిక్స్ ప్రొఫెసరు, బెంగుళూరు సెంట్రల్ కాలేజిలో ఇంగ్లీషు లెక్చరరు మొదలైన విద్యాధికులు ఇందులో నటీనటులు. 'పఠాభి' గారి భార్య శ్రీమతి స్నేహలతా రెడ్డి (స్పెయిన్‌లో డ్రామింగ్ గ్రాడ్యుయేట్ అయినన్నామె) కూడా ఇందులో నటించింది.

ఇక సాంకేతికులు కూడా ఆ కోవకు చెందినవారే- ఆస్ట్రేలియన్ ఫిల్ముబోర్డుకు చెందిన టామ్‌కొవాన్ అనే ఆయన ఈ చిత్రానికి కెమెరామెన్. ఆస్ట్రేలియా ఎడిటర్స్ గిల్డుకు చెందిన స్టీవెన్‌కార్టర్ యీ చిత్రం ఎడిటింగ్‌ను నిర్వహించారు. రంగు ల్యాంటి పాటలు లేకపోయినా ప్రఖ్యాత సంగీత విద్వాంసులు అలీ అక్బర్‌ఖాన్ శిష్యుడూ, ప్రస్తుతం తిరుప్పిలో ఇంగ్లీషు ప్రొఫెసర్‌గా వుంటున్న రాజీవ్‌తారానాథ్ బ్యాక్‌గ్రౌండ్‌సంగీతం సమకూర్చారు. చిత్రకారులు శ్రీవాసుదేవ్ కళాదర్శకత్వాన్ని నిర్వహించారు. ఇట్లా ఈచిత్రంలో నటీనట బృందం మొదలు సాంకేతికులదాకా అంతా విద్యాధికులు, సంస్కారశీలురైనవారు. స్వార్థులనేవారు లేరు. కేవలం వ్యాపార సరళిలోగాక ప్రయోగాత్మక పంథాలో తయారైన చిత్రం యిది. సరే ఇక దర్శకుడు పఠాభికూడా సామాన్యుడుకాడు. ఆధునికాంధ్ర కవుల్లో పేరెన్నిక గన్నవాడు. కొలంబియా విశ్వవిద్యాలయంలోనూ, శాంతినికేతనంలోనూ గ్రాడ్యుయేట్ అయినవాడు. ఈ చిత్రానికి కో-డైరెక్టరుగా మరో తెలుగు నాటక కర్త కూడా వుండడం విశేషం.

ఇంగ్లీషులో సబ్ టైటిల్స్‌తోపాటు మొత్తం 110 నిమిషాలసేపు వుంటుంది చిత్రం. చాలా స్వల్పపెట్టుబడితో తయారైన లో-బడ్జెట్ చిత్రం.

చికాగో విశ్వవిద్యాలయం లింగ్విస్టిక్స్ ప్రొఫెసరుగా వుంటున్న ఎ. కె. రామానుజంగారు ఈ చిత్రం రషెస్‌చూచి- "న్యూయార్కులోనో, చికాగోలోనో చూచివుంటే తన్మయుల్లాయి ధ్యాన్యుచేసి వుండేవాణ్ణి అంతర్జాతీయ ఫిల్మ్ ఉత్సవాలలో బహుమతులు కొన్నయినా యీ చిత్రం పొందితీరుతుంది- అన్నారు. ప్రఖ్యాత బ్రిటిష్‌నవలాకారుడు, చిత్రదర్శకుడూ, ఇటీవలే ఐ. రా. స. పనుపున ఇండోనీషియాపై డాక్యుమెంటరీ తీసిన క్వెన్ రూబెన్స్ ఈ చిత్రంచూచి అద్భుత కళా ఖండం అంటూ ఇందలి కళామూల్యాలను పేర్కొంటూ రివ్యూ వ్రాశాడు.

మొత్తానికి మసకబారిపోయిన భారతీయ సినీ సాంప్రదాయాలను దీర్చి చెండాడిన చిత్రంయిది. మువ్వయి యేళ్ళ క్రితం- "నా వచనపద్యాలనే దుడ్డు కర్రలతో పద్యాలనడుముల్ విరగదంతాన్" అని తన వచనకవిత్వంతో దాటుకొగల్గిన పఠాభి ఇప్పుడు తన ఈ కన్నడచిత్ర "సంస్కార" ఖడ్గంతో మన భారతీయ దగుల్బాజీ సినీ ఫార్ములాలను ఛేదించ గలిగిన ధైర్యశాలి కాగలిగాడు కళకు ఈ వుత్తమచిత్రం కళాబంధురులైన మన సెన్సార్‌వారి కత్తెరకు ఎరగావడం విచారకరం.

ఇప్పుడు ఢిల్లీస్థాయిలో పోరాటం సాగుతున్నది. ఢిల్లీవారికైనా జ్ఞానోదయమై ఈ చిత్రంపై నిషేధం తొలగించగలరనే ఆశిద్దాం.

— —

లోకవృత్తం

(3 వ పేజీ తరువాయి)

గము. వీరిని బలపరచిన ఉత్తరవియత్నామ్ అభిప్రాయాలను మన మెరుగుదుము. అందుకే ఆ సీమతో మనకుగల దౌత్య సంబంధాలను పెంచడానికి దేశంలో సుముఖత్వంలేదు.

ఆ విషయంలోనూ, ఈ టిబెట్ కాంగ్ పీపలకు వీరగంధం వ్రాసే విషయంలోనూ, మన ప్రభుత్వం మనలను అజ్ఞానులుగా వుంచి, గబుక్కున ఒక్కొక్కపర్యాయం పిల్లి మనకు ప్రదర్శిస్తూవుంటే మనకేమీ దిక్కు తోచకుండా వున్నది.

అయోమయ ప్రపంచంలోపడి కొట్టుకొనే మన ప్రభుత్వంమీద కోపంతో, మనం ఒకప్పుడు ఆ ప్రభుత్వం ఆదరించే వారిపైకి విమరుడుగా పోతాము. ఇది తెలియకనే చేస్తాము. అటువంటప్పుడు కొంత విచక్షణాజ్ఞానాన్ని మనం ప్రదర్శించవలెనని మా విన్నపము. అంతే మన ప్రభుత్వంపైగల అభిమానంతో దానికి గిట్టని వారినందరినీ మనం ద్వేషించరాదు. ఇటువంటి విషయాలలో చాలకాలం వరకు మన భావాలకు-ప్రభుత్వపుదృక్కోణాలకు తేడా వుండ తప్పదు.

* * *

మనకు ముఖ్యమైన సమస్యలు పాకిస్తాన్, చైనా. వీటిపట్ల సరియైన విధానం మన ప్రభుత్వం అవలంబిస్తున్నదా లేదా అనే సంశయం చాలామందికి కలిగివున్నది.

అందుకే పార్లమెంట్‌లో అడిగినారు: "మన మిత్రులైన రష్యన్లకు చైనా-పాక్ కలయికవల్ల పరిస్థితి విషమిస్తున్నదనీ, రష్యా పాక్ సీమకు ఆయుధాలిచ్చినందువలన మరింత విషమిస్తుందనీ మన సర్కారువారు తెలియజేశారా?"

సమాధానం: "తెలియజేశాము."

* * *

హిందూ మహా సముద్రంలో మనం రష్యన్ల రక్షణ పొందవలసినావాని కొందరికి మనవారికే సంశయం కలిగింది. ఆ సంశయాన్ని వెల్లడించి ప్రభుత్వాన్ని ప్రశ్నించినారు పార్లమెంటులో: "ఇతర రాజ్యాలు హిందూమహాసముద్రంలో మిలిటరీ ఆశ్రయాలు లేక పెట్రోల్ వగైరా గ్రంపుకునే స్థావరాలను కలిగివుండే రాజ్యాలసంగతి ఏమిటి?"

సమాధానం: "మా దృష్టిలో రెండూ ఒకటే. అట్టి ఆశ్రయాలను నెలకొనన్వము. భారతదేశపు రక్షణ భారత దేశమే చేసుకుంటుంది."

* * *

సహృదయానికి దోరణిలో వస్తున్నా, రష్యా అంటే మన విదేశాంగమంత్రికి అభిమానమనీ, చైనా అంటే భయమనీ అంటున్నారు. పర్యవసానంగా అటూ, ఇటూ కూడా మనకు నష్టమేనంటున్నారు.

ఒక్కొక్కసారి పాపాలకు బైరవులు కొందరవుతుంటారు. మన విదేశాంగ మంత్రి అటువంటివాడేనేమో? ఈతడు మంచి తెలివైనవాడు. పప్పులో కాలువేయవలసినవాడుకాడు. మరి ఎందుకో (రబట్ రథనలోకూడా) ఇతడిమీదనే రాళ్లవర్షం కురుస్తున్నది.

అసలు మన సర్కారువారి మస్తిష్కంలోనే దీనికి మూలాధారం వున్నదా? ఇది పరిశోధనచేసి తెలుసుకోవలసిన విషయమే.

* * *

మనదేశంలో ఇంత గొడవకు కారణమవుతున్న రష్యా రాజకీయాలు అంతర్జాతీయంగా ఎట్లున్నవో తెలుసుకోవడం మంచిదిగదా! విషయజ్ఞుల కథనం వినండాం.

చైనా, పశ్చిమజర్మనీ, అమెరికా-మూటితో సంప్రదింపులకు రష్యా పూనుకున్నది. కొన్ని మాసాల క్రిందట ఈ దేశాలవలన గొప్ప ఉపద్రవం రానున్నదని రష్యా భావించివుండెను. ఐతే ఈ దేశాల వైఖరిలో మార్పురావడంతో రష్యా వైఖరి మారింది.

రష్యాతో ముఖ్యాంశాలపై సిద్ధాంత రీత్యా పేచీలెన్నివున్నా సరిహద్దున సంఘర్షణలను పరిమితం చేసుకోవలెనని చైనా నిశ్చయించుకున్నది. చైనాతో పేచీ తగ్గగానే, పశ్చిమజర్మనీపట్ల రష్యా ఎక్కువ శ్రద్ధను చూపింది. ఇంతలో ఈ సీమలో ఎన్నికల ఫలితంగా వచ్చినమార్పు తన కనుకూలంగా కన్పించినది. ఇప్పుడు పశ్చిమజర్మనీ స్నేహాన్ని కాదంటే, మరింత పట్టుదలగలవారు జర్మనీలో పుట్టుకవస్తారనే భయంకూడా కలిగింది అందువలన తూర్పుజర్మనీ అధికారి పూర్తిగా రాజీపడకున్నా, రష్యా పశ్చిమజర్మనీతో సంప్రదింపులకు ముందడుగు వేస్తున్నది.

అమెరికాతో యుద్ధసాధనాల విషయంలో రష్యా రాజీకి వస్తున్నది. వియత్నామ్‌లో ఇంకా అమెరికా యుద్ధాన్నే కోరుతున్నట్లు వ్యాఖ్యతున్నదని రష్యా ఆరోపించింది. పశ్చిమ ఆసియాలో, అమెరికాను పరిరక్షిత సంయుక్తపర్చి అమెరికా ద్వారా ఇశ్రాయిల్ రాజ్యాన్నీ, స్వయంగా అరబ్బుల (పాలస్తీనా శూరుల) పూర్వ మాన్ని అదుపులోకి తెచ్చి శాంతిచేకూర్చే ప్రయత్నం రష్యా చేస్తున్నది.

పై కథనం తాత్పర్యం: పట్టు విడుపుల రాజకీయాలను రష్యా అలవాటు చేసుకున్నది.

రైతులోకం

(4 వ పేజీతరువాయి)

జొన్నవేయండి

నెల్లూరు జిల్లా వ్యవసాయశాఖాధికారి శ్రీ ఎం. నరసింహారావు సంకరజొన్న, స్వర్ణవేయమని నెల్లూరు రైతాంగాన్ని కోరుతున్నారు. వారి ప్రకటన సారాంశమిది—

1968-69 డిసెంబరు జనవరి సీజనులో బుచ్చిరెడ్డిపాలెం, కోట, గూడూరు, రాపూరు, సూళ్లూరుపేట సమితిప్రాంతాల్లో దాదాపు 1000 ఎకరాలలో హైబ్రిడ్‌జొన్న (సి. ఎస్. హెచ్. 1) సాగుచేయబడింది. దీనికి డిసెంబరు-జనవరి మంచి అదను తేలింది. ఇది మొదటిపైరు ఎకరకు 1500 నుండి 3000 కె. జి. లు, రాముపైరు 1000 మొదలు 1500 కె. జి. ల వరకు పండిందని తెలిసింది. అంటే 5 మాసాల్లో (డిసెంబరు నుండి, ఏప్రెల్ మే లోగా) రెండు పంటలు (మొక్కపంట, నాముపంట) కలసి 2500 మొదలు 3500 కె. జి. ల వరకు ఫలితాన్ని; రూ 1000 లు మొదలు 1600 ల వరకు నికరాదాయమువచ్చింది.

'స్వర్ణ' జొన్నకుకూడా ఇదే అదను. "Swarna is not a 'hybrid' but it is a 'high bread and has the yield potentiality of hybird C S H-1". ఇది హైబ్రిడ్ కాదుకాని, హైబ్రిడ్‌వలె అధిక ఫలితాన్నిచ్చే గుణం దీనికుంది. హైబ్రిడ్ కాదుకాని, తినడానికి బాగుంటుంది. అందువల్ల దీని కూడా సాగుచేసి రైతులు లాభం పొందాలి సర్టిఫైడ్ విత్తనాలనుమాత్రం కొనమని రైతులకు నా ప్రత్యేక విజ్ఞప్తి.

— —

ప్రశ్నోత్తరావళి

(9 వ పేజీ తరువాయి)

తరమున్నా, సెన్సార్ దారున్నారు బాగర్త తీసుకొనటానికి.

బి. కె. రావు సింగరాయకొండ

ప్ర: అన్యోన్య దంపతులైన సావిత్రి-జెమినీ గణేశన్లు ఇటీవల విడిపోయారటనే నిజమా?

జ: అవన్నీ కుటుంబ కలహాలు. తప్పవు. ఇంతవరకూ విడిపోలేదు.

సి. జనార్దన్ అరవపాళెం

ప్ర: రామారావు నాగేశ్వరరావుగారల వివాహానంతరం హీరోలు ఎవరనేదానికి శోభన్‌బాబు, చంద్రమోహన్, రామకృష్ణ కృష్ణంరాజు వగైరా పేర్లిద్దారు కాని; ఎక్కువ చిత్రాలలో నటించి అందరికంటే పేరు తెచ్చుకున్న కృష్ణ పేరు వుదహరించలేదేమి?

జ: రామారావు, నాగేశ్వరరావు లుండగానే 'కృష్ణ' హీరో అయ్యాడు కాబట్టి.

— —

చిత్రజగత్

(9 వ పేజీతరువాయి)

హిందీ భాషల్లో నిర్మించేందుకు హక్కులు కొన్నారంటేనేదాల! ఈ చిత్రానికి కన్నడ దేశంలో ప్రభుత్వం వినోద పన్నుకూడా తీసేసింది- అంటే మైసూరు ప్రభుత్వం ఎంత ఉదారంగా ప్రవర్తిస్తున్నదో తెలుస్తుంది.

— —

** కూనిరాగాలు **

(5 వ పేజీ తరువాయి)

గాయవర్పు నత్యవేడు నమీపంలో కార్లో వుండి దాళ్లను కిందకుతోసేసి-అమ్మగ్గరు దుండగులూ అమ్ముటూ కారును తవైపుకు మళ్ళింది తోలుకవస్తుంటే వెంకటాచలం దాటి కాకటూరుదగ్గరకొచ్చేసరికి కారులో పెట్రోలైపోయింది. అక్కవ్యవహారం అను కున్నారోనేమో కారు చెడిపోయిందని నటిస్తూ చిన్నగా దాలుగురైర్లు పూడపెరికి. అద్దాలు వగైరా పార్ట్సు లాగేసి ఎటో వెళ్ళిపోయారు, దొరికినదే చాలనుకుని అవరుకుని వెళ్ళారు.

అక్కడ రోడ్డుమీద వడిపోయిన కృష్ణ, అతడి మిత్రుడూ ఎట్లనో నృహలోకొచ్చి వానా కంటాలునడి నత్యవేడు పోలీస్ స్టేషన్లో కాబోలు రిపోర్టు చేసుకోగా అరివైరోజుల తర్వాత కాకటూరురోడ్లో నిల్చివున్న ఈ కారు కథానైనం చిని మందివార్పుంతోవచ్చి మూడురోజుల క్రితంతోలుక వెళ్ళారు. ఒకటిరెండురోజులు వెంకటాచలం పోలీస్ కూడా కారుకు కాపలావుండింది.

అదీ ఆకారునంగతి. మొత్తానికి ఇటీవల కాలంలో ఈ రోడ్డుకో బయటపడ్డ రెండో కారు దొంగతనం ఇది.

' ' '

నెల్లూరు ఇజారుదార్ల స్వాముల గూర్చి ఆ వైనాలగూర్చి వార్తా రిపో ర్టును పాఠకులకందించాలనేకోర్కె బహు కాలంగావుంటూవున్నా ఎవ్వడైనా మరోక సారి వివులంగా యిస్తాననే హామీయిస్తూ ప్రస్తుతానికిమాత్రం వొక చిన్నవిషయం వ్రాస్తున్నాను.

దేశంలో ఇప్పుడు మనఎరుకలోవున్న పెద్ద ఇజారుదార్ల స్వామి జగ్జీవన్‌రామ్ గారు. కేంద్ర ఆహార మంత్రివర్యులూ, ఇందిరమ్మ కాంగ్రెస్ అధ్యక్షమహాశయుడు అయిన శ్రీ జగ్జీవన్‌రామ్‌స్వామిగారు వద కొండేళ్లనుండి ఇజారుదార్లు రిటర్న్సు దాఖలుచేయకుండా 'పరిశ్ర రాజకీయ స్వామిత్వా'గా తిగ్గలిగాడు ఇన్నాళ్ళా-కేంద్రంలో మంత్రికాబట్టి. అంతకంటే పెద్ద వాళ్లు యింకా ఎందరున్నారేమోగానీ, ఆయన ఇజారుదార్ల విషయంమాత్రం విశేషంగా వినబడ్డది.

ఆ వంగవరపుపేట వారైనాక నెల్లూరు ఇజారుదార్లు అమాయకుడి నంగతి విన్నారా? అతను కట్టవల్సివచ్చిన టాక్సు 238 రూపాయలు; ఇదిగాక అదనంగా మరో వెయ్యరూపాయలు పెనాల్టీక్రింద కట్టుకోవల్సివచ్చింది.

ఏలామే ఘనతవహించిన మన ఇజారుదార్లు చట్టంలో 271 (1a) సెక్షన్ క్రింద అలక్ష్యమైన వ్యక్తులకు నెలకు 2 శాతం చొప్పున పెనాల్టీ చెల్లించుకోవల్సి వుంటుంది. ఇది 'స్టాట్యుటరీ'గా. అయితే ఇజారుదార్లు కమిషనర్‌గారికి యీ క్లాజు క్రింద పెనాల్టీ మొత్తాన్ని తగ్గించవచ్చు అనీ చట్టం. ఇదిగాక, అంతే ఈ పెనాల్టీ గాక మరో 9 శాతం వడ్డీకూడా చెల్లించుకోవల్సివుంటుంది.

ఈ లెక్కన జగ్జీవన్‌రామ్ స్వామిగారు వదకొండేళ్లనుండి కట్టవల్సివచ్చిన 76 వేలరూపాయల టాక్సుకు చట్టరీత్యా విధించవల్సిన పెనాల్టీని, ఇతరవిధింపులూ చేర్చితే అంకంతకుపైగా కట్టవల్సివుండేది. కానీ ఆయన కేంద్ర మహామంత్రికాబట్టి అవన్నీ విధించకుండానే మామూలు మొత్తం కట్టేసి బేరాకీ అన్నించుకోగలిగాడు. మంత్రికాబట్టి మతిమరుపు క్లాజు క్రింద తప్పించుకోగలిగాడు.

మరి ఈ నెల్లూరు అమాయకుడు మాత్రం మంత్రికాదు కాబట్టి పెనాల్టీ గినాల్టీ క్రింద ఇబ్బిడికి ఇబ్బిడిగా కట్టవల్సివచ్చింది. చూశారా ఈ దేశంలో ధర్మం ఎట్లా మూడుకాళ్లమీద నడుస్తున్నదో!

హైదరాబాదు సర్కిల్ ఇన్‌కమ్‌టాక్సు కమీషనర్ శ్రీ ఎం. డి. వర్మగారు ఇటీవల నెల్లూరు వచ్చినపుడు ఇక్కడి అధికారులకు పెనాల్టీ విధింపులవంటి విషయాల్లో వదల వల్సిన అవసరంలేదంటూ వుత్తర్వులిచ్చారట. అయితే తర్వాత కోటరీకట్టు మీటింగులో శ్రీ టి. టి. రెడ్డి జగ్జీవనుడిపై పెనాల్టీ వీనంతకూడా విధించలేదేమన్నపుడు ప్రత్యుత్తరం చెప్పలేదనుకోండి!

' ' '

వేదం వెంకటరాయశాస్త్రి జయంతి గత ఆదివారం జరిగింది. తాలుక కాలేజి విద్యార్థినీ విద్యార్థులకు విడివిడిగా వ్యాస రచన పోటీలు జరిగాయి. విద్యార్థినులు బొబ్బిలి విజయరామరాజు పైనా, విద్యార్థులు వ్యాకరణ ద్వితీయ వేదముకశాస్త్రిపైనా వ్యాసాలు వ్రాశారు. మొత్తం ముప్ఫయిమందిదాకా ఈ పోటీల్లో పాల్గొన్నారు. విద్యార్థినుల్లో దొడ్ల కౌసల్యమ్మ కళాశాల బి. ఏ. విద్యార్థిని శుభాఅనంతకి వ్రథమబహుమతి, వెంకటగిరికాలేజి విద్యార్థిని ఎ. రమాదేవికి ద్వితీయ బహుమతి వచ్చాయి. విద్యార్థుల్లో ట్రెయినింగ్‌కాలేజి విద్యార్థి వి. వి. ఎస్. సుబ్రహ్మణ్యశాస్త్రికి ప్రథమబహుమతి, వేదకళాశాల విద్యార్థి ఎస్. శ్రీనివాసులుకు ద్వితీయ బహుమతి లభించాయి. శాస్త్రిగారి మనుమలు శ్రీ చినవెంకటరాయశాస్త్రి దాదాపు మూడు రూపాయల విలువగలిగిన గ్రంథాలను యీ విజేతలకు బహూకరించారు.

వర్ధమానసమాజ రీడింగురూములో శ్రీ గురజ్యం వెంకటసుబ్రహ్మణ్యంగారి అధ్యక్షత న జరిగిన నభలో వ్రధాన అతిధిగా షేక్ దావూద్ కవిగారు వచ్చారు. దావూద్ నెల్లూరువారు. 25 ఏళ్లక్రితం జీవనోపాధికి నెల్లూరులో బంకుపెట్టుకున్న దావూద్ ఇప్పుడు కర్నూలు కళాశాలలో అధ్యాపకులు. మరుపూరు కోదండరామరెడ్డి దావూద్‌నుగూర్చి చెప్తూ ఆ పాత నెల్లూరు జ్ఞాపకాలను పరిచయం చేస్తుంటే కొందరికి కళ్లు చెమ్మగిల్లాయి. దావూద్‌గారు వేదంవారి వైదుష్యాన్ని గూర్చి పద్యప్రహేళికగా వ్రసంగించి రంజింపచేశారు. వేదంపండితుడి సాధుపాత్రతయ మహిమను గూర్చి ఇందుకూరుపేట వి. వర్ధినాథశర్మగారు బరువుగా మాట్లాడారు. ("బ్యానోరయ్య" అని కాకంత లంలో వాలరి వ్రయోగించిన పదవిభాగం బ్యానోరు+అయ్య అట.)

మరురోజు షేక్ దావూదును వేద సంస్కృత కళాశాలవారు, నెల్లూరు వి. ఆర్. కాలేజివారు ఆహ్వానించి నత్కరించారు.

' ' '

ఇటీవల జరిగిన ధన్వంతరి జయంతిలో నేను తొలుత పేర్కొన్నట్టు పొలిటికల్ గ్యాసే ఎక్కువగావుండింది. శ్రీ మరభి కృష్ణయ్యగారు అనారోగ్య కారణంగా ఎక్కువ మాట్లాడలేదు స్పెషల్‌గా మాట్లాడింది వొక్క నాగరత్నంగారే ఆయుర్వేదంలో కూడా వైష్ణవ నంప్రదాయమూ, శైవ సాంప్రదాయమూ వీర్పడి, వీటిస్పర్థతో పాదరస సిద్ధాంతం మూలబడి దని చెప్పారు. ఏమైనా డాక్టర్ ఎస మంత్రి వెంకటేశ్వర్లు శాస్త్రిగారు యీ రూపంగా ఆయుర్వేదానికికూడా వొక వేదికను ఏర్పరచడం ముదావహమైన విషయం.

' ' '

ఆనం వద్మనాభరెడ్డిగారి వ్రథమ వర్ధంతి మొన్న జరిగింది. వారిపేర వారి కుమారులు ఏదైనా వొక ట్రస్టును ఏర్పర్చి ఏటేటా వాళగొద్దరు యోగ్యులైన విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు యిచ్చే శాశ్వత ఏర్పాటుచేయ తలపెట్టున్నట్టున్నది. మంచిపనే.

——

ఏలూరు డిస్ట్రిక్టు కోర్టులో

విజయవాడ సబార్డినేటు జడ్జిగారి కోర్టులో

A2. O. S. No. 126 of 69. I. A. No 1784 of 69.

గంటెల వెంకటశేషగిరి శ్రీనివాసరావు being minor, Represented by next friend and natural father, Gantala Rama Chandra Rao Garu ... —వాది-పిటిషనరు.

(1) గంటెల శేశమ్మ (2) బొమ్మకంటి జనార్దనరావు (3) పెగళ్ళపాటి సునర్సుల (4) నక్కంతుల రోశయ్య (5) వక్కంతుల వల్లయ్య (6) వక్కంతుల రామయ్య (7) ఆంజనేయస్వామివారి టెంపుల్ - గరికెపాడు (8) పోయ రామలింగయ్య (10) కొండూరు బానమ్మ (11) నెకమారి జగన్నాథరావు (12) దేగు వెంకటప్పయ్య (13) గంటెల నారాయణరావు (14) కట్టమూరి సత్యనారాయణ (17) బొడ్డ యల్లయ్య (20) బాణావతు మంగయ్య (22) మోదు జగన్న (23) బాణావతు రాము (25) బాణావతు పాండ్య (27) మాలావతు పాండ్య (29) గొల్లపూడి గోపయ్య (31) బాలుసాంశమ్మ (34) బాణావతు గణ్య (37) బాణావతు రాజ్యం (43) బాణావతు బాల్య (44) బాణావతు చంద్య (45) బాణావతు బిచ్చం (46) వరకోటి రాంబాయమ్మ .... —ప్రతివాదులు.

ఈ దావాలో వాది 1 to 12 ప్రతివాదులమీదనూ ఈ వాది 1-వ ప్రతివాదికి పెంపుని కుమారుడని declare చేయించి ప్లాను A&B షెడ్యూలు దావాల ఆస్తుల మీద 1st respondent(defendant)కు limitted rights గలవనిన్ని, వాదికి పూర్తి హక్కులు గలవని డిక్లరేషను నిమిత్తం దావా చేయగా 1 to 12 ప్రతివాదులకు నోటీసు నిమిత్తమున్నూ మాయు దాటిలా ఐ. ఏ. నెం 1784/69 రును 13 to 50 రెస్పాండెంట్లు పేర 1-వ ప్రతివాది వ్రాసిన దాఖలైమొత్తు రద్దుచేయుటకు 13 to 50 ప్రతివాదులు చేర్చుటకునిమిత్తం పిటిషను దాఖలు చేయగా పైన తెలియచేసిన రెస్పాండెంట్లకు నోటీసు నిమిత్తమున్నూ 17-1-70 తేదికి వాయిదా వేయబడినది. పైన పేర్కొన్న (ప్రతివాది) రెస్పాండెంట్లు పై తేదిన పై కోర్టుకు హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల ఏకపక్షముగా తీర్మానింపబడునని ఇందుమూలంగా తెలియచేయడమైనది.

—ఆదిరాజు రఘుపతిరావు, వాది అడ్వకేటు, విజయవాడ.

పల్లెలు

(5 వ పేజీ తరువాయి)

వల్లకొండ అధ్యక్షుని మరణం

రాపూరు తాలూకా వల్లకొండ పంచాయితీ అధ్యక్షుడు శ్రీ కొల్లనేని లక్ష్మీనారాయణచౌదరి కొంతకాలంగా అస్వస్థుడుగావుండి, మొన్న 17 తేది మధ్యాహ్నం మరణించారు. లక్ష్మీనారాయణ చౌదరి వయస్సు 53 సంవత్సరాలు.

లక్ష్మీనారాయణచౌదరి రాపూరు రాజకీయాలలో ఒక ముఖ్యమైనవ్యక్తి. ఆయన ఏ వర్గంలో పోటీచేయాలనుకునే అభ్యర్థులకు, లక్ష్మీనారాయణ సహకారం అవసరమయ్యేది. ఈయన ఎప్పుడూ కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పనిచేసినవారుకాదు. వల్లకొండకు పంచాయతీ ఏర్పడిన నాటినుండి చనిపోయేవరకు ఆయనే అధ్యక్షుడు.

ఏంజమూరు టీచరు పిర్యాదు

యు. ఎ. సి. పిలుపుమేరకు 12-11-69 తేది వుపాధ్యాయులందరు సమ్మె చేసిన సందర్భంలో, సమితి విద్యాశాఖాధికారి ఆరోజు జీతాన్ని తెగ్గోశారని; ఇతర సమితులలో ఆరోజుకూడా జీతాలిచ్చారని; టీచర్లందరికి సమ్మెరోజు జీతం తగ్గించిన ఇ. ఓ. గారు, కలిగిరిలోని తన చెల్లెలికి మాత్రం జీతం ఇచ్చారని; టీచర్ల సెలవులలో ఒకభాగంగా మద్దతుంచి, ఇంకొకభాగాన్ని విచ్ఛిన్నంచేయుటకు ఒక అధికారి దోహదమివ్వడం అన్యాయమని శ్రీ డి. రామయ్య వ్రాస్తున్నారు.

సమ్మెరోజు జీతం ఇవ్వవలసిందని కాని, కోతపెట్టవలసిందనికాని ప్రభుత్వం నుండి ఆదేశాలు లేకపోవడం తప్పు. అదే కాలు లేనప్పుడు సమ్మెను గైర్‌హాజరుగా పరిగణించడంలో అధికారి తన విద్యుక్త ధర్మాన్ని నెరవేర్చినవాడవుతాడేగాని, అన్యాయం చేసినవాడుకాదు ఆయన చెల్లెలికి ఆరోజు జీతం ఇచ్చివుంటే, ఆమె సమ్మెలో పాల్గొనివుండకపోవచ్చు, లేక ఆ విధంగా వ్రాసివ్వి వుండవచ్చుగదా! ఏమైనా విద్యాశాఖాధికార్లు పరిశీలించవలసిన విషయం ఇది.

కనిగిరి చార్జిషీటు

కనిగిరి సమితి అధ్యక్షుడిమీద పెద్ద చార్జిషీటు వచ్చింది దాన్ని లోతుగా మేము చదవలేదుగాని; పంచాయతీరాజ్య వ్యవస్థ స్వార్థంతో, పక్షపాతంతో, అన్యాయాలతో కుళ్ళిపోయివున్నపుడు, ఒక్క అధ్యక్షుడిమీద ధ్వజమెత్తి వ్రయోజనమేముంది? పంచాయతీరాజ్యవ్యవస్థేకాదు, వ్రభుత్వ వ్యవస్థే ఆ విధంగా వుంది ఇప్పుడు. మన దేశంలో వ్రజోద్యమమేదైనా వ్రారంభించ వలసివుంటే, పైనమొదలు క్రిందివరకు నత్పరిపాలనకోసం జరగవలసివుంటుంది. పైన మార్పురాకదే, క్రింద కొందరు వ్యక్తులను దిగుర్చిందినందువల్ల కలిగేది తప్ప ప్రయోజనం వుండదు. కాదంటారా?

కనిగిరి ట్యూబెక్టమీ— ఒక స్త్రీ చావు

19 తేది కనిగిరి ట్యూబెక్టమీ క్యాంపులో ఆపరేషన్ చేయబడినబొట్లగూడూరు వాసి, పాతికేళ్ల యిల్లాలు అవులాపి రమణమ్మ (అంకయ్య భార్య) 27 తేది నెల్లూరు పెద్దాస్పత్రిలో మరణించింద ; ఆపరేషన్ చేయడంలో పొరపాటున కొన్ని ప్రేగులు కత్తిరించబడడమే ఈ మృతికి కారణంగా తెలిసిందని ఒకరు వ్రాస్తున్నారు

——

ఏలూరు డిస్ట్రిక్టు కోర్టులో

A. S. No. 70 of 1969.

మాటూరి వరాలి రామరావు—అప్పిలెంటు.

1. అల్లాడి వీరన్న, 2. యీ వెంకట్రావు,
3. పోతాబత్తుల శ్రీఅంజనేయులు.

—రెస్పాండెంట్లు.

పై అపీలు విచారణనిమిత్తం 9-1-1970 తేదికి వాయిదా వడియున్నది. అందులో 3 వ రెస్పాండెంటు అప్పియరు అయినాడు. 1, 2 రెస్పాండెంట్లు క్రిందికోర్టులో ఎక్సుపార్టి అయివుండి యీ కోర్టులో ఎన్ని సార్లు నోటీసుచేసినావుచ్చుకొనక Evade చేయుచున్నారు అని వారికి కోర్టువారు నెట్ సర్వీసు అర్డరుచేసినారు. గనుక పై తేది నాటికి 1 2 రెస్పాండెంట్లు పై కోర్టుకు స్వయముగాగాని ప్లీడరుగారి ద్వారా గాని హాజరుగాని యెడల యెక్సుపార్టిచేసి తీర్పు చెప్పడమగును.

—ఎస్. సి హెచ్. క్రిష్ణమాచారి. అప్పిలెంటు ప్లీడరు.

జమీన్‌రైతు

సంవత్సరం చందా	రు. 16-00
6 మాసములకు	రు. 8-00
విడిప్రతి	రు. 0-20

శ్రీ మల్లికార్జునస్వామి కామాక్షితాయి దేవస్థానము, జొన్నవాడ.

(నెల్లూరుజిల్లా)

టెండరు నోటీసు

పై దేవస్థానములో అలంకార మండపము నిర్మించుటకు గవర్నమెంటు శాంక్షను వచ్చినందున అనుభవముగల కంట్రాక్టు దారులనుండి సీలు వేయబడిన టెండర్లు 31-12-69 తేది సాయంత్రము 3 గంటలలోపల ప్రథమ ధరావతు చెల్లించి సదరు దేవస్థాన యెగ్జిక్యూటివు ఆఫీసర్‌గారికి అందజేయవలయును.

(1) అలంకార మండపము
ఎస్టిమేటు విలువ రూ. 18,000/-
(2) ప్రథమ ధరావతు రూ. 480/-
(3) టెండరుఫారం 1-కి క్రయం రు. 1/-

సదరు టెండర్లు ఆ దినం సాయంత్రం 4 గంటలకు అసిస్టెంటు కమీషనరువారి సమక్షములో తెరువబడును.

మిగతా వివరములు దేవస్థాన కార్యాలయములో తెలుపబడును.

సి. చంద్రహాస్,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, జొన్నవాడ

నర్సాపురం డి॥ ము॥ కోర్టులో

E. P. No. 291 of 1968.

S. C. No. 134 of 1963.

కొండవీటి శేషమ్మ అనే నారాయణమ్మ } —వాది.

గన్నాబత్తుల నరసింహమూర్తి —ప్రతివాది

ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి పై కోర్టువారివలన 8-1-70 తేదిన పగలు 11 గంటలకు లగాయతు బహిరంగముగా యాలము వేయబడును.

షెడ్యూలు:—

పశ్చిమ గోదావరిజిల్లా, నర్సాపురం తాలూకా, నర్సాపురం సబు డి॥ లో చేరిన లింగనబోయినచర్ల శివారు దామరూరి పాలెం గ్రామంలో ఆర్. ఎస్. నెం 110/4 రు.

(1) య 8-27 టుగో య 0-80 కు హద్దులు:- [తూ] గన్నాబత్తుల వెంకన్న [ప] గన్నాబత్తుల కనకయ్య [ద] దామరూరి కనకయ్య [ఉ] దామరూరి శివయ్య. ఈ హద్దులమధ్య య 0-80 సెంట్లుకు ఆ. దె. మీ. 32-27 ద్రుమ్మా.

(2) డిటో ఆర్. ఎస్. నెం. 158/8 రు, య 0-20 టుకు హద్దులు:- [తూ] పొన్నాడ సుబ్బారాయుడు [ద] మరుగుటాగ్స [ప] హల్లుచంద్రయ్య [ఉ] వంటగాల్సు ఈ మధ్య య 0-20 టు శిస్తు ఆ. దె. మీ. 10-23 ద్రుమ్మా.

(3) డిటో ఆర్. ఎస్. నెం 87/4 రు, 0-09 సెంట్లుకు ఆ. దె. మీ. 7-67 ద్రుమ్మా.

(4) డిటో ఆర్. ఎస్. నెం. 119/5 రు, య 0-06 టుకు హద్దులు:- [తూ] దేవిరెడ్డి గొయ్యి వగైరా [ద] గ్రామకంఠం [ప] దేవిరెడ్డి రత్తయ్య వగైరాలు [ఉ] దేవిరెడ్డి గంగన్న. ఈ హద్దులమధ్య య 0-06 టు శిస్తు ఆ. దె. మీ. 2-42 ద్రుమ్మా. వెరసి 4 ఫ్రతులు య 1-81 టు ఆ. దె. మీ. 52-88. యిందులో నానా విధ వలన్న్యాయమీనహా.

1-వ అయిటం వాదికిమ్మతు	రు. 200/-
అమీనాకిమ్మతు	రు 800/-
2-వ అయిటం వాదికిమ్మతు	రు 100/-
అమీనాకిమ్మతు	రు. 260/-
3-వ అయిటం వాదికిమ్మతు	రు. 50/-
అమీనాకిమ్మతు	రు 190/-
4-వ అయిటం వాదికిమ్మతు	రు. 10/-
అమీనాకిమ్మతు	రు. 60/-

యాలము కావలెను.

—ఎం. అచ్యుతరామం, అడ్వకేటు.

కనుపూరుకాల్వపని సత్వరం పూర్తి చేయకుంటే ప్రభుత్వంమీద, అభివృద్ధి పన్నుమీద ప్రజలకు విశ్వాసంవుండదు!

-మంత్రి శ్రీ ఆనం సంజీవరెడ్డి

(మొదటిపేజీ తరువాయి)

దాన్ని మా రృ తం అన్యాయమన్నారు. గూడూరు డివిజనుకు అన్యాయం జరిగిన కారణమేమో అర్థంకావడం లేదన్నారు. ఏదో ఒక రూపంలో కృష్ణనీటిని పెన్నకు మళ్ళించి, గూడూరు డివిజనుకు న్యాయం చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు.

మంత్రి శ్రీ రొండా నారపరెడ్డిగారు మాట్లాడుతూ అపోహలకు దోటివ్వవద్దని మొట్టమొదటగా విజ్ఞప్తి చేశారు. సాంకేతిక విషయాల్లో కొన్ని అవరోధాలు ఏర్పడి వుంటే వుండవచ్చునని, వాస్తవంలో ప్రభుత్వ వుద్దేశ్యం మెట్టప్రాంతాలకు సాధ్యమైనంత ప్రయోజనం చేకూర్చా లనేదేనని శ్రీ నారపరెడ్డి అన్నారు. వారి ప్రాంతంవారి పొత్తిడికి ప్రభుత్వం లొంగ దన్నారు.

సంజీవరెడ్డిగారు అంతా ముఖ్యమంత్రి పేరుమీదుగానే మాట్లాడారు. సోమశిల ప్రాజెక్టు సమగ్రంగా వుండాలనేది ముఖ్య మంత్రి అభిప్రాయమని, అధికసంఖ్యాక ప్రజలకు ఆమోదయోగ్యమైన ప్రణాళికను ముఖ్యమంత్రి తప్పక ఆమోదిస్తారని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు. నారపరెడ్డిగారి సహకారం కూడా వుండగలదని, సమగ్ర సోమశిల నిర్మాణంలో అందరికీ వుప యోగపడే పద్ధతిలో అమలు జరుగుటకు తన శాయశక్తులా కృషిచేయగలనని శ్రీ సంజీవరెడ్డి వాగ్దానం చేశారు.

ఇదీ గూడూరు సోమశిల సభ వృత్తాంతం.

★ ★ ★

ఆ రాత్రి అభ్యుదయ రైతుసంఘం కార్యదర్శి శ్రీ కాకాటి రమణారెడ్డిగారి విందులో సోమశిలమీద తీవ్రమైన చర్చే జరిగింది. అహూతులు పదిమంది లోపే కాబట్టి అవకాశం కలిగింది. సోమశిల విషయంలో గూడూరు సభకంటే ఈ చర్చలు ప్రయోజనకరమేమోననిపించింది. చంద్రశేఖరరెడ్డిగారి ఆవేదనా పూర్వక మైన వాదన, నారపరెడ్డిగారి మనసుకు బాగ నాటుకొని వుంటుంది.

నారపరెడ్డిగారు సోమశిల, కనుపూరు కాల్వ సభలకువస్తూ, ఆ ప్రాజెక్టులకు సంబంధించిన రిపోర్టులు తయారు చేయించుకొని, చదువుకొని, అడిగితే చెప్పడానికి సిద్ధంగా వచ్చినట్లున్నారు. ఆ డిన్నరులో సోమశిల విషయమై వివాదం రాగా, అప్పటికప్పుడు తన పి. ఎ. ను గెస్ట్‌హౌస్‌కు పంపి రిపోర్టు తెప్పించారు. చంద్రశేఖరరెడ్డిగారు మంత్రిగారి సాంకే తిక వివరాలను కూడా సవాల్ చేసి, తాను సేకరించిన వివరాలను ముందు పెట్టారు. నారపరెడ్డిగారు ఒక్క విషయం స్పష్టంగా చెప్పారు: ప్రస్తుతం డ్యాం ఎత్తు 110 అడుగులే అయినా, పునాదులుమాత్రం 125 అడుగుల ఎత్తుకు అనుగుణంగా నిర్మింపబడుత వని చెప్పారు. వారు అంతకంటే ఇంకేమీ చెప్పలేకపోయారు.

సోమశిల విషయంలో మంత్రి అయిన తర్వాత సంజీవరెడ్డి దృక్పథంలో మార్పు వచ్చిందా అనిపించింది - ఆనాటి చర్చ లలో ఆయన ధోరణి చూచిన తర్వాత. సోమశిల డ్యాంఎత్తు 110 అడుగులకంటే ఎక్కువ పెంచే అవకాశం లేదనేది సంజీవ రెడ్డి అభిప్రాయంగా కనపడింది. అంత కంటే నీరు లభ్యంకాదనేదికూడా ఆయన అభిప్రాయం. నాగార్జునసాగర్ కుడికాల్వ నీరుకాని, శ్రీశైలం నీరుకాని వచ్చే అవ కాశం లేదనేది వారి అభిప్రాయం. ఈ 110 అడుగుల డ్యాం ఎత్తుతో కలువాయి, పెంచలకోన, రాపూరుల మీదుగా సోమ శిల దక్షిణపుకాల్వ వెంకటగిరి చెరువుకు చేరుతుందని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు. నారపరెడ్డిగారి వద్దవుండిన ప్రాజెక్టు పటంలో ఇదే సూచింపబడివుండినది. దక్షిణకాల్వకింద చూపబడిన విస్తీర్ణం, అనుమతించేట్లుంటే, ఒక్క కలువాయి ప్రాంతానికే చాలదని శ్రీ సంజీవరెడ్డి వ్యాఖ్యా నించారు. డాక్టరు కె. ఎల్. రావుగారు కూడా 110 అడుగులకంటే అవకాశం లేదనే అభిప్రాయంలో వున్నారనికూడా తెలిసింది.

ఏమైతేనేమి సోమశిల వల్ల మెట్ట ప్రాంతాలు తగినంతగా ప్రయోజనం పొందబోవడంలేదు. అందులో గూడూరు, సూళ్ళూరుపేట ప్రాంతాలు పూర్తిగా మినహా యింపబడుతున్నట్లున్నది. ఇది న్యాయమైన విషయంకాదు. ఆ తాలూకులూ సోమశిల ప్రయోజనాన్ని కొంతకు కొంతైనా పొంది తీరాలి. ఈ విషయం సానుభూతితో పరి శీలించి తీరాలి. ఇక్కడవున్నవారి అనుమా నాలు, అపోహలు పడడంకంటే; హైదరా బాదులో, ముఖ్యమంత్రిగారి సమక్షంలోనే ఒకచిన్న సమావేశాన్ని ఏర్పాటుచేసి, పునాదుల వివరం, డ్యాంఎత్తు; నీటి వినియోగం, భవిష్యత్ అవకాశాలను గూర్చి ఒక అధికారికమైన అవగాహనను కలగజేయడం; చంద్రశేఖరరెడ్డిగారివంటి గూడూరు డివిజన్ ప్రతినిధులకు విశ్వా సాన్ని కల్గించడం అవసరం. ఇటువంటి సమావేశం ఏర్పాటుకు శ్రీ సంజీవరెడ్డి గట్టిగా ప్రయత్నించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

గూడూరు డివిజన్ రాజకీయవాదులు ఒక విషయంలో పొరపాటుపడుతున్నారు, తప్పుదారిన నడుస్తున్నారు. సోమశిల డ్యాం ఎత్తు తగ్గుటకు నెల్లూరు కోవూరు తాలూకా భూస్వామ్య వర్గాల కుట్ర కారణ మని వారికొక దురభిప్రాయమున్న ట్లుంది. వీరికి తెలిసినట్లులేదు; ఈ రెండు తాలూకాల్లోని పెద్ద రైతులు అంతమాత్రం చైతన్యవంతులు కాదు, కృషిచేసేవారు కాదు! ఒకరిని నిందించడంకంటే, తమ కోర్కెకు ఆందోళన సాగించడం ఎప్పుడూ లాభదాయకమని గూడూరు డివిజన్ నాయకులు గుర్తించడం మంచిది.

★ ★ ★

సోమశిల ఇన్వెస్టిగేషన్‌కు ఒక ఎగ్జి క్యూటివ్ ఇంజనీరు, సిబ్బంది నియమింప బడి పని జరుగుతున్నది. శంకుస్థాపనకు సోమశిలవద్ద 'పైలాన్' నిర్మాణంకూడా జరుగుతున్నదట. ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీచేత త్వరలో పునాదిరాయి వేయ బడవచ్చు. అందువల్ల ఈలోగా ఈ ప్రాజె క్టునుగూర్చివున్న ఆందోళన అలజడి సర్దు బాటు గావడం అవసరం.

★ ★ ★

కనుపూరుకాల్వసభ

17 తేది సాయంత్రం వెంకటాచలం సమితి కార్యాలయంలో కనుపూరుకాల్వ సభ జరిగింది. 3 గంటలకు ప్రారంభం కావాల్సినసభ, 6 కు కాని ప్రారంభం కాలేదు. గూడూరు నుండి కంచేసి ఈదు కొని రావడంలో మంత్రులకు అంత ఆలస్య మైంది. పాపం, రైతులు వేనవేలు వచ్చారు. ఆ సమితి హాల్‌లో ఉక్కినా 4, 5 వందలమందికంటే ఎక్కువపట్టరు, మిగిలిన జనమంతా బైట తడుస్తూ వుండి పోవలసివచ్చింది. శ్రీ రామిరెడ్డి దశరథ రామరెడ్డి, ఆయన అనుచర బృందం పెద్ద ఏర్పాటే చేశారు. వానదేముడికి కన్ను కుట్టి రభసపెట్టాడు.

మంత్రులకు స్వాగతమిస్తూ శ్రీ దశ రథరామరెడ్డి, కనుపూరుకాల్వ దురదృష్ట గాథకాన్ని వివరించి, నారపరెడ్డి-సంజీవ రెడ్డిగార్లమీద ఎంతో ఆశపెట్టుకొని వున్నా మని, త్వరగా పూర్తిచేయమని ప్రాధేయ పడ్డారు. ఈ కాల్వను విస్తరించి వెంకన పాలెం వగైరా గ్రామాలలో 8, 9 వేల ఎక రాలకు పారుదలవసతి కలిగించవలసిం దిగా విజ్ఞప్తి చేశారు.

అధ్యక్షతవహించిన శ్రీ ఆనం సంజీవ రెడ్డి- ఎక్కడో మారుమూల ఎన్నోపనులు చేయిస్తున్నామని; నెల్లూరుకు దగ్గరగా వుండి, మంత్రులు వస్తూవుండి, సమితి సభ్యులందరూ ఎప్పుడూ నెల్లూరులో వుండినా, పదేళ్ళ తర్వాతకూడా కనుపూరు కాల్వ సరైనదశలోకి రాకపోవడం దుర దృష్టమే నన్నారు. అభివృద్ధి పన్ను చెల్లించి, ప్రభుత్వకృషికి మద్దతిచ్చినవారికి కూడా చేయలేకపోతే, ప్రభుత్వానికి ఇతర చోట్ల పరపతి వుండదనే భయం వున్నదని సంజీవరెడ్డి అన్నారు. సోమశిలకోసం అభివృద్ధిపన్ను వసూలు చేయాలన్నా, సోమశిల వస్తుందనే నమ్మకం కల్గించా లన్నా; ప్రభుత్వంమీద, అభివృద్ధిపన్ను మీద విశ్వాసం కల్గించాలన్నా కనుపూరు కాల్వను పూర్తిచేసి, దాని ఫలితాలను రైతులకు సత్వరం అందుబాటులో తేవాలని శ్రీ సంజీవరెడ్డి వుద్ఘాటించారు.

మంత్రి శ్రీ రొండా నారపరెడ్డి వుపన్య సిస్తూ, ఎస్టిమేట్లే లేకుండా కనుపూరుకాల్వ పని ప్రారంభించబడిందన్నారు. 68 లక్షలు అవుతుందనుకున్న ఈ ప్రాజెక్టుకు: 300 లక్షలు కావలసి వస్తున్నదన్నారు. 116 లక్షలు ఖర్చాయి, పదేళ్ళు దాటినా ఈ ప్రాజెక్టు ఇంకా కార్యదశలోనే వున్న దన్నారు. 1970 లో 10 వ మైలు వరకు నీరివ్వగలమంటూ; 120 లక్షల ఖర్చుతో 1080 ఎకరాలకు నీరు ఇవ్వగలుగుతామని వ్యంగ్యంగా అన్నారు శ్రీ నారపరెడ్డి. రానున్న రెండుమూడేళ్ళలో కనుపూరు కాల్వపని పూర్తిచేయాలనేది ప్రభుత్వ సంకల్పమని శ్రీ నారపరెడ్డి వెలిబుచ్చారు.

తర్వాత జి. ప. ఛేర్మన్ శ్రీ చంద్ర శేఖరరెడ్డి మాట్లాడారు. ఆయనలో అప్పటికీ సోమశిల ఆవేశం తగ్గినట్లులేదు; ఈ ప్రాజెక్టులను న్నిటినీ రామలక్ష్మణ భరత శత్రుఘ్నులతో పోలుస్తూ ఏమి టేమిటో మాట్లాడారు. ఆఖరుగా శ్రీ రామి రెడ్డి దశరథరామిరెడ్డికృషిని ప్రశంసిస్తూ; కనుపూరు కాల్వకోసం గోపాలరెడ్డి- కోదండరామరెడ్డి- వేమారెడ్డి- వేమయ్య, ఏళ్ళనరూ చేయలేనిపని రామిరెడ్డి దశరథ రామరెడ్డి చేశాడన్నారు.

సమితి ఉపాధ్యక్షుడు శ్రీ కటారి చెంచుకృష్ణయ్య, చెముడుగుంట రైతు శ్రీ మస్తాన్‌రెడ్డిగారలుకూడా మాట్లాడారు.

ఈ సభలో మంత్రులకేసిన దండలాది పూలహారాలకైన ఖర్చయితే, కనుపూరు కాల్వ త్వరితం ఒక మైలన్నా జరిగివుండు ననిపించింది!

ఈవారం విశేషాలు

(2 వ పేజీ తరువాయి)

పార్లమెంటు సభ్యులకూకల్పి ఎక్కువ వోట్లు గత ఎన్నికల్లో పోలయ్యాయా ఆ పక్షంవాళ్ళకు కాబెద్దులగుర్తు ఖాయ మవుతుందట. అందుకని తమ పక్షానికి చెందిన ప్రతి అసెంబ్లీ సభ్యుడూ, పార్ల మెంటు సభ్యుడూ- మేము ఇందిరమ్మ శిష్యులమంటూ ఎలక్షన్ కమీషనర్‌కు తెల్పుకోవలసిందిగా సి. సుబ్రహ్మణ్యం కాకీడు పంపారట.

● శ్రీ తరిమెల నాగిరెడ్డి దేవులపల్లి వెంకటేశ్వరరావు, వజవేలుశెట్టి వగైరా తొమ్మిదిమంది ఆంధ్ర విప్లవ కమ్యూనిస్టు నక్సలైట్ నాయకులు మద్రాసు అన్నా నగర్‌లో అజ్ఞాతవాసంలో రహస్య సమా వేశంలో వుండగా మద్రాసుపోలీసులు అరెస్టుచేసి, ఆంధ్రపోలీస్‌కు అప్పగించారు.

రెండునెల్లక్రితం విశాఖపట్నం జైలు నుండి తప్పించుకపారిపోయిన పదకొండు మంది నక్సలైట్లలో వారిని ఒరిస్సా లోనూ, మరొకర్ని శ్రీకాకుళంలోను అరెస్టుచేశారు. ఇంకా తొమ్మిదిమంది వున్నారు.

● కేరళలో కేంద్ర రిజర్వు పోలీ సులు వుపయోగించే విషయమై లోక్ సభలో చర్చజరిగినప్పుడు అరుపులూ కేకలమధ్య వొక ఎ. ఎస్. పి. సభ్యుడు యింకో మార్క్సిస్టు సభ్యుడూ జుట్టుజుట్టు పట్టుకొని ముష్టియుద్ధానికిదిగారు. గర్హించే సింహాలను మద్రిక చేసేతనకి దిగవల్సి వచ్చింది స్పీకర్. మన పార్లమెంటరీ విధా నంలో రానురాను ఈ దృశ్యాలు ఎక్కు వవుతున్నాయి.

● రేవతి ఐక్యకూటమి సమావేశంలోగా ప్రివీపర్సుల రద్దుకు దర్శులు తీసుకోవా లంటూ మొన్న వున్నట్లుంది రాజ్యసభ వారి తీర్మాన [illegible] మంత్రి దవాణా [illegible] మహారాజాలతో చర్చలకు దిగారు. ఇం దెల్పుబు పదకొండోసారి కేంద్రప్రభుత్వ సదరు రాజాలతో సంప్రదింపులకుదిగడం పిల్లమ్మ్న వొకరాత్రి బ్యాంకుల్ని జాతీయం చేసిన ఇందిరమ్మ ప్రభుత్వం ఈ ప్రివీ పర్సుల రద్దువిషయంలో చూపుతున్న [illegible] ఔచిత్యం విచిత్రంగానేవుంది. అదేమంటే తమ సోషలిస్టు విప్లవాత్మక పథకాలకు సిండికేట్ కాంగ్రెస్‌వాళ్ళు పెద్దగా అడ్డు తగులుతున్నట్లు ప్రజల్ని నమ్మమంటారు!

● అస్సాం రాష్ట్రంలో మేఘాలయ ప్రత్యేక పర్వత వుపరాష్ట్రం నిర్మించేందుకు లోకసభ బిల్లును ఆమోదించింది. ఇంకా ఇట్లాంటి ప్రత్యేక రాష్ట్రాలు ఎన్ని రానున్నాయోకదా!

కోడెలు పోయినవి

నెల్లూరు తాలూకా, మన్నెంపాడు [illegible] నుండి ఈ క్రింద వివరించిన తెల్లెద్దులు పదిహేనురోజుల క్రితం తప్పిపోయినవి వీటి పొలికి తెల్పినవారికి మంచి బహుమానం యివ్వగలను.

(1) మెడమీద కారె దూడ - 4½ జానల ఎత్తు - కొమ్ములు పిక్కడి పిర్ర[illegible] కుండా వున్నాయి.

(2) అంగబట్టదూడ - 5½ జానల ఎత్తు 2 అంగుళాల వెనుకవాలు కొమ్ములు వున్నాయి.

(3) తెల్లదూడ - 4½ జానల ఎత్తు, కొమ్ములు పిక్కడి పిర్రదకుండా వున్నాయి.

(4) గోదుమ వుల్లరంగుదూడ - 4 జానల ఎత్తు - 3 అంగుళాలలోపు కొమ్ము[illegible]

(5) తెల్లెద్దు - జానెడు నిండుకొమ్ము[illegible] 5 జానల ఎత్తు

మెట్టా రాజగోపాలరెడ్డి,
తాళ్ళపూడి, నెల్లూరుతాలూకా.
నెల్లూరు ఫోను : 354.

28-12-69 తేది ఆదివారం ఆఖరురోజు 3 ఆటలు

గ్రేట్ ఓరియంటల్ సర్కస్

నెల్లూరు పత్తేఖానాపేట (టెక్కేమిట్ట)



*

రేట్లు తగ్గింపు:-

గ్యాలరీ
పురుషులకు రు. 0-75
స్త్రీలకు రు. 0-50

ఇతర తరగతులలో మార్పులేదు.

*

నాణ్యతకు
మన్నికకు
వ్రాతసౌఖ్యమునకు
అరుణా
పెనాలనే వాడండి.
ARUNA
పెన్ కార్నర్, నెల్లూరు.

Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore. (A. P.)